ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

గురువారం, డిసెంబర్ 25, 2025

| సంపుటి - 22 | పేజీలు -12 + 8 |
|---|---|
| సంచిక 93 | వెల - 7 |

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## వాజ్‌పేయ్ ఆశయాలకు అనుగుణంగా మోడీ పాలన



- నేటి తరానికి వాజ్‌పేయ్ విలువలు ఆదర్శం
- నేడు వాజ్‌పేయ్ విగ్రహావిష్కరణ
- బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్

**విజయవాడ, (నినాదం):** అటల్ మోదీ సుపరిపాలన యాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి జిల్లాలో వాజ్‌పేయి విగ్రహాలను చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. నేటి తరానికి వాజ్‌పేయి విలువలు ఆదర్శమని అన్నారు. వాజ్‌పేయి ఆశయాలకు అనుగుణంగా మోదీ అద్భుతమైన పాలన ▸▸వివరాలు 2లో



### ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

అంతరిక్షంలో ప్రపంచసహకారంతో ముందుడుగు

ఇస్రోకు ప్రధాని మోడీ, చంద్రబాబు, లోకేశ్ అభినందనలు...



శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం 3– ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ▸▸వివరాలు 2లో

## బాహుబలి రాకెట్ ప్రయోగం

# విజయవంతం

**మరో మైలురాయిని అందుకున్న ఇస్రో - అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్**

**తిరుపతి, (నినాదం):** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్‌`2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలి సారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్‌`2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మ విశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 – ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడిరచారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు.

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన

# పవన్ కళ్యాణ్


- ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెకు పరామర్శ
- కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత
- వికాలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్



**గుంటూరు, (నినాదం):** గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎం ఆర్‌ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే ▸▸వివరాలు 2లో

### ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

- శిలాజ ఇంధనాల వాడకం కూడా ఓ కారణం
- నేను మూడ్రోజుల్లోనే ఇన్ఫెక్షన్ బారిన పడ్డా
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి



2



### హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి రుషికొండ ప్యాలెస్

- అన్ని విధాలుగా ఆలోచన చేస్తున్నాం
- ప్యాలెస్ వినియోగంపై ఉపసంఘం చర్చ

**అమరావతి (నినాదం):** విశాఖ రుషికొండ ప్యాలస్‌పై మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగిందని... హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కానీ కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో సవాల్‌గా మారిందన్నారు. ఎల్లుండి మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు. రుషికొండ నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందన్నారు. రుషికొండ చివరి రెండు బ్లాక్ లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవస రాల కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, ▸▸వివరాలు 2లో



### సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

పెద్ద పంచాయితీలకు పది, చిన్నవాటికి 5 లక్షల నజరానా

- నేరుగా విడుదల చేస్తానని ప్రకటన
- గ్రామాల అభివృద్ధికి నడుం బిగించాలని పిలుపు
- గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని సూచన
- కేంద్రం నుంచి మార్చిలోగా 3వేల కోట్లు వస్తాయని వెల్లడి
- కొడంగల్‌లో సర్పంచ్‌ల సన్మాన కార్యాక్రమంలో రేవంత్ వెల్లడి

**మహబూబ్‌నగర్, (నినాదం):** గ్రామాల అభివృద్ధికి కొత్త సర్పంచ్‌లు తమ వంతుగా కృషి చేయాలని, వారికి ప్రభుత్వం తోడ్పాటుగా ఉంటుందని సిఎం రేంవత్ రెడ్డి అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కొడంగల్ నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. సర్పంచ్‌లకు శుభవార్త చెప్పారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్‌లకు నేరుగా నిధులు అందిస్తామని చెప్పారు. పెద్ద గ్రామాలకు రూ. 10 లక్షలు, చిన్న గ్రామాలకు రూ. 5 లక్షలు చొప్పున ఇస్తామన్నారు. సర్పంచ్‌లకు స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద నిధులు ఇస్తామని ...2లో...

### జగన్ హయాంలో తిరుమల భ్రష్టు



- కల్తీ నెయ్యి వ్యవహారాలు బయటపడుతున్నాయి
- విలేకర్లతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**అమరావతి (నినాదం):** జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడు తూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు ▸▸వివరాలు 2లో

### పంచాయితీలకు వెంటనే నిధులు ఇవ్వాలి

- లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతాం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరిక

**కరీంనగర్, (నినాదం):** గ్రామ పంచాయతీలకు నెల రోజుల్లోగా నిధులు విడుదల చేయాలని.. లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచుతామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. రెండేళ్లుగా రాష్ట్రంలోని పంచాయతీలకు నిధులు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. బుధవారం కరీంనగర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్



2

### ఎఐ సాయంతో హైటెక్ కాపీయింగ్

- ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

**హైదరాబాద్, (నినాదం):** ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో



2

### హెచ్ - 1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్



వివరాలు 6లో..

### సృష్టి తరహాలో మరో మోసం బట్టబయలు

**హైదరాబాద్, (నినాదం):** తాజాగా భాగ్యనగరంలో మరో సృష్టి కేసు వెలుగులోకి వచ్చింది. పసి పిల్లలను అమ్ముతున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. పిల్లల విక్రయానికి లక్షల్లో లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. గతంలో సరోగసి పేరుతో దంపతుల నుంచి లక్షల్లో

- పిల్లలను విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు
- 12మంది ముఠా సభ్యుల అరెస్ట్



వివరాలు 2లో..

### మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు



వివరాలు 6లో..

- గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
- సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు

# ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

**న్యూఢిల్లీ/అమరావతి (నినాదం):** ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహ రికోట నుంచి ఎల్‌వీఎమ్3`ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు.బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 `ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశో ధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# నేనున్నంత కాలం..నీకు అధికారం కల్లే

### రాష్ట్రంలో బిఆర్ఎస్, కెసిఆర్ ఇక గత చరిత్రే
### కొడంగల్ సభలో కెసిఆర్‌పై ఘాటు విమర్శలు చేసిన రేవంత్

మహబూబ్‌నగర్: తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్, ఆయన కుటుంబానికి అధికారం దక్కనివ్వనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శపథం చేశారు. మంతరిగా, కేంద్రమంత్రిగా, సిఎంగా పదేళ్లు పనిచేసిన కెసిఆర్ నాలుగు మంచి మాటలు చెప్పకుండా తోలు తీస్తానంటూ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. నీలాగా తిట్టుడు మొదలు పెడితే తట్టుకోలేవు కెసిఆర్ అంటూ హెచ్చరికలు చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో ఏర్పాటు చేసిన సర్పంచ్‌ల సన్మాన సభలో సీఎం మాట్లాడుతూ.. కేసీఆర్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. 'రెండేళ్ల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి తోలు తీస్తానంటున్నారు. కేసీఆర్‌వి సోయిలేని మాటలు.. స్థాయిలేని విమర్శలు. గతంలో నన్ను, నా కుటుంబాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులు పెట్టారు. పగ సాధించడం మెదలుపెడితే రాష్ట్రానికి నష్టం జరుగుతుందని వదిలిపెట్టా. నేను ప్రమాణం చేసినప్పుడే కూలబడ్డారు.. ఇంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది. ఫాంహౌస్‌ను కేసీఆర్ బందీఖానాగా మార్చుకుని చుట్టూ పోలీసులున్నారు. చర్లపల్లికైనా, చంచల్‌గూడ జైలుకు పంపినా అదే పరిస్థితి ఉంటుంది కదా. నన్ను గెలకవద్దు.. మర్యాదగా ఉండదని మాట్లాడటం లేదు. నల్లమల నుంచి వచ్చి జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ తర్వాత సీఎం అయ్యా అంటూ ఘాటైన విమర్శలు చేశారు. పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్‌బిసి వంటి ప్రాజెక్టులను పండబెట్టిన ఘనుడవని విమ ర్శించారు. స్థిరాస్తి వ్యాపారం దందా చేస్తున్నానని కేసీఆర్ ఆరోపిస్తున్నారు. ఇదేం పాస్‌పోర్టు బ్రోకర్ వ్యవహారం కాదు. దుబాయ్ పంపుతామని ఎవరినీ మోసం చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారంతో రాష్ట్రానికి ఆదాయం వస్తుంది. మరో వైపు.. హైదరాబాద్‌లో స్థిరాస్తి వ్యాపారం పడిపోయిందని కేటీఆర్ చెబుతున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేయం.. ఎవరి పాపాన వారు పోతారని వదిలేశాం. మైకు ముందుకు రావట్లేదు.. దాక్కున్నానని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. నువ్వెంత.. నీ స్థాయి ఎంత? తండ్రి పేరు చెప్పుకొని బతుకుతున్నావు. ఏపీలో చదువుకున్న కేటీఆర్‌కు తెలంగాణ గురించి ఏం తెలుసు? మా ఊరికొస్తావా? మీ ఊరికి రావాలా? ఎవరు భయపడుతున్నారో తెలుస్తుంది. గజ్వేల్‌లో లక్షలాది మంది కార్యకర్తలతో నిరసన చేపడితో పాతాళానికి వెళ్లారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 119 సీట్లు అయితే.. 2/3 వంతు మెజార్టీతో 80కి పైగా సీట్లతో మళ్లీ మేమే అధికారంలోకి వస్తాం.

ఒకవేళ 153 సీట్లయితే.. 100కి పైగా స్థానాల్లో విజయం సాధించి రెండో సారి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు రాసి పెట్టుకోండి.. ఇదే నా సవాల్. నేను రాజకీయం చేసినంత కాలం కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వను.. ఇదే నా శపథం. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డపై నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం... వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబానికి అధికారమనేది కల. భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ చరిత్ర ఖతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్తు లేదు. బీఆర్ఎస్, కేసీఆర్ గతమే.. తెలంగాణ భవిష్యత్తు కాంగ్రెస్. గత చరిత్రతో ఒరిగేదేమీ లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిరచాం. పార్లమెంట్ ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చాం. కంటోన్మెంట్‌లో బండకేసి కొట్టాం. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బొర బండలో బండ కింద పాతిపెట్టినం. 12,726 పంచాయతీల్లో 8,335 మంది సర్పంచ్‌లను గెలిపించుకున్నాం. ఇన్ని సార్లు ఓడిరచినా.. ఇంకా నాదే పైచేయి అంటారా? 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తేల్చుకుందాం రండి. ఇప్పటికైనా కేసీఆర్ వయసును గౌరవిస్తాం. ఈనెల 29 నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగబోతున్నాయి. మీరు చెప్పిన అన్ని అంశాలపై చర్చిద్దాం రండి. అసెంబ్లీలో చర్చించకుండా ఫాంహౌస్‌లో నిద్రపోయి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీసుకు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టడం కాదు. నిజమైన చర్చ అసెంబ్లీలో చేద్దాం.. ఎవరు ఏం మాట్లాడుతున్నారో ప్రజలు వింటారని కేసీఆర్ , ఆయన కుటుంబంపై నిప్పులు చెరిగారు. అత్యంత ఘాటైన పదజాలంతో విరుచుకుపడిన సీఎం, తనను , తన కుటుంబాన్ని గతంలో కేసీఆర్ వేధించారని, జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన చేసిన పాపాలే ఆయనను వెంటాడుతున్నాయి. జైల్లో పెట్టి ప్రభుత్వ ఖర్చుతో ఆయనకు తిండి పెట్టడం ఎందుకని నేను ఒక్క కేసు కూడా పెట్టకుండా వదిలేశాను.

కానీ ఇప్పుడు సోయి లేకుండా మాట్లాడుతూ తోలు తీస్తా అని స్థాయి లేని మాటలు మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్ వ్యాఖ్యలకు ప్రతిసవాల్ విసురుతూ, 'రా.. నీ చింత మడకకు రమ్మంటావా లేక కొడంగల్ వస్తావా? ఎక్కడైనా తేల్చుకుందాం. మటన్ కొట్టు మస్తాన్ దగ్గర పొట్టేలును కోసిన తర్వాత తోలు తీసే పని కేసీఆర్‌కు ఇమ్మని చెప్పాను. సాయంత్రం వెళ్లేటప్పుడు దావత్ కోసం ముక్కో బొక్కో ఇచ్చి పంపమని సూచించాను. నన్ను గెలికితే నేను మాట్లాడటం మొదలుపెడితే నువ్వు ఉరి వేసుకుని చస్తావు. మల్లన్న సాగర్‌లో పడి చావాల్సిందే అని అన్నారు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందనే భయంతో సొంత బిడ్డను, అల్లుడిని వెళ్లగొట్టాడని, సొంత చెల్లెలిని పండుగకు కూడా ఇంటికి పిలవలేని వ్యక్తి తన గురించి మాట్లాడటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. 'పిడకల మూతి బోడిలింగం లాంటి కేటీఆర్, నువ్వు, నీ జాతి అంతా వచ్చినా నేను భయపడను. మీ రాజకీయం ఏంటో చూపిస్తా, రాసి పెట్టుకో' అని సవాల్ విసిరారు. సమా వేశంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, మంత్రి వాకిటి శ్రీహరి , ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## సృష్టి తరహాలో మరో మోసం బట్టబయలు

వసూలు చేసి, పిల్లలను అక్రమంగా విక్రయించిన సృష్టి కేసు రాష్ట్రంలో ఎంతటి సంచల నాన్ని సృష్టించిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు అదే తరహాలో పసిపిల్లలను తెచ్చి అంట గట్టడం ద్వారా లక్షల్లో దోచుకున్న ముఠా గుట్టురట్టయ్యింది. దాదాపు 12 మంది ముఠా సభ్యులను అరెస్ట్ చేసిన పోలీసులు.. వారి బారి నుంచి పిల్లలను రక్షించారు. వివరాల్లోకి వెళితే.. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను తెచ్చి అమ్ముతున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. హైదరాబాద్‌లో దాదాపు 15 మంది పిల్లలను అమ్మిన ముఠాను సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. పక్కా ప్రణాళికతో శిశువులను విక్రయి స్తున్న 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా నగరంలోని ఎనిమిది ఆస్పత్రులకు ఏజెంట్లుగా పని చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా నుంచి ఇద్దరు బాలలను ఎస్వోటీ పోలీసులు కాపాడారు. అంతే కాకుండా ఒక్కొక్క శిశువు అమ్మకం వెన కాల 15 లక్షల రూపాయల లావాదేవీలు జరిగినట్లు పోలీసుల విచారణలో బయటపడిది.

### పంచాయితీలకు
## వెంటనే నిధులు ఇవ్వాలి

మాట్లాడుతూ.. పంచాయితీలకు ఇచ్చిన నిధులన్నీ కేంద్రానివే అని స్పష్టం చేశారు. పంచా యతీలకు ఇచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ రాకముందే.. నిధులు కేటాయించాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆయన సూచించారు. ఇటీవల తెలంగాణలో మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక గ్రామ పంచాయ తీలను గెలుచుకుంది. గ్రామ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు.. మంగళవారం బాధ్యతలు చేపట్టారు. అయితే ఈ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయా లంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్.. రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదీకాక.. రాష్ట్రవ్యాప్తంగా ఎంపీపీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ కసరత్తు చేస్తుంది. వీటిని సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత చేపట్టాలని భావిస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే.. ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఇది నిధుల విడుదలకు అడ్డంకిగా మారుతోంది. ఈ నేపథ్యంలో సాధ్యమైనంత త్వరగా పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

### జగన్ హయాంలో
## తిరుమల భ్రష్టు

బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దంటూ మండిపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలం దరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

### హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి
## రుషికొండ ప్యాలెస్

లీలా హోటల్ గ్రూప్, అట్మాస్పియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యవుల కేశవ్ పేర్కొన్నారు. రుషికొండపై ఇప్పుడు తలబద్దలు కొట్టుకోడానికి ఆనాటి ప్రభుత్వమే కారణమని ఏపీ టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ విమర్శిం చారు. ఆదాయం వచ్చే భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వయబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడిరచారు. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీఏ సీఈఓ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు పాల్గొనగా... మంత్రి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు.

## ఎఐ సాయంతో హైటెక్ కాపీయింగ్

జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్ టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదల య్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడిరది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలు సుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికా రులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఇప్పటం గ్రామంలో పర్యటించిన పవన్ కళ్యాణ్

అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

### వాజ్‌పేయ్ ఆశయాలకు
## అనుగుణంగా మోడీ పాలన

సాగిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళుతున్నారని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్, వికసిత్ ఏపీ కోసం అందరం కలిసి పని చేస్తామని స్పష్టం చేశారు. సుపరిపాలన యాత్రలకు, సభలకు సహకారం అందించిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈనెల 25న జరిగే వాజ్ పేయి భారీ విగ్రహం ఆవిష్కరణ సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పిలుపునిచ్చారు.వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకుని అందరూ ఆశ్చర్యవ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ సుపరిపాలన యాత్ర గురించి సీఎం చంద్రబాబుకు చెప్పిన వెంటనే ఆనందం వెలిబుచ్చారని తెలిపారు. ఈ యాత్రకు కూటమిపరంగా, ప్రభుత్వపరంగా సహకారం అందించారని చెప్పారు. ఈ యాత్రలు, సభల్లో కూటమి పార్టీల నేతలను భాగస్వామ్యం చేశా రన్నారు. అటల్, చంద్రబాబులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. సైబరాబాద్, శంషాబాద్ ఎయిర్ పోర్ట్‌లకు నాడు వాజ్‌పేయి సహకారం అందించారని గుర్తుచేశారు. సుపరిపాలన యాత్రలో బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారన్నారు. వాజ్‌పేయి ఈ దేశానికి చేసిన సేవకు, త్యాగాలను గురించి అందరూ ముక్త కంఠంతో కీర్తిస్తున్నారని తెలిపారు. ఈనెల 25న వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో స్మృతి వనం, విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని వెల్ల డిరచారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని తెలిపారు. ధర్మవరం నుంచి అమరావతి వరకు తమ యాత్రకు ప్రజలు నుంచి విశేష ఆదరణ లభించిందన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం, గ్రామాలకు రోడ్లు, ఐటీ, టెలికం, పొలిటికల్ కనెక్టివిటీలకు ఆద్యులు వాజ్‌పేయి అని కొనియాడారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తా అనే తేడా లేకుండా ప్రజలు నుంచి వస్తున్న స్పందన అపూర్వమన్నారు. నేటి యువతరం, భవిష్యత్తుతరాలు వాజ్‌పేయి గొప్పతనం తెలుసుకోవాలని సూచించారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాలు, యాత్ర ద్వారా వాజ్‌పేయి నుంచి చాలా మంది స్ఫూర్తి పొందుతున్నారన్నారు.

## కూతురిపై కన్నేసిన యువకుడు..

**హైదరాబాద్, (నినాదం):** ఓ మహిళ కూతురిపై కన్నేసిన ఓ యువకుడు దారు ణానికి ఒడిగట్టాడు. తనకు సదరు మహిళ కూతురిని ఇచ్చి పెళ్లి చేయటం లేదన్న పగతో ఘాతుకానికి పాల్పడ్డాడు. మహిళపై పెట్రోల్ పోసి నిప్పం టించాడు. తీవ్ర గాయాలపాలైన మహిళ ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఈ సంఘటన కర్ణాటకలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. బసవేశ్వరనగర్, భోవి కాలనీకి చెందిన గీత అనే మహిళ తనుండే ప్రాంతంలోనే కిరాణ షాపు నిర్వహిస్తోంది. ఆమెకు 19 ఏళ్ల కూతురు ఉంది.ముత్తు అనే యువకుడికి గీతతో పరిచయం ఉంది. అతడు టీ షాపు నిర్వహిస్తూ ఉన్నాడు. గీత, ఆమె కూతురు, ముత్తు ఒకే ఇంట్లో ఉంటున్నారు. గీత కూతురిపై ముత్తు కన్నుపడింది. కూతురిని ఇచ్చి పెళ్లి చేయమని ముత్తు.. గీతపై గత కొన్ని నెలల నుంచి ఒత్తిడి తెస్తూ ఉన్నాడు. గీత ఇందుకు ఒప్పు కోవటం లేదు. కొద్దిరోజులనుంచి అతడి వేధింపులు మరింత పెరిగాయి. అయినా కూడా గీత వెనక్కు తగ్గలేదు. తన కూతుర్ని ఇచ్చి పెళ్లి చేసేది లేదని తేల్చి చెప్పింది. దీంతో గీతపై ముత్తు పగ పెంచుకున్నాడు. ఆమెను చంపైనా సరే అమ్మాయిని దక్కించుకోవాలని అనుకున్నాడు. గీతపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అనంతరం అక్కడినుంచి పారిపోయాడు. మంటల్లో కాలుతూ గీత గట్టిగా అరవసాగింది. ఇది గమనించిన స్థానికులు మంటలు ఆర్పి విక్టోరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరు కున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. నిందితుడు ముత్తు కోసం అన్వేషణ కొనసాగిస్తున్నారు.

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభవార్త

సీఎం తెలిపారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు సంబంధం లేకుండా నిధులు ఇస్తామని తెలిపారు. అలాగే గ్రామాల్లో అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాని సీఎం ప్రకటించారు. కేంద్రం నుంచి 3వేల కోట్లు రావాల్సి ఉందని, మార్చిలోగా వాటిని తెచ్చే బాధ్యత తనదని, వాటిని నేరుగా గ్రామాలకు అందచేస్తామని అన్నారు. ఈ నిధులతో గ్రామాల్లో పనులు మొదలు పెట్టాలన్నారు. మీ సహకారం వల్లే నేను ఇంతటివాడిని అయ్యాను. 2009 నుంచి నన్ను మీ భుజాలపై మోశారు. కొడంగల్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. గ్రామాల్లో వివక్ష లేకుండా పరిపాలన సాగాలి. పార్టీలు.. పంతాలకు పోకుండా కలిసికట్టుగా పనిచేయాలి. గ్రామాల అభివృద్ధికి పాటుపడేలా సర్పంచ్‌లు ఉండాలి. ప్రజలకు ఉన్న తమైన, నాణ్యమైన సేవలు అందించాలి. పార్టీలకు అతీతంగా గ్రామాలు అభివృద్ధి కావాలని నూతన సర్పంచ్‌లకు సీఎం రేవంత్ సూచించారు. నూతన సంవత్సరంలో గ్రామాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు యథావిధిగా వచ్చే నిధులు కాకుండా చిన్న గ్రామాలకు రూ.5లక్షలు, పెద్ద గ్రామాలకు రూ.10లక్షలు చొప్పున ముఖ్యమంత్రి నిధి నుంచి ప్రత్యేక అభివృద్ధి నిధులు కేటాయిస్తామని ప్రకటించారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టు కునేందుకు గ్రామాల్లో సదుపాయాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. గ్రామాల్లో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక అభివృద్ధి నిధులు ఉపయోగించాలన్నారు.కొడం గల్ నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ప్రతి గ్రామం, తండాకు రోడ్లు పూర్తి చేస్తాం. గుడి, బడి, తాగునీరు, పేదలకు ఇళ్లు, రేషన్ కార్డులు అందిస్తాం. నిరుద్యోగుల కోసం ఇండస్ట్రియల్ పార్కును అభివృద్ధి చేస్తాం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు.. గ్రామాల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రజా సేవ చేయాలి. దేశ పునాదులు గ్రామాల్లో ఉన్నాయని గాంధీజీ చెప్పారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. పేదలకు పథకాలు చేరినప్పుడే నిజమైన పాలన అందుబాటులోకి వస్తుంది. కొడంగల్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలబెట్టిన నాయకులను అభి నందిస్తున్నా. ఇక్కడి సమస్యల పరిష్కారానికి మా సోదరుడు తిరుపతి రెడ్డిని అందుబాటులో ఉంచా. ఎన్నికలు ముగిశాయి.. ఇక ఎలాంటి రాజకీయాలు లేవు. ఎన్నికల్లో పోటీ చేసినప్పుడే పార్టీలు, పంథాలు ఉండాలి. రాష్ట్రానికి నాయకత్వ వహిస్తున్న మనం అందరినీ కలుపుకొని పోదాం అని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో ఎలాంటి సమస్యలు ఉండకూడదని సీఎం అన్నారు. కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరిఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు తన శాఖ కూడా ఒక కారణమనే విషయాన్ని అంగీ కరిస్తున్నానని అన్నారు. బుధవారంనాడు ఢిల్లీలో మాజీ కేంద్ర సమాచార కమిషనర్ ఉదయ్ మాహూర్‌కర్ రాసిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, భారతదేశం ఏటా రూ.22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధానాలను దిగుమతి చేసుకుంటోందని, ఇది కాలుష్యానికి ఒక కీలక కారణమవు తోందని అన్నారు. 'నేను ఇక్కడ రెండ్రోజులుగా ఉంటున్నాను. దీంతో ఇన్‌ఫెక్షన్ బారినపడ్డాను. ఢిల్లీ తీవ్ర కాలుష్యం గుప్పిట్లో ఉంది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. పెద్దఎత్తున శిలాజ ఇంధనం వాడకమే ఇందుకు కారణమవుతోంది. మనం ప్రత్యామ్నాయ పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రజలు వెనకాడుతున్నారు' అని గడ్కరి అన్నారు. బయో ఇంధనాల వాడకం ద్వారా స్వయం సమృద్ధి భారత్ దిశగా మనం ముందుకు వెళ్లలేమా అని గడ్కరి ప్రశ్నించారు. తాను 100 శాతం ఇథనాల్‌తో కారును వాడుతున్నానని, ఇది 60 శాతం ఎలక్ట్రిసిటీని జనరేట్ చేస్తోందని, పొల్యూషన్ అనేదే లేదని చెప్పారు. గతంలోనూ నితిన్ గడ్కరి ఢిల్లీలో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతుండటంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీఎప్పుడు వచ్చినా రెండు మూడు రోజులే ఉంటానని, ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని అనుకుంటానని చెప్పారు. నేను ఇక్కడ మూడు రోజులుగా ఉంటున్నాను. ఈ కాలుష్యం వల్ల నాకు అలర్జీ వచ్చింది. నేను రవాణా శాఖ మంత్రిగా ఉన్నాను. రవాణా వల్లే 40 శాతం కాలుష్యం వస్తోంది. శిలాజ ఇంధనాల వాడకాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఉంది. శిలాజ ఇంధనాలు పరిమితంగా ఉన్నాయి. కానీ కాలుష్యం మాత్రం పెరిగిపోతోంది. మనం వాటి వాడకాన్ని తగ్గించలేమా..? కాలుష్యాన్ని తగ్గించే ఎలక్ట్రిక్ వాహనాలు, హైడ్రోజన్ ఆధారిత వాహనాలకు ప్రోత్సాహం లభించాలని గడ్కరీ వ్యాఖ్యలు చేశారు. భారతదేశం శిలాజ ఇంధనాలపై ఏటా దాదాపు రూ.22 లక్షల కోట్లు ఖర్చు చేస్తోంది.కేంద్ర మంత్రి ఇథనాల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న సంగతి తెలిసిందే. ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా తయారుచేసిన తొలి ఫ్లెక్స్‌ఫ్యూయల్ కారును ఇప్పటికే నితిన్ గడ్కరీ ఆవిష్కరించారు. పెట్రోల్, ఇథనాల్‌ను కలిపి వినియోగించడాన్నే ఫ్లెక్స్‌ఫ్యూయల్ అని పిలుస్తారు. ఇది కాలుష్యాన్ని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని మంత్రి పేర్కొన్నారు. దిల్లీ లో గాలి నాణ్యత రోజురోజుకూ పడిపోతోంది. మంగళవారం అతి తీవ్రస్థాయికి దిగజారింది. బుధవారం ఉదయం కాస్త మెరుగుపడిరది. ఇదిలాఉంటే.. గతంలోనూ ఆయన దిల్లీ కాలుష్యం గురించి మాట్లాడారు. 'నేను రెండు లేదా మూడు రోజులు మాత్రమే దిల్లీలో ఉంటాను. ఇక్కడికి వచ్చినప్పుడు ఎప్పుడెప్పుడు వెళ్లిపోదామా అని ఆలోచిస్తుంటా. నేను ముందే రిటర్న్ టికెట్లను బుక్ చేసుకుంటా' అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే.

## తెలుగు రాష్ట్రాలను వణికిస్తున్న చలి.. వైరల్ రోగాల బారిన జనాలు

**హైదరాబాద్, (నినాదం):** తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడి పోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణో గ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతున్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవు తాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసి ఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైద రాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి విపరీతంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులతోపాటు శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత ఈ డిసెంబర్ నెలాఖరు వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# ప్రియదర్శిని మోడల్ హై స్కూల్లో ఘనంగా విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు

**నమూనాలను పరిశీలించి వాటి పనితీరును విద్యార్థులతో తెలుసుకున్న కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారావు డివిజన్ ప్రకాశం పంతులు నగర్ నగర్ ప్రియదర్శిని మోడల్ హైస్కూల్లో (సైన్స్ ఫెయిర్) విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా ప్రారంభించారు. ఈ సందరరేగా శ్రీశైలం గౌడ్ విద్యార్థులు తయారుచేసిన వివిధ రకాల విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన నమూనాలను పరిశీలించి వాటి పనితీరును విద్యార్థుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించి, సైన్స్ ఫెయిర్( విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన) కార్యక్రమంలో తమ ప్రతిభను కనపర్చిన పిల్లలను అభినందించారు. భవిష్యత్తులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, వీరు దేశ భవిష్యత్తుకు నాంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ సమీర్, అధ్యాపకులు, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, నారాయణ, షాకీర్, మల్లం శ్రీనివాస్, తోకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు




## గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289

రిజిస్టర్డ్ ఆఫీస్: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాలు సారాంశం (EPS మినహా రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర | | | | | ఏకీకృత | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | తొమ్మిది నెలల ముగింపు | | సంవత్సరపు ముగింపు | త్రైమాసికపు ముగింపు | | తొమ్మిది నెలల ముగింపు | | సంవత్సరపు ముగింపు |
| | | 31-12-2023 | 31-12-2022 | 31-12-2023 | 31-12-2022 | 31-03-2023 | 31-12-2023 | 31-12-2022 | 31-12-2023 | 31-12-2022 | 31-03-2023 |
| | | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌కానివి | ఆడిట్‌అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 13,009.68 | 23,288.94 | 51,509.29 | 83,169.74 | 1,01,720.97 | 13,009.68 | 23,288.94 | 51,509.29 | 83,169.74 | 1,01,720.97 |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 1,053.62 | (29,195.66) | 1,908.99 | (95,239.03) | (97,726.12) | 1,053.62 | (28,930.20) | 1,908.98 | (94,997.29) | (1,04,932.35) |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (1,352.61) | (29,195.66) | (4,566.64) | (95,239.03) | (1,42,610.18) | (1,239.78) | (28,920.91) | (4,631.30) | (94,943.25) | (1,50,411.42) |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (1,352.61) | (29,195.66) | (4,566.64) | (95,239.03) | (1,42,610.18) | (1,239.78) | (28,920.91) | (4,631.30) | (94,943.25) | (1,50,411.42) |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)) | (1,257.33) | (29,141.29) | (4,345.76) | (95,311.38) | (1,42,560.76) | (1,197.27) | (28,919.50) | (4,503.79) | (94,938.66) | (1,50,228.03) |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | రిజర్వులు (రివాల్యేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్‌అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | | | | | (138,703.48) | | | | | (163,582.72) |
| 8 | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 2/- చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన మరియు కొనసాగకపోయిననూ) - బేసిక్ & డైల్యూటెడ్ | (0.72) | (15.60) | (2.44) | (50.88) | (76.18) | (0.59) | (15.45) | (2.41) | (50.72) | (80.35) |

**గమనికలు:**
పైన తెలిపిన సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీల వెబ్‌సైట్ అనగా www.gayatri.co.in వద్ద కూడా లభ్యమగును. క్రింద అందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా దీనిని యాక్సెస్ చేయవచ్చును.

బోర్డువారి ఆదేశానుసారం
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కొరకు
సి.వి. రాయుడు
స్వతంత్ర డైరెక్టర్
DIN: 03536579

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24-12-2025

## గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289

నమోదిత కార్యాలయం : B1, TSR టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

30 సెప్టెంబర్, 2023 నాటి త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు ఆడిట్‌కాని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షలలో ఇపిఎస్

| క్ర. సం. | వివరములు | స్టాండ్‌అలోన్ | | | | | కన్సాలిడేటెడ్ | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | అర్ధ సంవత్సర ముగింపు | | సంవత్సర ముగింపు | త్రైమాసికపు ముగింపు | | అర్ధ సంవత్సర ముగింపు | | సంవత్సర ముగింపు |
| | | 30-09-2023 | 30-09-2022 | 30-09-2023 | 30-09-2022 | 31-03-2023 | 30-09-2023 | 30-09-2022 | 30-09-2023 | 30-09-2022 | 31-03-2023 |
| | | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 20,019.28 | 31,624.61 | 38,499.61 | 59,880.80 | 1,01,720.97 | 20,019.28 | 31,624.61 | 38,499.61 | 59,880.80 | 1,01,720.97 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము(నష్టం) (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు ముందు) | 412.00 | (26,862.58) | 855.37 | (66,043.37) | (97,726.12) | 411.99 | (26,883.49) | 855.36 | (66,067.09) | (1,04,932.35) |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 412.00 | (26,862.58) | (3,214.03) | ((66,043.37) | (1,42,610.18) | 426.35 | (26,832.74) | (3,391.52) | (66,022.34) | (1,50,411.42) |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్ను తరువాత, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 412.00 | (26,862.58) | (3,214.03) | (66,043.37) | (1,42,610.18) | 426.35 | (26,832.74) | (3,391.52) | (66,022.34) | (1,50,411.42) |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/(నష్టం) (పన్ను తరువాత కలిగి ఉన్నది మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | 450.44 | (26,848.81) | (3,088.43) | (66,170.09) | (1,42,560.76) | 468.85 | (26,831.15) | (3,306.52) | (66,019.16) | (1,50,228.03) |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | గత సంవత్సరపు ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వులు మినహా) | | | | | (138,703.48) | | | | | (163,582.72) |
| 8 | ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 2/-) (కొనసాగుతున్న మరియు నిలిచి పోయిన కార్యకలాపాల కొరకు) బేసిక్ - డైల్యూటెడ్ | 0.32 | (14.35) | (1.72) | (35.28) | (76.18) | 0.23 | (14.33) | (1.81) | (35.27) | (80.35) |

**గమనికలు :**
పైన తెలిపిన 30 సెప్టెంబర్, 2023 త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ కాని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల వివరమైన నమూనా యొక్క సారాంశం SEBI (లిస్టింగ్ & అధర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయబడినది. 30 సెప్టెంబర్, 2023 త్రైమాసిక మరియు అర్ధ సంవత్సర ముగింపు కొరకు ఆడిట్ కాని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్: (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gayatri.co.in లో కూడా లభించును. వీటిని దిగువ ఇవ్వబడిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా కూడా పొందవచ్చును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరపున
సం/- సి.వి. రాయుడు
ఇండిపెండెంట్ డైరెక్టర్
DIN : 03536579

ప్రదేశము : హైదరాబాద్
తేది: 24.12.2025


# ఉమ్మడి భూమిని చిన్న కొడుకు ఒక్కడికే పట్టా చేయొద్దు



**భీమదేవరపల్లి డిసెంబర్ 24 (నినాదం) :** కుటుంబ గొడవలతో తండ్రి చిన్న కొడుకు వైపు ఉండి ఉమ్మడి వ్యవసాయ భూమిని చిన్న కొడుకు పట్టా చేసేందుకు ప్రయత్నిస్తున్న తండ్రి,హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన బాధితుడు ఫార్మందుల మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం, పార?ందుల బిక్షపతి కి ఇద్దరు కుమారులు ఉన్నారు. గత కొంతకాలంగా కుటుంబంలో గొడవలు జరుగుతున్నాడంతో, కుటుంబ పెద్దాయన తండ్రి బిక్షపతి చిన్న కుమారుని వైపు ఉండి అతని పేరున ఉన్న వ్యవసాయ భూమునీ చిన్న కుమారునికి పట్టా చేసేందుకు మీ సేవలో స్లాట్ బుక్ చేసుకున్నారు, పారునందుల బిక్షపతి అనే వ్యక్తికి ఇద్దరు కుమారులు ఉన్నారని ఇద్దరికీ న్యాయం చేయాలని అధికారులు కూడా ఏకపక్షంగా ఉండకూడదని మహేందర్ వేడుకుంటున్నాడు.


## గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289

రిజిస్టర్డ్ ఆఫీస్: బి1, టిఎస్ఆర్ టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరం కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాలు సారాంశం (EPS మినహా రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర | | | | ఏకీకృత | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | సంవత్సరపు ముగింపు | | త్రైమాసికపు ముగింపు | | సంవత్సరపు ముగింపు | |
| | | 31-03-2024 | 31-03-2023 | 31-03-2024 | 31-03-2023 | 31-03-2024 | 31-03-2023 | 31-03-2024 | 31-03-2023 |
| | | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి | ఆడిట్‌అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికర) | 16,445.74 | 18,551.23 | 67,995.03 | 1,01,720.97 | 16,445.74 | 18,551.23 | 67,955.03 | 1,01,720.97 |
| 2 | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | 1,334.07 | (2,487.09) | 3,243.06 | (97,726.12) | (3,604.87) | (9,693.32) | (1,695.89) | (1,04,932.35) |
| 3 | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (735.18) | (47,371.15) | (5,301.82) | (1,42,610.18) | (8,777.18) | (55,233.45) | 4,145.88 | (1,50,411.42) |
| 4 | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (735.18) | (47,371.15) | (5,301.82) | (1,42,610.18) | (8,777.18) | (55,233.45) | 4,145.88 | (1,50,411.42) |
| 5 | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం ((ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) కలిగియుండి (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) | (624.53) | (47,249.38) | (4,970.29) | (1,42,560.76) | (8,818.81) | (55,054.65) | 4,315.03 | (1,50,228.03) |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | రిజర్వులు (రివాల్యేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | | | (1,43,673.77) | (1,38,703.48) | | | (1,59,267.71) | (1,63,582.73) |
| 8 | ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 2/- చొప్పున) (ఆపరేషన్స్ కొనసాగిన మరియు కొనసాగకపోయిననూ) - బేసిక్ & డైల్యూటెడ్ | (0.39) | (25.30) | (2.83) | (76.18) | 4.62 | 29.51 | 2.21 | (80.35) |

**గమనికలు:**
పైన తెలిపిన సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద 31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరము కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదు చేయడమైనది. 31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసికపు మరియు సంవత్సరం కొరకు స్వతంత్ర మరియు ఏకీకృత ఆడిట్‌అయిన ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెనీల వెబ్‌సైట్ అనగా www.gayatri.co.in వద్ద కూడా లభ్యమగును. క్రింద అందించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా దీనిని యాక్సెస్ చేయవచ్చును.

బోర్డువారి ఆదేశానుసారం
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ కొరకు
సి.వి. రాయుడు
స్వతంత్ర డైరెక్టర్
DIN: 03536579

ప్రదేశం: హైదరాబాద్
తేది: 24-12-2025


# తెలంగాణాలో ఎస్‌బిఐ బహుముఖ విస్తరణ

**గృహ రుణాలు, నూతన శాఖల ప్రారంభం**



**హైదరాబాద్, (నినాదం):** దేశం లోనే అతిపెద్ద బ్యాంక అయిన ఎస్ బి ఐ తెలంగాణలో తన కార్య కలాపాలను మరింత విస్తృతం చేస్తూ బహుముఖ వ్యూహంతో ముందుకు సాగుతోంది. ఎస్ బి ఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి హైదరాబాద్ పర్యటనలో భాగంగా మూడు రోజుల మెగా ప్రాపర్టీ ఎక్సపోను ప్రారంభించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 16 కొత్త శాఖలను వర్చువల్ పద్ధతిలో ప్రారంభించారు. వీటితో పాటు స్మార్ట్ అగ్రికల్చర్ కోసం 'ఎస్ బి ఐ అరిసా ల్యాబ్' వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్ సర్కిల్ ఆధ్వర్యంలో మాదా పూర్‌లో ఈనెల19 నుండి 21 వరకు నిర్వహించిన మెగా ప్రాపర్టీ ఎక్సపో, ప్రముఖ డెవలపర్లు, గృహ కొనుగోలుదారులను ఒకే వేదికపైకి చేర్చింది. ఆరవ ఏడాది విజయవంతంగా నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన గృహ నిర్మాణ రంగంలో ఎస్‌బిఐ కీలక పాత్రను చాటిచెప్పింది. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ సంస్థలతో బ్యాంక అవగాహన ఒప్పందాలను కుదుర్చుకోవడమే కాకుండా, ఒక బిల్డర్ ఫైనాన్స్ కింద రూ.100 కోట్ల మంజూరు పత్రాన్ని అందజేసింది. చైర్మన్ మాట్లాడుతూ, నేటి యువత సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలనే ఆకాంక్షతో ఉన్నారని, వారికి అందుబాటు ధరలో ఇళ్లు అందించేందుకు డెవలపర్లు పారదర్శకతను పాటిస్తూ నిర్మాణ వ్యయాన్ని తగ్గించే నూతన పద్ధతులను అన్వేషించాలని కోరారు. ఎస్ బి ఐ గృహ రుణాల పోర్ట్‌ఫోలియో 9 లక్షల కోట్ల రూపాయలు దాటిందని, ఇది దేశ ఆర్థిక వృద్ధికి , అందరికీ ఇళ్లు అనే లక్ష్యానికి తోడ్పడుతోందని చైర్మన్ పేర్కొన్నారు. డెవలపర్లు నిర్మాణ రుణాలు తీసుకోకపోయినప్పటికీ, ఎస్ బి ఐ ప్రాజెక్ట ఆవెరీదం కోసం చూస్తారని, ఇది వినియోగదారుల రక్షణ .. నాణ్యతకు ఒక చిహ్నమని ఆయన వివరించారు. హైదరాబాద్ మార్కెట్ క్రమశిక్షణతో కూడి ఉందని కొనియాడారు. ఇదే తరుణంలో, తెలంగాణలో బ్యాంక నెట్‌వర్క్‌ను పటిష్టం చేస్తూ 16 కొత్త శాఖలను ఆయన ప్రారంభించారు. హైదరాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్ రాధాకృష్ణన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో, 2025-26 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్ సర్కిల్ పరిధిలో మరో 48 శాఖలను తెరవనున్నట్లు ప్రకటించారు. వినియోగదారుల కేంద్రంగా, వ్యాపార .. ఉద్యోగుల వృద్ధిని లక్ష్యంగా చేసుకుని పనిచే యాలని సిబ్బందికి పిలుపునిచ్చారు. సామాజిక బాధ్యత (సి ఎస్ ఆర్)లో భాగంగా మేధోపరమైన సవాళ్లు ఎదుర్కొంటున్న పిల్లల పాఠశాలకు స్కూల్ బస్సును, తలసేమియా , సికిల్ సెల్ సొసైటీకి అంబులెన్స్‌ను అందజేశారు. అలాగే గ్రామీణ ప్రాంత విద్యార్థినుల కోసం 60,000 హైజీన్ కిట్‌లను పంపిణీ చేసేందుకు యూనిప్యాడ్స్ ఫౌండేషన్‌తో ఒప్పందం చేసుకున్నారు. సాంకేతికతను వ్యవసా యానికి అనుసంధానం చేస్తూ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 'ఎస్ బి ఐ అరిసా (ఏ ఐ, రోబోటిక్స , ఐ ఓ టి ఫర్ స్మార్ట్ అగ్రికల్చర్) ల్యాబ్'ను ప్రారంభించారు. ఇది రైతులకు, అగ్రి-టెకలేకు శిక్షణ .. పరిశోధనా కేంద్రంగా పనిచేస్తుంది. ఈ కార్యక్రమాల ద్వారా తెలంగాణ సమగ్ర .. సుస్థిర అభివృద్ధిలో ఎస్ బి ఐ తన భాగస్వామ్యాన్ని చాటుకుంది.


## గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్

CIN: L99999TG1989PLC057289

నమోదిత కార్యాలయం : B1, TSR టవర్స్, 6-3-1090, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్-500082

30 జూన్, 2023 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షలలో ఇపిఎస్ మినహా)

| క్ర. సం. | వివరములు | స్టాండ్‌అలోన్ | | | కన్సాలిడేటెడ్ | | |
|---|---|---|---|---|---|---|---|
| | | త్రైమాసికపు ముగింపు | | సంవత్సర ముగింపు | త్రైమాసికపు ముగింపు | | సంవత్సర ముగింపు |
| | | 30-06-2023 | 30-06-2022 | 31-03-2023 | 30-06-2023 | 30-06-2022 | 31-03-2023 |
| | | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి |
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 18,480.33 | 28,256.19 | 1,01,720.97 | 18,480.33 | 28,256.19 | 1,01,720.97 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము(నష్టం) (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు ముందు) | 443.37 | (39,180.79) | (97,726.12) | 443.37 | (39,183.60) | (1,04,932.35) |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | (3,626.03) | (39,180.79) | (1,42,610.18) | (3,817.87) | (39,189.60) | (1,50,411.42) |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్ను తరువాత, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | (3,626.03) | (39,180.79) | (1,42,610.18) | (3,817.87) | (39,189.60) | (1,50,152.86) |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/(నష్టం) (పన్ను తరువాత కలిగి ఉన్నది మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)) | (3,538.87) | (39,321.28) | (1,42,560.76) | (3,775.37) | (39,188.01) | (1,49,969.47) |
| 6 | ఈక్విటీ వాటా మూలధనం | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 | 3,743.97 |
| 7 | గత సంవత్సరపు ఆడిట్ చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వులు మినహా) | | | (1,38,703.48) | | | (1,63,582.72) |
| 8 | ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 2/-) (కొనసాగుతున్న మరియు నిలిచి పోయిన కార్యకలాపాల కొరకు) బేసిక్ - డైల్యూటెడ్ | (1.94) | (20.93) | (76.18) | (2.04) | (20.93) | (80.35) |

**గమనికలు :**
పైన తెలిపిన 30 జూన్, 2023 త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల వివరమైన నమూనా యొక్క సారాంశం SEBI (లిస్టింగ్ & అధర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయబడినది. 30 జూన్, 2023 త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్‌ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్స్: (www.nseindia.com / www.bseindia.com) మరియు కంపెని వెబ్‌సైట్ www.gayatri.co.in లో కూడా లభించును. వీటిని దిగువ ఇవ్వబడిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా కూడా పొందవచ్చును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రి ప్రాజెక్ట్స్ లిమిటెడ్ తరపున
సం/- సి.వి. రాయుడు
ఇండిపెండెంట్ డైరెక్టర్
DIN : 03536579

ప్రదేశము : హైదరాబాద్
తేది: 24.12.2025



## बैंक ऑफ़ इंडिया Bank of India BOI — మల్కాజ్‌గిరి బ్రాంచ్,

మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500047,
ఇ-మెయిల్ ఐడి: Malkajgiri.Telangana @bankofindia.bank.in,
ఫోన్ నెం. 040-27052893

### స్వాధీనతా ప్రకటన
### (స్థిరాస్తి కొరకు))

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు తేది: **31.07.2025** ప్రకారము **రుణగ్రహీతలు శ్రీమతి సునీత రామ్రాఖ్యాని భర్త పురుషోత్తమ్ రామ్రాఖ్యాని,** ఆవరణల నెం.: ఫ్లాట్ నెం. సి1, 1111/19, టాక్సీలా అపార్ట్‌మెంట్, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 మరియు **శ్రీ పురుషోత్తం రామ్రాఖ్యాని తండ్రి పింజోమర్ రామ్రాఖ్యాని,** ఆవరణల నెం.: ఫ్లాట్ నెం. సి1, 1111/19, టాక్సీలా అపార్ట్‌మెంట్, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వారిని నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 82,63,833.92 (రూపాయలు ఎనభై రెండు లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల ముప్పై మూడు మరియు తొంభై రెండు మాత్రమే)** + ఆస్తి రుణముపై సంవత్సరానికి 10.90% చొప్పున నెలసరిపై చక్రవడ్డీ, తదుపరి వడ్డీ మరియు అన్ని ఖర్చులు, చార్జీలు, వ్యయాలు మొ॥గు॥ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.

**శ్రీమతి సునీత రామ్రాఖ్యాని భర్త పురుషోత్తమ్ రామ్రాఖ్యాని,** ఆవరణల నెం.: ఫ్లాట్ నెం. సి1, 1111/19, టాక్సీలా అపార్ట్‌మెంట్, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 మరియు **శ్రీ పురుషోత్తం రామ్రాఖ్యాని తండ్రి శ్రీ పింజోమర్ రామ్రాఖ్యాని,** ఆవరణల నెం.: ఫ్లాట్ నెం. సి1, 1111/19, టాక్సీలా అపార్ట్‌మెంట్, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 వారు రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద రుణగ్రహీతకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 24 మే, 2024**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

**శ్రీమతి సునీత రామ్రాఖ్యాని భర్త పురుషోత్తమ్ రామ్రాఖ్యాని,** ఆవరణల నెం.: ఫ్లాట్ నెం. సి1, 1111/19, టాక్సీలా అపార్ట్‌మెంట్, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 మరియు **శ్రీ పురుషోత్తం రామ్రాఖ్యాని తండ్రి శ్రీ పింజోమర్ రామ్రాఖ్యాని,** ఆవరణల నెం.: ఫ్లాట్ నెం. సి1, 1111/19, టాక్సీలా అపార్ట్‌మెంట్, సర్దార్‌పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500003 లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **రూ. 82,63,833.92** + ఆస్తి రుణముపై సంవత్సరానికి 10.90% చొప్పున నెలసరిపై చక్రవడ్డీ, తదుపరి వడ్డీ మరియు అన్ని ఖర్చులు, చార్జీలు, వ్యయాలు మొ॥గు॥ అదనము.

సెక్యూర్డ్ ఆస్తి(లు)ను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతలను కోరడమైనది.

### స్థిరాస్తి యొక్క పూర్తి వివరణ

(**శ్రీ పురుషోత్తమ్ రామ్రాఖ్యాని తండ్రి శ్రీ పింజోమర్ రామ్రాఖ్యాని** కి చెందియుండి, డాక్యుమెంట్ నెం. 4917/2011 తేది: 09 జూన్, 2011 (నిజామాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము) నిజామాబాద్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము నిజామాబాద్ (ఆర్‌ఓ) వద్ద రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ పరిధిలోని నిజామాబాద్, ఖలీల్‌వాడి వద్ద ప్లాట్ ఏరియా 486.44 చ॥గు॥లు లేదా 407.10 చ॥మీ॥లు, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 1933 చ॥అ॥లు, మొదటి అంతస్తు 908.50 చ॥అ॥లు, మొత్తం 2841.50 చ॥అ॥లు కలిగిన ప్లాట్ నెం. 17 మరియు పాత మున్సిపల్ నెం. 5-7-133, 5-7-624/20, ఆర్‌సిసి రూఫ్డ్ ఇంటి మున్సిపల్ నెం. 5-5-114 (కొత్తది) యావదాస్తి. **ఆస్తి సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 16, **దక్షిణం:** 20'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** భద్రయ్య యొక్క ఇల్లు, **పడమర:** రాం రెడ్డి యొక్క ఇల్లు.

తేది: 20.12.2025,
ప్రదేశం: నిజామాబాద్

సం/- అధీకృత అధికారి,
(బ్యాంక్ ఆఫ్ ఇండియా)



## SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: డి.నెం. 6-44/3, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, మోత్కూర్.

### అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
### సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8(6)

దిగువవారికి,
**(1) కొలుకులపల్లి రాజేశ్వరి @అలియాస్ కొలుకులపల్లి రాజేశ్వరి భర్త వెంకటేష్,** వయస్సు 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 35-439, ప్రకాష్ నగర్, మిర్యాలగూడ, నల్గొండ-508207, బి/ఓ: "రైల్వే సివిల్ కాంట్రాక్టర్", 9943470073 & 9949470073. **(2) కొలుకులపల్లి వెంకటేష్ తండ్రి శంకరయ్య,** వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 35-439, ప్రకాష్ నగర్, మిర్యాలగూడ, నల్గొండ-508207, బి/ఓ: "మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్-రైల్వే డిపార్ట్‌మెంట్", జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్, "టిఎస్" గా పనిచేస్తున్నారు, ఎంప్లాయి నెం.: 246IJI30240, CTYL స్టేషన్, గుంటూరు డివిజన్. **(3) కొలుకులపల్లి శంకరయ్య @అలియాస్ శంకరయ్య కొలుకులపల్లి తండ్రి నర్సింహా,** వయస్సు 66 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇంటి నెం. 2-04/1, నిడమనూర్, నల్గొండ-508001, చిరునామా-2: ఇంటి నెం. 35-439, ప్రకాష్ నగర్, మిర్యాలగూడ, నల్గొండ-508207, 9908893753. **(4) కోటగిరి పరమేష్ తండ్రి నర్సింహా,** వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 5-172/1, ప్రశాంత్ నగర్, యాదగిరిగుట్ట, భువనగిరి-508115, ఓ/ఓ: "మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్-రైల్వే డిపార్ట్‌మెంట్", ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్, TRACK MNTR-II గా పనిచేస్తున్నారు ఎంప్లాయి నెం.: 246IJI30124, CTYL స్టేషన్, గుంటూరు డివిజన్, 7729852312, 9010005451.

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం **ఖాతా నెం. MTHKUTF2304290004** కలిగిన **కొలుకులపల్లి శంకరయ్య (రుణగ్రహీత/ హామీదారు)కి చెందిన ఆస్తి అమ్మకం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, మోత్కూర్ - బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 35,55,252/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల యాభై ఐదు వేల రెండు వందల యాభై రెండు మాత్రమే)**లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ **12.03.2025**న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయములోపల చెల్లించడములో విఫలమైనందున అధీకృత అధికారి & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను **తేది: 08.07.2025న లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు.**

అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు** చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి యొక్క షెడ్యూల్: (కొలుకులపల్లి శంకరయ్య** పేరున తనఖాపెట్టబడినది, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: **28.04.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2889/2023,** మిర్యాలగూడ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్ మరియు మం॥, రవీంద్ర నగర్, నందిపహాడ్ రెవెన్యూ గ్రా॥ వద్ద నివాస జోన్ లోపల బ్లాక్ నెం. 3, సర్వే నెం. 201, 201/ఏ (ప్లాట్ నెం. 26లో 336 చ॥గ॥లు-280.89 చ॥మీ॥ల విస్తీర్ణము మరియు ప్లాట్ నెం. 27లో 143.52 చ॥గ॥లు = 119.98 చ॥మీ॥ల విస్తీర్ణము), మొత్తం 479.52 చ॥గ॥లు = 400.87 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెంలు. 27 (భాగము) మరియు 26 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఖాళీ ఇంటి ప్లాట్ నెం. 25, **పడమర వైపు:** 33 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు, **ఉత్తరం వైపు:** బీసం సాంబయ్య యొక్క ఖాళీ ఇంటి ప్లాట్ నెం. 27 భాగము, **దక్షిణం వైపు:** కారంపూడి నాగరత్నం యొక్క భూమి.

**గమనిక:** "చైన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"గా విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 24.12.2025
ప్రదేశం: మిర్యాలగూడ

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## यूनियन बैंक Union Bank of India — ఖిల్లా ఘన్‌పూర్-(26721) - మహబూబ్‌నగర్ రీజియన్,

ఫోన్: 9652847360,
ఇ-మెయిల్: ubin0801691@unionbankofindia.bank

Ref: 01691/SARFAESIA/Demand Notice/29787427/2025-26 Date: 29.11.2025

### సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

**దిగువవారికి: 1) దరఖాస్తుదారు: శ్రీమతి తోగుట సునీత, భర్త శ్రీ తోగుట నరహరి,** చిరునామా: ఇంటి నెం. 1-94, గొల్లగేరి, మానాజీపేట, ఘన్‌పూర్ (ఎం), మహబూబ్‌నగర్, తెలంగాణ రాష్ట్రం- 509380, మొబైల్: 8247657649. **2) సహ-దరఖాస్తుదారు: శ్రీ తోగుట నరహరి, తండ్రి శ్రీ తోగుట అచ్చయ్య,** చిరునామా: ఇంటి నెం. 1-94, గొల్లగేరి, మానాజీపేట, ఘన్‌పూర్ (ఎం), మహబూబ్‌నగర్, తెలంగాణ రాష్ట్రం- 509380, మొబైల్: 8247657649. **3) కో-ఆబ్లిగెంట్: తోగుట మురళి, తండ్రి శ్రీ తోగుట అచ్చయ్య,** చిరునామా: ఇంటి నెం. 1-107, గొల్లగేరి, మానాజీపేట, ఘన్‌పూర్ (ఎం), మహబూబ్‌నగర్, తెలంగాణ రాష్ట్రం- 509380, మొబైల్: 9849472306.

**సర్/మేడమ్,**
**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(3)తో చదవబడుతూ సెక్షన్ 13(2) క్రింద నోటీసు.**

మీలోని నెంలు. 1 & 2లు గా ఉన్న మీరు **మా ఖిల్లా ఘన్‌పూర్ బ్రాంచ్** నుండి ఉమ్మడిగా పొందిన క్రింద తెలిపిన రుణ సదుపాయాలను పొందారు మరియు మీలోని నెం. 3 వారు సదరు రుణముకు కో-ఆబ్లిగెంట్స్‌గా ఉన్నారు. మీలోని నెంలు. 1 & 2 లకు సంబంధించి అసలు/వాయిదా/వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనందున మరియు ఖాతాలు నిర్వహించుటలో సంతృప్తిగా లేనందున ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రూడెన్షియల్ అకౌంటింగ్ విధానాలు, ఆర్‌బిఐ సూచనలను అనుసరించి మీ ఖాతా **29.11.2025** నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. బకాయి మొత్తం **తేది: 29.11.2025** నాటికి **రూ. 7,27,996.47 పైసలు (రూపాయలు ఏడు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఆరు మరియు పైసలు నలభై ఏడు మాత్రమే)** + వడ్డీ + ఈ తేదీ వరకు చార్జీలు అదనము. పైన తెలిపిన ఖాతా/లకు సంబంధించి మీరు బ్యాంక్‌కు చెందిన బకాయిల వివరములు క్రింది విధముగా ఉన్నవి.

| క్ర. సం. | సదుపాయ రకము | ఖాతా నెం. | ఎన్‌పిఎ తేది అనగా 29.11.2025 నాటికి రావలసిన బకాయి మొత్తం | 29.11.2025 నాటికి వర్తించని వడ్డీ | బ్యాంక్ ద్వారా ఖర్చు చేసిన చార్జీలు | మొత్తం బకాయిలు |
|---|---|---|---|---|---|---|
| 1. | ABPTL | 016930100252451 | రూ. 7,27,996.47 | రూ. 0.00 | రూ. 0.00 | రూ. 7,27,996.47 |

బ్యాంకుకు చెల్లించవలసిన లేదా భవిష్యత్తులో చెల్లించవలసిన బకాయిల చెల్లింపు హామీగా మీరు **10.05.2019**న రుణ పత్రాలను అమలు చేశారు మరియు మీలోని నెం. 1 వారు క్రింద వివరించిన స్థిరాస్తిపై మా బ్యాంకుకు అనుకూలంగా తాకట్టును సృష్టించారు. MOTD డాక్యుమెంట్ నెం. 7085/2019, తేది: 10.04.2019, తెలంగాణ, వనపర్తి జిల్లా, ఎస్.ఆర్.ఓ వనపర్తి వద్ద రిజిస్టర్డ్ చేయబడినది.

**తనఖాపెట్టిన ఆస్తి వివరణ:**
శ్రీమతి తోగుట సునీత భర్త తోగుట నరహరి లకు చెందియుండి తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, ఖిల్లా ఘన్‌పూర్ మం॥, మానాజీపేట గ్రా॥ వద్ద 208.06 చ॥గ॥ల భూమి విస్తీర్ణముతో నివాస ఇంటి నెం. 1-86 యావదాస్తి. **డాక్యుమెంట్ ప్రకారం ఆస్తి సరిహద్దులు: తూర్పు:** 15 అడుగుల రోడ్డు, **పడమర:** గాజుల బాలేమియా యొక్క ఇల్లు, **ఉత్తరం:** బలిజ విశ్వనాథం కు చెందిన ఖాళీ స్థలం, **దక్షిణం:** బాలం లక్ష్మీనారాయణకు చెందిన ఇల్లు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణ మొత్తం **రూ. 7,27,996.47 పైసలు (రూపాయలు ఏడు లక్షల ఇరవై ఏడు వేల తొమ్మిది వందల తొంభై ఆరు మరియు పైసలు నలభై ఏడు మాత్రమే)** ఒప్పందరేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర చార్జీలతో కలుపుకొని ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **60 రోజులలోగా** మీచే అమలు పరచబడిన రుణ పత్రములలోని వడ్డీ రేటు ప్రకారం నియమ నిబంధనలను అనుసరించి చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో సదరు చట్టంలోని ఏదైనా లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీలపై తగు చర్యలు అమలు పరచుటకు మేము ముందుకు సాగెదము.

ఈ నోటీసు స్వీకరణ తరువాత సదరు చట్టములోని సెక్షన్ 13(13) ప్రకారం బ్యాంక్ వారి ముందస్తు అనుమతి లేకుండా పైన తెలిపిన సెక్యూరిటీలపై ఎటువంటి లావాదేవీలు లేదా అమ్మకములు నిర్వహించుటకు మిమ్మల్ని నిషేధించుట/నిరోధించడమైనది.

మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది.

తేది: 29.11.2025
ప్రదేశం: ఖిల్లా ఘన్‌పూర్

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# కలెక్టర్‌ను సన్మానించిన టీఎన్జీవోస్ నాయకులు

## టీఎన్జీవోస్ 2026 నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 24 (నినాదం)**

ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా పాదదర్శకంగా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవోస్ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బావండ్ల వెంకటేష్ మాట్లాడుతూ.ఎన్నికల నిర్వహణలో కలెక్టర్ సమర్థవంతమైన నాయకత్వంతో అధికారుల సమన్వయంతో ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా టీఎన్జీవో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ను కలెక్టర్ ఆవిష్కరించారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి ఉద్యోగి సిబ్బంది కృషి ఫలితంగానే ఈ విజయం



సాధ్యమైంది అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎంతో కీలకమని పేర్కొన్నారు ముఖ్యంగా ఉపాధ్యాయ శాఖ పోలింగ్ సిబ్బంది భద్రత సమిష్టి కృషిని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా ప్రభుత్వ అధికారులు ఇదే సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో యూనియన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి ఎండి షర్ఫుద్దీన్ ,కోశాధికారి వై. బాలరాజు, ఉపాధ్య



క్షులు అరుణా దేవి, సంయుక్త కార్యదర్శిలు శివరత్న, అలివేలు, గుండ్ల శ్రీనివాసులు, అమరేశ్వర రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు రెడ్డి రామ్, అరుణ, నాగర్ కర్నూల్ యూనిట్ అధ్యక్షులు నసీరుద్దీన్, కార్యదర్శి ఎం సురేష్ కుమార్, కోశాధికారి యాదగిరి, కొల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు జీకే వెంకటేష్, కల్వకుర్తి యూనిట్ కార్యదర్శి ప్రమోద్ కుమార్, బిజినపల్లి యూనిట్ అధ్యక్షులు కళ్యాణ కృష్ణ, మరియు టీ జి ఓ నాయకులు ఖాజా మైనుద్దీన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ప్రజాసేవే లక్ష్యంగా రెవెన్యూ ఉద్యోగులు పనిచేయాలి

## భట్టి విక్రమార్క

**డిప్యూటీ సిఎం ని కలిసిన రెవెన్యూ ఉద్యోగుల నూతన కార్యవర్గం**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం)**

రెవెన్యూ విభాగం ప్రజలతో నేరుగా సంబంధం ఉన్న కీలక శాఖగా పని చేస్తోందని, ప్రజాసేవనే లక్ష్యంగా పెట్టుకుని ప్రతి ఉద్యోగి బాధ్యతా యుతంగా వ్యవహరించాలని రా ష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఇటీవల ఏక గ్రీవంగా ఎన్నికైన తెలంగాణ రెవె న్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా యూనిట్‌తో పాటు ఖమ్మం, కల్లూరు డివిజన్లు, కలెక్ట రేట్ యూనిట్ల నూతన పాలకవర్గ సభ్యులు బుధవారం ఉప ముఖ్య మంత్రిని మర్యాదపూర్వకంగా క లిశారు.ఈ సందర్భంగా భట్టి విక్ర మార్క మాట్లాడుతూ, ప్రజల స మస్యల పరిష్కారంలో రెవెన్యూ యంత్రాంగం కీలక పాత్ర పోషిస్తోందని, సేవల నాణ్యతను మరింత మెరుగుపరచి వేగవంతమైన, పా రదర్శక సేవలు అందించాలని సూ చించారు. సమర్థవంతమైన పని తీరుతో ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ స భ్యులకు ఉప ముఖ్యమంత్రి శుభా కాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారుమంచి శ్రీనివాసరావు, రాష్ట్ర కోశాధికారి బి. వెంకటేశ్వ రరావు, జిల్లా అధ్యక్షులు తుంబూ రు సునీల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కె.వి.వి. ప్రసాద్, జిల్లా కోశాధికారి క్రాంతి కుమార్, గౌరవ అధ్యక్షులు రవీందర్, ముజాహిద్, సాయి నరే ష్, ఖమ్మం డివిజన్ అధ్యక్షులు సీ హెచ్. సురేష్, కార్యదర్శి ఎం. శ్రీని వాస్, కల్లూరు డివిజన్ అధ్యక్షులు టి. కరుణాకర్ రెడ్డి, కార్యదర్శి డి. కరుణశ్రీ, కలెక్టరేట్ యూనిట్ అధ్య క్షులు పి. రాజేష్, కార్యదర్శి బి. రవి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి అనూహ్య స్పందన

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం)**


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని పాల్వంచ మండలం ఉన్న అనుబోస్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్, కొల్లి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బసవతారక ఇండోర్ అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిటట్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి అనూహ్యస్పందన లభించింది. పాల్వంచ పరిసర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ఈ నిర్ధారణ శిబిరానికి మహిళలు, పురుషులు హాజరయ్యారు. డిసెంబర్ 23,24 తేదీల్లో నిర్వహించిన ఈ శిబిరాలకు 350 మంది మహిళలు, 270 మంది పురుషులు మొత్తం 620 మంది పరీక్షలు చేయించుకున్నారు. సుమారు ఈ జిల్లాలో 8 మండలాలతో



పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుక్కునూరు మండలం నుంచి సుమారు 30 మంది ఈ నిర్ధారణ శిబిరానికి హాజరయ్యారు. వీరిలో 41 మందికి క్యాన్సర్ అనుమానిత నిర్ధారణ కేసులుగా గుర్తించి. వారిని హైదరాబాద్ బసవతారక ఇండో అమెరికా హాస్పిటల్ కు రిఫర్ చేశారు. ఈ క్యాంపులో మోమోగ్రపి, అల్ట్రా సౌండ్, డిజిటల్ ఎక్స్రే, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షతో పాటు తదితర పరీక్షలను నిర్వ



హించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ కమ్యూనిటీ ఫౌండర్ గూడూరి సత్యనారాయణ, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, మండలపు జగదీష్, అనుబోస్ కాలేజ్ చైర్మన్ తలసిల భరత్ కృష్ణ బసవ తారక వైద్యులు రేణుక ప్రవళిక మన్విత సిమ్రాన్ అబ్దుల్ ఏజీఎం లక్ష్మణ్ మరియు కొల్లి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ మండలాలకు

# కొత్త ఎకౌంట్లు

### కొత్తగా ఏర్పాటు అయిన వాటికి మాత్రమే..!

### రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు..!

**పాలేరు డిసెంబర్ 24 ( నినాదం)**

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన గ్రామపంచాయతీలు, మండలాలకు పదేనావ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రం నుంచి మ్యాచింగ్ గ్రాంట్ నిధులు విడుదల కానున్నాయి.కేంద్ర ప్రభుత్వం నిధులకు అనుగుణంగా, మార్గదర్శకాలకు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేశారు. ఆన్లైన్లోనే పేమెంట్ చేయాల్సి ఉంటుంది.మాన్యువల్ పేమెంట్స్ చేయటానికి వీలులేదని పూర్తిగా ఆన్లైన్ చేయాల్సి ఉంటుందని ఉత్తర్వులో పేర్కొన్నారు.కొత్త ఎకౌంట్ల ప్రారంభించడానికి గ్రామ సభలో,జనరల్ బాడీలో తీర్మాణం చేసి ఆ తీర్మాణం కాఫీ ద్వారా కొత్త ఎకౌంట్లు ఓపెన్ చేయించాలని సూచించారు.ఈ నిధులను వినియోగించుకోవటానికి రెండు దశల విధానాన్ని తీసుకొచ్చారు. డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్స్ లో భాగంగా మెక్ ఉప సర్పంచ్ వోచర్ను ప్రిపేర్ చేయాల్సి ఉంటుంది.చెక్ పవర్ గా సర్పంచ్ ఉంటారు.



# నూతన సర్పంచ్‌లు, వార్డ్‌మెంబర్లకు సన్మానం

**కాంగ్రెస్ బలోపేతానికి కలిసి పనిచేయాలి**

**రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం):**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నూతన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి సన్మానించారు. నగరంలోని కంటేశ్వర్ బైపాస్‌లో ఉన్న నిజామాబాద్ రూరల్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందల్వాయి మండలం నల్లవెల్లి గ్రామ సర్పంచ్ రాజేందర్ ఎమ్మెల్యే భూపతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే భూపతి రెడ్డి గెలుపొందిన సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.అలాగే జక్రాన్‌పల్లి, అర్గుల్ గ్రామాలకు చెందిన వార్డ్ మెంబర్లు, సిరికొండ మండలం రావుట్ల గ్రామ వార్డ్ మెంబర్లను కూడా ఎమ్మెల్యే సన్మానించారు. డిచ్‌పల్లి మండలం బర్దిపూర్‌కు చెందిన కొంతమంది టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత సర్పంచ్‌లు, వార్డ్ మెంబర్లపై ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సూచించారు. రాబోయే ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, మరో ఐదేళ్లు అధికారంలో ఉండేలా ప్రతి కార్యకర్త కష్టపడాలని అన్నారు. ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులు నిరుత్సాహపడకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు దగ్గరగా ఉండాలని సూచించారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని పొందిందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారని, రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.



# అనాధ వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

**కొత్తగూడెం, డిసెంబర్24(నినాదం)**

వికలాంగుల కాలనీ.రామ టాకీస్ యందు గల వికలాంగులకు, వృద్ధులకు దాదాపు 50 మందికి టిమ్ జివోసి ఇండియా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో అంతోటి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన టీం జివోసి ఇండియా సభ్యులైన చెన్నెల్లి చరిత డిఈ, చిన్నెల్లి రమేష్, చిన్నెల్లి శ్రీనివాస్, తోట రవి, తోట ప్రసాద్, తోట గిరిలను అభినందిస్తూ.. ఈ చక్కటి కార్యక్రమం. నిర్వహించి చేసిన టీం సభ్యులను పేరుపేరునా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బందెల విజేందర్ కేంద్ర కమిటీ సభ్యులు అసోసియేషన్, చెరిపెల్లి నాగరాజు బ్రాంచ్ కమిటీ సభ్యులు కొత్తగూడెం ఏరియా మొదలగు వారు కూడా దుప్పటి పంపిణీ చేశారు.



# పాలకులతో సమన్వయం చేసుకుని ముందుకు సాగాలి

## పోటీ చేసిన అభ్యర్థులు ఖర్చుల వివరాలు అందించేలా చూడాలి

**పాలేరు డిసెంబర్ 24 ( నినాదం)**

కొత్తగా ఎన్నికైన పాలకులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని నేలకొండపల్లి మండల,పరిషత్ అభివృద్ధి అధికారి యం.యర్రయ్య సూచించారు.మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.గ్రామాల అభివృద్ధి కోసం నూతన సర్పంచ్లతో కలిసి ముందుకు సాగాలని సూచించారు.సోమవారం పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్లతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు.పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు అంతా వ్యయ ఖర్చులు వివరాలు ఇవ్వాలని కోరారు.లేని పక్షంలో గెలిచిన వారి పదవి కోల్పోయే అవకాశం ఉందని అన్నారు.అదే విధంగా ఓడిన,పదవి కోల్పోయే అవకాశం ఉందని అన్నారు.అదే విధంగా ఓడిన అభ్యర్థులు మూడేళ్ల పాటు పోటీ చేసే అవకాశం లేకుండా పోతుందని అన్నారు. మండలం లోని 300 వార్డులకు గాను పోటీ చేసిన 578 మంది అభ్యర్థులు,32 గ్రామ పంచాయతీలకు గాను,75 మంది సర్పంచ్ అభ్యర్థులు ఖర్చుల వివరాలు ఇవ్వాలని కోరారు. అవసరమైతే వారికి నోటీసులు ఇచ్చి వివరాలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో మారిన కొత్త నిబంధనల పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసిన నర్సరీలలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రతీ పంచాయతీ నూరు శాతం ఇంటి పన్నులు,వసూలు చేయాలని కోరారు.ఈ సమావేశంలో మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, ఈజీఎస్ ఏపీవో సునీత,ఈసీ శేషగిరి,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ (ఆర్&బి) ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవం

- ఉద్యోగులకు టిఎన్జీవోస్ ఎల్లప్పుడు అండగా ఉంటుంది...
- టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24(నినాదం)**

ఖమ్మం నగరంలోని ఎస్ఈ (ఆర్& బి) సర్కిల్ కార్యాలయం నందు ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ రహదారులు & భవనాల శాఖ ఎంప్లాయి స్ ఫోరం ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికలలో ఖమ్మం సర్కిల్ పరిధిలో పని చేస్తున్న (ఆర్&బి) శాఖకు చెందిన సభ్యులు పాల్గొన్నారు. సింగిల్ సెట్ నామినేషన్ మాత్రమే దాఖలవడంతో, టీఎన్జీ వోస్ (ఆర్&బి) ఎంప్లాయిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా పూర్తయ్యా యని ఎన్నికల అధికారిగా వ్యవహ రించిన టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా యూనిట్ ఉపాధ్యక్షులు శ్రీ బి. శ్రీధ ర్ సింగ్ ప్రకటించారు.ఎన్నికల అనంతరం నిర్వహించిన సమావే శానికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, (ఆర్ &బి) ఎంప్లా యిస్ ఫోరం ఎన్నికలు ఏకగ్రీవంగా జరగటం ఎంతో ఆనందంగా ఉం దని, ఉద్యోగులందరూ ఐక్యతతో ముందుకు సాగుతూ సభ్యుల స మస్యల పట్ల స్పందించి, వాటి పరి ష్కారానికి నిరంతరం కృషి చేయా లని సూచించారు.(ఆర్&బి) శాఖ కు చెందిన ఖమ్మం జిల్లా ఉద్యోగు లకు టీఎన్జీవోస్ యూనియన్ ఎ ల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.టీఎన్జీవోస్ సెంట్ర ల్ కార్యదర్శి శ్రీ జెడ్.ఎస్. జైపాల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం లో అధిక



సంఖ్యలో ఉద్యోగులు ఉన్న (ఆర్&బి) శాఖ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషిం చిందని గుర్తు చేశారు.ఈ కార్యక్ర మం లో టీఎన్జీవోస్ సెంట్రల్ కా ర్యదర్శి జెడ్.ఎస్. జైపాల్, వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, లలిత కుమారి, సహాయ కార్యదర్శులు తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ కోనార్, ప్రచార కార్యదర్శి యర్రమళ్ళ శ్రీని వాసరావు, నాయకులు రాధికా రెడ్డి, టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు ప్రభాకరాచారి, జిల్లా మహిళా నాయకులు విజయ, మృదుల, టీఎన్జీవోస్ నాయకులు యాకుబ్ పాషా, మహమ్మద్ రఫీ, (ఆర్అం డ్బి )శాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# నెల్లూరి అప్పయ్యకు నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు

**ఖమ్మం, డిసెంబర్ 24(నినాదం):**

ఖమ్మం శ్రీరాంనగర్ నివాసి నెల్లూరి అప్పయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం వారి దశదిన ఖర్మకు హాజరై నివాళులు అర్పించిన మాజీ మంత్రి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్, మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు,మోతరపు సుధాకర్, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి ప్రసాద్.. నాయకులు మాటేటి కిరణ్, రమేష్,రవి, కళ్యాణ్,జగదీశ్,సతీష్,నెల్లూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టిఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జిగా సలిగంటి శ్రీను

**కొత్తగూడెం, డిసెంబర్24(నినాదం)**



టిఎంఆర్పిఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మచ్చ పృథ్వీరాజ్ మాదిగ ఆధ్వర్యంలో ఆ సంఘం కొత్తగూడెం నియోజకవర్గ ఇన్చార్జిగా సలిగంటి శ్రీనును నియమించారు. టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ ఆదేశానుసారం ఈ నియమకం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సలిగంటి శ్రీను మాట్లాడుతూ.. మాదిగ జాతి కోసం ఎన్నో పోరాటాలు చేశానని, ఇటుక రాజన్న ఆదేశాల మేరకు మళ్ళీ ఉద్యమాలు చేయడానికి కొత్తగూడెంలో మాదిగ జాతిని ముందుకు నడపడానికి సిద్ధంగా ఉన్నానని, టిఎంఆర్పిఎస్ లో పనిచేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నియోజకవర్గ బాధ్యతలు నాకు అప్పగించిన టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా రమేష్ మాదిగ, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్ మాదిగకు ధన్యవాదాలు తెలిపారు.

# రిజర్వేషన్ల ఫలితమే పదవులు

## బీసీ, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ అమీర్‌నగర్ గ్రామ పాలకవర్గానికి ఘన సన్మానం

**ఆర్మూర్, డిసెంబర్ 24 (నినాదం) :**

బాల్కొండ నియోజకవర్గం కమ్మర్‌పల్లి మండలంలోని అమీర్‌నగర్ గ్రామ పంచాయతీనూతన పాలకవర్గాన్ని బుధవారం రోజున కమ్మర్పల్లి మండల బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ (జే ఏ సి) మండల ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ. కమ్మర్పల్లి మండల జేఏసీ ఆధ్వర్యంలో నూతన అమీర్ నగర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులను బుధవారం రోజున బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ మండలాల నాయకుల ఆధ్వర్యంలో అమీర్ నగర్ గ్రామపంచాయతీ నూతన పాలకవర్గ సభ్యులను జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సత్కరించి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు పాలకవర్గ సభ్యులకు శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమం ప్రారంభంలో భాగంగా, స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పాలకవర్గ సభ్యుల



చేత పూలమాలలు వేయించి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ ఊరే నీలవేణి దశరథ్, ఉపసర్పంచ్ మాలావత్ పద్మా శంకర్ తో పాటు వార్డు సభ్యులను జేఏసీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గుర్రం నరేష్ మాట్లాడుతూ, కీలక వ్యాఖ్యలు చేశారు. "బుధవారం రోజున అమీర్‌నగర్ గ్రామ పంచాయతీ పాలకవర్గంలో మీరు భాగస్వాములు అయ్యారంటే, అది కేవలం బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ల వల్లే సాధ్యమైందని" గుర్తు చేశారు. రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేసి గెలిచిన ప్రజాప్రతినిధులు, తమకు ఈ అవకాశం కల్పించిన రాజ్యాంగ స్ఫూర్తిని మర్చిపోకూడదని ఆయన కోరారు. బహుజన వర్గాల అభ్యున్నతికి, గ్రామాభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జేఏసీ చేపడుతున్న కార్యక్రమాలను, లక్ష్యాలను కూడా పాలకవర్గానికి వివరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాలేపు రాజేశ్వర్, మెరుగు నాగేశ్వర్, గుండోజి నవీన్, రాగి శ్రీశైలం, మాజీ సర్పంచ్ పుప్పాల గంగాధర్, దశరథ్, మల్లేష్, దాము, గ్రామస్తులు, అధిక సంఖ్యలో, పాల్గొన్నారు.







# అనునిత్యం ప్రజల సంక్షేమానికి పనిచేస్తాం

- సర్పంచ్ బట్టు అరుణ, ఉపసర్పంచ్ భూక్యా జయ
- పనులు ప్రారంభించిన కొత్త పాలక వర్గం
- ఎదురుగడ్డ పంచాయతీలో చెత్త తొలగింపు

**కొత్తగూడెం, డిసెంబర్24(నినాదం)**

లక్ష్మీదేవిపల్లి మండలం ఎదురుగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ బట్టు అరుణ, ఉప సర్పంచ్ భూక్యా జయ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ గ్రామ ప్రవేశం ద్వారం వద్ద చెత్త చెదారాన్ని శుభ్రం చేయించారు. నూతన పాలకవర్గం ఏర్పడగానే ప్రజల ఆరోగ్య దృష్ట్యా శుభ్రత పరిశుభ్రత దృష్ట్యా రోడ్డుకు ఇరుపక్కల ఉన్న చెత్తచెదారాన్ని శుభ్రం చేయించడం జరిగిందని సర్పంచ్ బట్టు అరుణ, ఉపసర్పంచ్ భూక్యా జయ అన్నారు. అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తామని, అదేవిధంగా ప్రజలకు చేరవలసిన అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ వినీత్, సెక్రటరీ జ్యోతి, గ్రామ పెద్దలు జుంకీలాల్, సమ శంకర్,అభి, రవీందర్, కుమార్ లాల్ ,చంటి బాబు, మహేష్ రవీందర్, సురేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మరో మైలురాయిని అందుకున్న ఇస్రో

**బాహుబలి రాకెట్ ప్రయోజం విజయవంతం**

**అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో ఛైర్మన్**



**తిరుపతి, డిసెంబర్24 (నినాదం):** భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్‌వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో ఛైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్‌వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు.

## జగన్‌కు జ్వరం.. కార్యక్రమాలు రద్దు



**పులివెందుల, డిసెంబర్24 (నినాదం):** వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం)కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది. పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

# ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు

**అంతరిక్షంలో ప్రపంచ సహకారంతో ముందుడుగు**

**ఇస్రోకు ప్రధాని మోడీ, చంద్రబాబు, లోకేశ్ అభినందనలు**

**న్యూఢిల్లీ/అమరావతి, డిసెంబర్24 (నినాదం):** శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి బుధవారం ప్రయోగించిన బాహుబి రాకెట్ ఎల్‌వీఎం3- ఎం6 ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన అధునాతన కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూ బర్డ్ బ్లాక్ 2 ను ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశ పెట్టింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3- ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

## గర్భిణీపై దాడి కేసులో కొత్త ట్విస్ట్..

**నిందితుడిది వైసీపీ కాదు**



**కదిరి, (నినాదం):** కదిరి నియోజకవర్గం పరిధిలోని తనకల్లు మండలం ముత్యాలవాండ్లపల్లిలో గర్భిణిపై దాడి జరిగిన ఘటన విదితమే. వైయస్ జగన్ జన్మదిన వేడుకల్లో భాగంగా వైసీపీ కార్యకర్తలతో గర్భిణికి వివాదం జరిగింది. ఈ క్రమంలో అజయ్ దేవ్ అనే యువకుడు ఆమెపై దాడి చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడిగా ఉన్న అజయ్ దేవ్ ను విచారించడమే కాకుండా వీధుల్లో ఊరేగించారు. అయితే నిందితుడిని వైసీపీ కార్యకర్తగా తొలుత ప్రచారం చేశారు. అయితే అతను వైసీపీ కార్యకర్త కాదని.. జనసేన కార్యకర్తని మరో వాదన తెరపైకి వచ్చింది. అందుకు సంబంధించిన పలు ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. నిందితుడు అజయ్ దేవ్ జనసేన కార్యకర్తగా గుర్తించడం జరిగిందని పలువురు పేర్కొంటున్నారు. అతను చేసిన దాడిని వైసీపీకి అంటగట్టే ప్రయత్నం జరిగిందని వైసీపీ నేతలు అంటున్నారు. అతను తమ కార్యకర్తనే అని జనసేన ఎంపీటీసీ అమర్ అంగీకరించారని చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ తో అజయ్ ఉన్న ఫోటోలను కూడా పంచుకుంటున్నారు. అయితే నిందితుడు నిజంగానే పార్టీ కార్యకర్తనా లేక పార్టీలో సాధారణంగా తిరుగుతూ ఉంటాడా అని తెలియాల్సి ఉంది. ఒకవేళ వైసీపీ అయినా, జనసేన అయినా అతనికి క్రియాశీలక సభ్యత్వం ఉందా అనేది సందేహాస్పదమే. ఈ క్రమంలో ఒక అమానవీయ ఘటనను రాజకీయం చేయడం కోసమే పార్టీలు నిందితుడికి ఫలానా పార్టీ అనే ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నాయనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ నిజంగానే ఇరు పార్టీల్లోని ఏదో ఒక పార్టీకి చెందిన కార్యకర్త అని నిర్ధారణ అయితే.. భవిష్యత్తులో తమ కార్యకర్తలు ఇటువంటి చర్యలకు పాల్పడకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీలపై ఉంది. నేరాలు జరిగినప్పుడు నిందితులకు పార్టీలు, ప్రాంతాలు, వర్గాలు, వర్ణాలు అంటగట్టడం మాని.. బాధితులకు న్యాయం జరిగేలా చూడటంపై ఫోకస్ పెడితే సమాజంలో వైషమ్యాలు తగ్గుతాయనే అభిప్రాయాలను నిపుణులు వ్యక్తం చేస్తున్నారు.

## రైల్వే ట్రాక్‌పై ఆగిన బస్సు..

**స్థానికుల చొరవతో తప్పిన ప్రమాదం**



**శ్రీ సత్యసాయి జిల్లా (నినాదం):** శ్రీ సత్యసాయి జిల్లాలో ఓ పెను ప్రమాదం తప్పింది. రైల్వే ట్రాక్ పై ఆగిన ఆర్టీసీ బస్సును స్థానికులు పక్కకు తరలించడంతో గండం గట్టెక్కింది. సమాచారం మేరకు శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని చెన్నేకొత్తపల్లి మండలం వద్ద ఉదయం వేళ ఈ సంఘటన జరిగింది. ఎస్ఎస్ గేట్ దగ్గర రైల్వే ట్రాక్ పై ఆకస్మికంగా ఓ ఆర్టీసీ బస్సు ఆగిపోయింది. సాంకేతిక సమస్య తలెత్తడంతో బస్సు ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో డ్రైవర్ అప్రమత్తమై అందులో ఉన్నవారిని కిందికి దించివేశాడు. ఇదంతా గమనించిన స్థానికులు వెంటనే బస్సు సమీపంలోకి చేరుకున్నారు. బస్సు డ్రైవరును అడిగి సమస్యను తెలుసుకున్నారు. బస్సు ప్రమాదకర పరిస్థితిలో రైల్వే ట్రాక్ పై నిలిచిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. ఏదైనా దుర్ఘటన జరగక ముందే తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించుకున్నారు. మరికొంత మందిని తమకు సహాయంగా పిలుచుకున్నారు. తలా ఓ చెయ్యి వేసి బస్సును నెట్టడం ప్రారంభించారు. ఒక్కటై బస్సును బలంగా తొయ్యడంతో అది ముందుకు కదిలింది. అలా అందరూ కలిసి రైల్వే ట్రాక్ పై ఆగిన బస్సును పట్టాలు దాటించి సురక్షితంగా రోడ్డుకు ఒక పక్కన నిలిపారు. అయితే బస్సు నిలిచిపోయిన సమయంలో ఎటువంటి రైలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లైందని డ్రైవరుతో పాటు స్థానికులు అంటున్నారు. పెను ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# జగన్ హయాంలో తిరుమల భ్రష్టు

**కల్తీ నెయ్యి వ్యవహారాలు బయటపడుతున్నాయి**

**విలేకర్లతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**అమరావతి, డిసెంబర్24 (నినాదం):** జగన్ ప్రభుత్వ హయాంలో తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో అనేక అవినీతి కార్యక్రమాలు జరిగాయని.. అన్ని ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు. బుధవారం అమరావతిలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో వినియోగించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో సైతం సంచలన విషయాలు బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులనే కాకుండా.. దేశవిదేశాల నుంచి వచ్చే భక్తులను కూడా అనేక ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. అంతేకాదు.. తిరుమల వచ్చే భక్తులకు సౌకర్యాల కల్పించే విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిం దంటూ మండిపడ్డారు. టీటీడీ చైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి ఉన్న సమయంలో అనేక అక్రమాలు జరిగాయని ఆరోపించారు. నేడు ఆయన నేడు బయటకు వచ్చి ఎటువంటి అక్రమాలు జరగలేదని చెప్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత ప్రభుత్వ పాలనలో అన్నప్రసాదంలో కానీ, వసతి విషయంలో కానీ అక్రమాలన్నీటిని బయటకు తీస్తున్నామని మంత్రి జనార్దన్ రెడ్డి వివరించారు. డిసెంబర్ 30వ తేదీన వైకుంఠ ఏకాదశి అని.. ఆ రోజు 90 శాతానికి పైగా సామన్య భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. అలాగే, లడ్డు ప్రసాదం తయారీకి వినియోగిస్తున్న నెయ్యిని కూడా అన్ని పరీక్షలు నిర్వహించి తరువాతే లడ్డు తయారీకి ఉపయోగిస్తున్నామని వివరించారు. ఇవన్నీ చూసి ఓర్వలేక.. పత్రికల ద్వారా తిరుమలపై అసత్య ప్రచారాలు చేయిస్తున్నారంటూ వైసీపీ నాయకులపై మండిపడ్డారు. దేవుడి మీద నమ్మకం లేని భూమన కరుణాకర్ రెడ్డికి టీటీడీ పదవిని కట్టబెట్టడమే గత ప్రభుత్వ తప్పు అని ప్రజలందరూ అనుకుంటున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని.. ఇది చూసి వైసీపీ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. ఇటీవల విశాఖపట్నం వేదికగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రాష్ట్రానికి కోట్లాది రూపాయల పెట్టుబడులుగా వచ్చాయన్నారు. దీంతో దేశం మొత్తం ఆంధ్రరాష్ట్ర పురోగతి చూస్తుందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

# హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి రుషికొండ ప్యాలెస్





**అన్ని విధాలుగా ఆలోచన చేస్తున్నాం**

**ప్యాలెస్ వినియోగంపై ఉపసంఘం చర్చ**

**అమరావతి, డిసెంబర్24 (నినాదం):** విశాఖ రుషికొండ ప్యాలస్‌పై మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగిందని... హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కానీ కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో సవాల్‌గా మారిందన్నారు. ఎల్లుండి మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు. రుషికొండ నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందన్నారు. రుషికొండ చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవసరాల కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్పియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రుషికొండపై ఇప్పుడు తలబద్దలు కొట్టుకోడానికి ఆనాటి ప్రభుత్వమే కారణమని ఏపీ టూరిజం శాఖా మంత్రి కందుల దుర్గేష్ విమర్శించారు. ఆదాయం వచ్చే భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వయబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. -ూగా.. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీఏ సీఈఓ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు పాల్గొనగా... మంత్రి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు.

# ఇండ్ల నాగేశ్వరమ్మకు జనసేనాని ఆత్మీయ పలకరింపు



**ఇప్పటం, (నినాదం):** గతంలో ఇచ్చిన మాట మేరకు రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ గుంటూరు జిల్లాలోని, తాడేపల్లి మండలంలో ఉన్న ఇప్పటంలో పర్యటించారు. జన సైనికుల జయజయధ్వానాలు, అభిమానుల నినాదాల మధ్య ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి చేరుకున్నారు. జనసేనానికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. వృద్ధురాలైన నాగేశ్వరమ్మను సొంత బిడ్డలాగా ఆత్మీయంగా పలకరించి అక్కున చేర్చుకున్నారు. నాగేశ్వరమ్మతో పాటు ఇప్పటంవాసులకు తాను అండగా ఉన్నాననే ధైర్యం ఇచ్చారు. డిప్యూటీ సీఎం స్వయంగా తమ వద్దకే వచ్చి మాట్లాడడంతో నివాసితులు భావోద్వేగానికి లోనయ్యారు. తమ భావాలను మాటల్లో వ్యక్తపరచలేకపోయారు. అయితే గత వైసీపీ పాలనలో రోడ్డు విస్తరణ పేరుతో జనసేన కార్యకర్తల ఇళ్లు, ప్రహరీలను తొలగించారు. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతో వారి ఇండ్లను కూల్చివేశారు. ఆ సమయంలో జనసేనాని పవన్ కళ్యాణ్ ఇప్పటంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. మళ్లీ వస్తానని ఇండ్ల నాగేశ్వరమ్మకు మాటిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం ఇప్పటం చేరుకుని వారిని పలకరించారు.

**" నాన్న నువ్వు ఐదు సార్లు సీఎం కావాలి.. నేను చూడాలి "**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో మాట్లాడుతూ.. నాన్న నువ్వు ఐదుసార్లు సీఎం కావాలి.. అది నేను చూడాలని నాగేశ్వరమ్మ కోరింది. ఆమె అభిమానంతో కోరిన కోరిక పట్ల డిప్యూటీ సీఎం చిన్న చిరు నవ్వుతో సమాధానం ఇచ్చారు. ఆమె మాటతో అక్కడున్న జనసైనికులు ఆనందానికి లోనయ్యారు.

**మనవడి చదువుకు ప్రతి నెలా ఐదు వేల రూపాయల సాయం**

నాగేశ్వరమ్మకు యాభై వేలు, దివ్యాంగుడైన ఆమె మనవడికి చికిత్స నిమిత్తం లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం ఆర్థిక సాయంగా అందజేశారు. అంతేకాకుండా మానవతా సాయంగా మనవడి చదువుకు తన జీతం నుంచి ప్రతి నెలా ఐదు వేల రూపాయలను అందజేస్తానని పవన్ కళ్యాణ్ మాటిచ్చారు.

# భావోద్వేగానికి గురైన మంత్రి సంధ్యారాణి



**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రెస్‌మీట్‌లో తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. తన కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకుడిపై గత కొంతకాలంగా జరుగుతున్న అసత్య ప్రచారాలను గుర్తు చేసుకుంటూ ఆమె కంటతడి పెట్టారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే ప్రత్యర్థులు ఇలాంటి నీచమైన ఆరోపణలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు. ఒక మహిళా మంత్రిగా ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్న తన ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా కొందరు కుట్రలు పన్నారని వాపోయారు. వాస్తవాలను తెలుసుకోకుండానే నిరాధారమైన ఆరోపణలు చేయడం తనను ఎంతో కలిచివేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**నెల రోజులుగా క్షోభ**

గత నెల రోజులుగా తన కుటుంబం తీవ్రమైన మానసిక క్షోభను అనుభవిస్తోందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. తన కుమారుడు, పీఏ సతీష్‌పై వచ్చిన లైంగిక వేధింపుల ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదన్నారు. అవన్నీ సృష్టించినవేనని ఆమె స్పష్టం చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఒక తల్లిగా తనను, ఒక యువకుడిగా తన కుమారుడి భవిష్యత్తును అప్రతిష్టపాలు చేసేందుకు ప్రయత్నించడం అత్యంత దారుణమని ఆమె విమర్శించారు. సామాజిక మాధ్యమాల్లో కూడా కావాలని తప్పుడు కథనాలను ప్రచారం చేస్తూ వేధించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు తమ కుటుంబాన్ని మానసికంగా కుంగదీశాయని మంత్రి వివరించారు.

**చట్టపరమైన చర్యలు ఉంటాయి**

అయితే ఈ కేసులో పోలీసుల దర్యాప్తులో అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయన్నారు. కుట్రపూరితంగా ఫేక్ స్క్రీన్ షాట్లు సృష్టించి తప్పుడు ఆరోపణలు చేసిన వారిని ఇప్పటికే గుర్తించారని సంధ్యారాణి తెలిపారు. వాస్తవాలు నిరూపణ కావడంతో తనపై బురదజల్లిన వారందరిపై త్వరలోనే కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆమె హెచ్చరించారు. తప్పుడు ఫిర్యాదులు చేసిన మహిళతో పాటు, దాని వెనుక ఉన్న సూత్రధారులను వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమని, కానీ వ్యక్తిగత జీవితాలను రోడ్డున పడేసేలా ప్రవర్తిస్తే సహించేది లేదని ఆమె ఘాటుగా సమాధానమిచ్చారు.

# ఏపీ ప్రజలకు భారీ గుడ్‌న్యూస్..

**గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్లు..**

**ప్రారంభానికి డేట్ ఫిక్స్**




**అమరావతి, (నినాదం):** ఏపీ ప్రభుత్వం సంక్రాంతికి అనేక కొత్త కార్యక్రమాలను ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. అలాగే ఇప్పటికే ప్రారంభించిన పథకాలను మరింతగా విస్తరించే దిశగా అడుగులు వేస్తోంది. సంక్రాంతి అంటేనే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు పెద్ద పండుగ లాంటిది. ఇతర ప్రాంతాల్లో ఉన్నవారు కూడా తమ సొంతూళ్లకు చేరుకుని కుటుంబసభ్యులు, స్నేహితులతో కలిసి ఉత్సాహంగా పండుగ జరుపుకుంటారు. దీంతో ప్రభుత్వం కొత్త కార్యక్రమాల అమలుకు సంక్రాంతి పండుగను ఎంచుకుంటోంది. మరికొద్దిరోజుల్లో పండుగ వస్తున్న క్రమంలో మరో కీలక పథకాన్ని మరింత విస్తరించేందుకు సిద్ధమంది. అదే అన్న క్యాంటీన్ల పథకం.

**కొత్తగా 70 క్యాంటీన్లు**

సంక్రాంతికి గ్రామీణ ప్రాంతాల్లో కొత్తగా 70 అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 13 నుంచి 15 మధ్య వీటిని అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటికే నిర్మాణ పనులు జరుగుతోండగా.. ఆలోపు అన్నీ పూర్తి కానున్నాయి. సంక్రాంతికి ఈ కొత్త అన్న క్యాంటీన్లు అన్నీ అందుబాటులోకి రానున్నాయి. గ్రామీణ ప్రజలకు ప్రయోజనం చేకూర్చేందుకు మండల, నియోజకవర్గ కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేయనుంది. ఇప్పటివరకు పట్టణ ప్రాంతాల్లోనే అన్న క్యాంటీన్లు నడుస్తుండగా.. గ్రామీణ ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకు రావాలనే ఉద్దేశంతో వీటిని నెలకొల్పుతున్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో గ్రామీణ ప్రజలకు కూడా రూ.5కే రుచిక రమైన భోజనం అందుబాటులోకి రానుంది.


**మూడు పూటలా రుచికరమైన భోజనం**

అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే టిఫిన్, లంచ్, డిన్నర్ సౌకర్యం కల్పిస్తోంది. ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 205 అన్న క్యాంటీన్లు ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. ఇప్పటివరకు వీటి ద్వారా దాదాపు 7.20 కోట్ల మందికిపైగా భోజనం చేశారు. ఉదయం, రాత్రి కంటే మధ్యాహ్న భోజనం ఎక్కువమంది తింటున్నారు. ప్రధాన సిటీలైన విజయవాడ, గుంటూరు, విశాఖపట్నంలోని క్యాంటీన్లలో ప్రజల రద్దీ ఎక్కువగా ఉంటుంది. పనుల కోసం సిటీలకు ఎక్కువమంది ప్రజలు వస్తుంటారు. రోజువారీ కూలీలు ఉపాధి కోసం సిటీలకు ప్రయాణం చేస్తూ ఉంటారు. దీని వల్ల ఇక్కడి క్యాంటీన్లలో రద్దీ ఎక్కువగా ఉంటుందని చెప్పవచ్చు.

# సేవ్ ఆరావళి కోసం ఉద్యమించాలి !

ఇప్పటికే ప్రకృతి విధ్వంసం యధేచ్ఛగా సాగుతోంది. దేశంలో ప్రకృతిని రక్షించాలన్న బాధ్యత ప్రభుత్వాలకు లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్నట్లుగా ప్రజలు కూడా ఈ విధ్వంసంలో పాలుపంచుకుంటున్నారు. గ్రామాల్లో చెరువులు, కుంటలు, చిన్నచిన్న గుట్టలు మాయం అవుతున్నాయి. ఇసుకను తోడేస్తున్నారు. అడవులను ధ్వంసం చేస్తున్నారు. దీని ప్రభావంతో వాతావరణ మార్పులు తీవ్రంగా చోటుచేసుకుంటున్నాయి. దీనికతోడు విపరీతమైన ప్లాస్టిక్ ఎక్కడ పడితే అక్కడ గుట్టలుగా పేరుకుపోతోంది.చెరువులు, నదులు, సముద్రాలు కలుషితం అవుతున్నా ప్రభుత్వాల్లో చీమకుట్టినట్లుగా కూడా లేదు. దీంతో పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. దీనికి తోడు ప్రకృతి విధ్వంసం ఆపాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూడడమే గాకుండా ప్రృకృతిని విధ్వంసం చేస్తున్నాయి. ఆంధ్రాలో సముద్రతీరంలో ఉన్న మడ అడువులను ధ్వసం చేశార. అలాగే రుషికొండను ధ్వంసం చేసి జగన్ విలాసవంతమైన భవనాలు కట్టుకున్నాడు. కొల్లేరు సరస్సు పూర్తిగా ధ్వంసం అయ్యింది. హైదరాబాద్ లో హుస్సేన్ సాగర్ కాలుష్య కాసారంగా మారింది. ఇవన్నీ కొన్ని మాత్రమే. ఎందరో ఆందోళనలు చేసినా, చిప్కో లాంటి ఉద్యమాలు వచ్చినా కదలిక రాకపోవడం దారుణం కాక మరోటి కాదు. కేరళ విలయం చూసిన తరవాత కూడా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. ఉత్తరాఖండ్ విలయం చూసినా కొండలను విధ్వంసం చేయడం ఆపడం లేదు. తాజాగా ప్రకృతి నిర్మించిన రక్షణ కవచం ఆరావళి పర్వత శ్రేణులను కూడా విధ్వంసం చేసే కార్యక్రమం మొదలు కావడం ఈ దేశం చేసుకున్న దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. అటవీ, జల, ఖనిజ ఇతర సహజ వనరులను అందిస్తూ.. నాలుగు రాష్ట్రాల సామాజిక, ఆర్థిక ప్రగతికి దోహద పడుతున్న ఆరావళిలోని 90 శాతం ప్రాంతాలకు మైనింగ్, రియల్ ఎస్టేట్ ముప్పు పొంచి వుంది. దేశ రాజధాని ఢిల్లీతోపాటు హర్యానా, రాజస్థాన్, గుజరాత్ వరకూ దాదాపు 700 కిలోమీటర్ల మేర విస్తరించివున్న ఈ పర్వత శ్రేణి థార్ ఎడారి నుంచి వచ్చే ఇసుక, ధూళిని అడ్డుకోవడంలో కీలకమైనవని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక స్పష్టం చేస్తోంది. యూరోపియన్ దేశాల్లో ప్రకృతిని రక్షించేందుకు పాటుపడుతుంటే, మనం మాత్రం విధ్వంస రచన చేస్తున్నాం. మైనింగ్, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు దోచిపెట్టేందుకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లుగా వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి.. వందల కోట్ల సంవత్సరాల క్రితం ఆవిర్భవించిన ప్రపంచంలోనే అతి పురాతన మడత పర్వత శ్రేణుల్లో ఒకటైన ఆరావళిని విధ్వంసం చేసుకోవ డమంటే మనదేశాన్ని మనం నాశనం చేసుకోవడమే. కూర్చున్న కొమ్మను నరుక్కోవడమే అవుతుంది. ఇక్కడ ఖనిజాల కోసం పర్వత శ్రేణులను ధ్వంసం చేసే యత్నాలు అడ్డుకోవాల్సిందే. ఇక్కడ తవ్వకాలకు ఆమోదం తెలపడం అంటే పర్యావరణానికి, జీవ కారుణ్యానికే కాదు.. మానవ మనుగడకే ప్రమాదకరంగా భావించాలి. సామాజిక మాధ్యమ వేదికల్లో ఉత్త

సంపాదకీయం



రాదిన ప్రారంభమైన 'సేవ్ ఆరావళి క్యాంపెయిన్' రోజురోజు కూ దేశవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఉత్తర భారతానికి పచ్చని పరుపులా ఉన్న ఆరావళిని కాపాడాలన్న హ్యాష్ ట్యాగ్‌లతో విద్యావంతులు, మేధావులు, పర్యావరణ వేత్తలు, నిపుణులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు. అక్రమ మైనింగ్‌ను ఎలా చట్టబద్ధం చేస్తారని కేంద్రాన్ని నిలదీస్తున్నారు. పీపుల్ ఫర్ ఆరావళీస్' సంస్థ ఇచ్చిన నివేదిక ప్రకారం అనూహ్యంగా పెరిగిన పట్టణీకరణ, ఖనిజాన్వేషణలతో అడవుల్లో ముమ్మరంగా సాగుతున్న తవ్వకాలు, నివాస ప్రాంతాల విస్తరణ వల్ల హర్యానా, రాజస్థాన్‌లోని ఛార్ఖీ దాద్రి, భివాని జిల్లాల్లో పర్వతాలు ధ్వంసమై జీవవైవిధ్యం నాశనమైంది. ఒక్క రాజస్థాన్‌లోనే దాదాపు 25శాతం కొండలు హరించుకు పోయాయని 2018లోనే సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికార సంఘం తేల్చిచెప్పింది. 25 వేలకుపైగా ఎకరాల్లో కొండలు కనుమరుగయ్యాయి. 2011`17 మధ్యలో ఆరావళి శ్రేణుల నుంచి 9.80 లక్షల టన్నుల ఖనిజ వనరులను అక్రమంగా తరలించారనేది కాగ్ నివేదిక తెలిపింది. మైనింగ్, రియల్ ఎస్టేట్ అక్రమాలపై నాలుగు వేలకు పైగా కేసులు న్యాయస్థానాల్లో మూలుగున్నాయి. హర్యానాలోని ఫరీదాబాద్ పరిసర ప్రాంతాల్లో ఖనిజ తవ్వకాలను 2002లోనూ, నాలుగు రాష్టాల్లో తవ్వకాలను 2009లోనూ నిషేధిస్తూ సుప్రీం కోర్టు తీర్పులిచ్చినా అమలు చేసే బాధ్యతల నుంచి ప్రభుత్వాలు తప్పుకున్నాయి.

పర్వతాల స్వరూ పం మార్చకూడదన్న సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు చుట్టూ మైనింగ్ జరుగుతుంటే ఎలా అమలవు తాయన్న ఆలోచన చేయడం లేదు. ఢిల్లీ నుంచి థార్ వరకూ ఎడారిగా మారుతుందని, భూగర్భ జలాలు అడుగంటతాయని, వాయు కాలుష్యంతో ఢిల్లీసహా ఆయా రాష్ట్రాల నుంచి వలస పోవా ల్సిన దుస్థితి ఏర్పడుతుందంటున్న పర్యావరణవేత్తల హెచ్చరికలు పాలకుల చెవికెక్కడం లేదు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న 'ఆరావళి గ్రీన్‌వాల్ ప్రాజెక్టు'ను ప్రారంభిం చిన ప్రధాని ఢల్లీ నుంచి గుజరాత్ వరకూ అడవులు పెంచడమే లక్ష్యమన్నారు. వేలాది ఏళ్ళుగా పర్యావరణానికి పెట్టని కోటగా ఉన్న ఆరావళిని కాపాడుకోవడం, భవిష్యత్ తరాలకు భద్రంగా అప్పగించడం, 'సేవ్ ఆరావళి'కి మద్దతు పలకడం మనందరి బాధ్యత. మన రాష్ట్రంలోనూ లేట రైట్, బాక్సైట్ తదితర విలువైన ఖనిజాలను తవ్వి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు అత్యుత్సాహం చూపే పర్యావరణ వినాశక చర్యలకు అడ్డుకట్ట పడాలి. పర్యావరణ విధ్వంసం చేసే ఎలాంటి చర్యలనైనా ప్రజలు ప్రతిఘటించాలి. మనకెందుకులే అనుకుంటే రేపటి మనతరం అంతం కావడం ఖాయం.

# ఆరావళి పర్వత విధ్వంసాన్ని అడ్డుకోవాలి

## - దేశ పర్యావరణానికి విఘాతం కలిగించరాదు
## - కేంద్రం తీరుపై మండిపడ్డ బివి రాఘవులు

**హైదరాబాద్, (నినాదం):**




ఢిల్లీకి సమీపంలోని అరావళి పర్వత శ్రేణుల్లో కార్పొరేట్ల హిల్ హౌస్‌లు పెరిగిపోతున్నాయని, పర్యావరణానికి, నీటి వనరులకు ఇది తీవ్ర నష్టమని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది పరా□`యవారణ విధ్వంసానికి పరాకాష్ట అన్నారు. హైదరాబాద్‌లోని ఎంబి భవన్‌లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, జ్యోతితో కలిసి విలేకరుల సమావేశంలో రాఘవులు మాట్లాడారు. ఆరావళి విధ్వంసాన్ని అడ్డుకోకపోతే దేశానికి తీవ్ర ముప్పు తప్పదన్నారు. ప్రకృతిని విధ్వంసం చేసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం ఆధీనంలో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు డిస్కంలను ప్రయివేటు పరం చేసేందుకే మోడీ ప్రభుత్వం విద్యుత్ సవరణ చట్టం తీసుకొచ్చిందన్నారు. తాజాగా ముగిసిన పార్లమెంట్ సమావేశాల్లో దేశానికే అత్యంత ప్రమాదకరమైన నాలుగు చట్టాలకు కేంద్రం ఆమోద ముద్ర వేసుకుందని, వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని హెచ్చరించారు. వాటికి వ్యతిరేకంగా కలిసొచ్చే శక్తులన్నింటిని, పార్టీలను కలుపుకుని దేశవ్యాప్త పోరాటాలను నిర్వహించబోతున్నామని తెలిపారు. కార్పొరేట్లకు అధిక లాభాలు గడిరచేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. ఇప్పటివరకూ విద్యుత్ పంపిణీ వ్యవస్థ 99 శాతం ప్రభుత్వ ఆధీనంలో నడిచేదని, దాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టేందుకే మోడీ సర్కారు విద్యుత్ సవరణ చట్టాన్ని చేసిందని విమర్శించారు. ఈ చట్టం వల్ల క్రాస్ సబ్సిడీ ఎగిరిపోతుందని, రైతులు, పేదలు ఉచిత విద్యుత్ సౌకర్యాన్ని కోల్పోతారని వివరించారు. అదాని, అంబాని, గోద్రెజ్, సుజాన్, వంటి విద్యుత్ ఉత్పత్తి సంస్థలు ఎప్పటి నుంచో పంపిణీ వ్యవస్థను తమకివ్వాలని ఒత్తిడి తేవడంతోనే మోడీ సర్కారు ఈ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. తెలంగాణలో మూడో డిస్కమ్ ఏర్పాటును రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించడాన్ని తప్పుబట్టారు. 'విబి జి ఆర్ఎఎంజి' చట్టం రాష్ట్రాలకు పెనుభారంగా మారబో తోందని, ఆర్థిక ఇబ్బందులతో రాష్ట్రాలు 40 శాతం నిధులను ఖర్చుచేయకపోతే కేంద్రం ఇచ్చే 60 శాతం నిధులను ఆపేస్తుందని తెలిపారు. దేశంలోనే ఎక్కువ పనిదినాలను వాడుకుంటున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోబోతున్నాయని నొక్కి చెప్పారు. 'సబ్‌కా బీమా సబ్‌కా రక్ష కాదు సబ్‌కీ బీమా కరోడ్‌పతికా రక్ష' అనే ఇన్సూరెన్స్ చట్టంలో మార్పులున్నాయని, విదేశీ సంస్థలకు ఇన్సూరెన్స్ రంగంలో వంద శాతం పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని మోడీ సర్కారు కల్పించిందని విమర్శించారు. శాంతి పేరుతో తీసుకొస్తున్న న్యూక్లియర్ లయబులిటీ బిల్లు విదేశీ సంస్థలు కంపెనీలు స్థాపించే అవకాశాన్ని కలిస్తుందని, ప్రమాదాలు జరిగితే కంపెనీల బాధ్యత కాదని ఆ చట్టంలో పేర్కొనడం దేశానికే ప్రమాదకరమని హెచ్చరించారు. నిజమైన దేశభక్తులు ఎన్‌డిఎ, దాని మిత్రపక్షాలు కాదని, దేశ రక్షణ కోసం కొట్లాడుతున్న కమ్యూనిస్టులు, లౌకికశక్తులు, ప్రజలు నిజమైన దేశభక్తులని స్పష్టం చేశారు. బిజెపి చేతుల్లో ఇసి పావుగా మారిందన్నారు.

# మేడారం మహాజాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు

- గద్దెలపై కొలువుదీరిన పగిడిద్దరాజు, గోవిందరాజులు
- సంప్రదాయ గిరిజన పద్ధతిలో పూజల నిర్వహణ
- కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క, అధికారులు


**ములుగు:** మేడారం మహాజాతర కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో గద్దెలపై పగిడిద్దరాజు, గోవిందరాజులు కొలువుదీరారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం గోవిందరాజును బుధవారం ఉదయం 6 గంటలకు, పగిడిద్దరాజును 9.45 గంటలకు పూజారులు ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, జాతర కార్యనిర్వహణాధికారి వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను గద్దెల ప్రాంగణంలోకి రానివ్వకుండా భద్రత ఏర్పాట్లు చేపట్టారు. సమ్మక్క సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు పూజారులు కుటుంబాల తోపాటు హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. మేడారం జాతర వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జరుగనుంది.

దీనికి తెలంగాణతోపాటు చుట్టుపక్కల ఉండే రాష్ట్రాలనుంచి కోటి మందికిపైగా భక్తులు తరలి వస్తారని అంచనా. ఈ సారిగా నూతనంగా నిర్మించిన గ్దదెలపై సమ్మక్క, సారలమ్మతోపాటు పగిడిద్దరాజు, గోవిందరాజులను కొలువుదీర్చుతున్నారు. జాతర ప్రాంగణాన్ని చారిత్రక కట్టడాల మాదిరిగా పటిష్ఠంగా ఉండే లా రాతితో పునర్నిర్మిస్తున్నారు. 46 పిల్లర్లతో 271 చదరపు మీటర్ల విస్తీర్ణంలో



ఈ ప్రాకారం ఉండనుంది. దాని మధ్య 40 అడుగుల వెడల్పుతో మూడు, 30 అడుగుల వెడల్పుతో ఐదు స్వాగత తోరణా లు ఏర్పాటు చేస్తున్నారు. గ్దదెల ప్రాంగణానికి ఎదుట 50 అడుగుల వెడల్పు ప్రధాన స్వాగత తోరణం ఉంటుంది. పగిడిద్దరాజు, గోవిందరాజు గ్దదెలను సమ్మక్క`సారలమ్మ గ్దదెలు ఉండే వరుసలోకి మార్చారు. ఈ ఏర్పాటు ద్వారా భక్తులంతా ఒక వరుసలో దర్శనానికి వెళ్లేందుకు వీలు కలుగనుంది. వృత్తాకారంలో ఉండే గ్దదెల చుట్టూ 8 స్తంభాలు ఉంటాయి. వాటి మధ్యలో డెకరేషన్ చేస్తారు.

# అజాత శత్రువు అటల్ జీ



రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్న గొప్ప నాయకుడు వాజ్ పెయి. ప్రజా సేవ కోసం బ్రహ్మచారిగా ఉండిపోయి... తన జీవితం మొత్తం దేశం కోసం అంకితం చేశారు. రెండు సీట్ల పార్టీని దేశ రాజకీయ చరిత్రలోనే అధికార పార్టీగా మలచిన అపర చాణుక్యుడు. పార్లమెంట్ సాక్షిగా నెహ్రూలాంటి నేతల్ని సైతం గడగడలాడించారు. హీటెక్కించే ప్రసంగాలు చేయడంలోనే కాదు.. హాస్యం పండించడంలోనూ ఆయనకు ఆయనే సాటి. ప్రసంగాల్లో... చట్ట సభల్లో మధ్యమధ్యలో కవిత్వాన్ని కలగలిపి అందరితో శెభాష్ అనిపించుకున్నారు. ఆయన వాగ్ధాటి ఎలాంటిదంటే.. భారత ప్రధానిగా ఉన్న నెహ్రూనే ఓ సందర్భంలో.. అటల్ జీ దేశానికి ప్రధాని అవుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీని, దాని మిత్రపార్టీలను ధీటుగా ఎదుర్కొని.. మిత్రపక్షాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అధికారం హస్తగతం చేసుకున్న నేత వాజ్‌పేయి. ప్రధానిగా పూర్తి పదవీకాలం పూర్తి చేసిన తొలి కాంగ్రెసేతర నేతగా వాజ్‌పేయి నిలిచారు. ఆర్ఎస్ఎస్, జనసంఘ్ నుంచి వచ్చినా... బీజేపీ లీడర్ గా ఎదిగినా.. అన్నివర్గాల ప్రజల మనసును గెలుచుకున్న వ్యక్తి అటల్ బీహారీ వాజ్ పేయి. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఎన్డీయే కూటమికి సెక్యూలర్ ఫేస్ ఇవ్వడానికి ఎంతగానో కృషిచేశారాయన. అటల్ బిహారీ వాజపేయి డిసెంబర్ 25 1924న గ్వాలియర్ లోని ఒక మధ్య తరగతి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు కృష్ణాదేవి, కృష్ణబిహారీ వాజపేయి. ఆయన తాత పండిట్ శ్యాం లాల్ వాజపేయి వారి పూర్వీకుల నివాస ప్రాంతమైన ఉత్తరప్రదేశ్ లోని బటేశ్వర్ నుండి గ్వాలియర్ లోని మోరీనాకు వలస వెళ్ళాడు. ఆయన తండ్రి కృష్ణబిహారీ వాజపేయి గ్వాలియర్ ప్రాంతంలో ఒక ఉపాధ్యాయుడు, కవి. వాజపేయి గ్వాలియర్ లోని సరస్వతి శిశు మందిర్ లో విద్యాభ్యాసం చేశాడు. గ్వాలియర్ విక్టోరియా కళాశాల (ప్రస్తుతం లక్ష్మీబాయి కళాశాల)లో చేరి హిందీ, ఆంగ్లము, సంస్కృతంలో అత్యంత ప్రతిభావంతునిగా పట్ట భద్రుడైనాడు. కాన్పూరు లోని దయానంద ఆంగ్లో వైదిక కళాశాలనుండి రాజనీతిశాస్త్రంలో ఎం.ఎ పట్టాను పొందాడు. ఎం.ఎ డిగ్రీని ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైనాడు. వాజపేయి గ్వాలియర్లో ఆర్య సమాజపు యువ విభాగమైన ఆర్య కుమార్ సభతో తన సామాజిక కార్యశీలతను ప్రారంభించి, 1944లో ఆ విభాగానికి ప్రధాన కార్యదర్శి అయ్యాడు. ఆయన 1939 లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్.)లో కూడా చేరాడు. బాబా ఆమ్టే ప్రభావంతో ఆయన 1940–44 లలో అధికార్ల శిక్షణా కేంద్రానికి హాజరైనాడు. ఆయన 1947 లో "పూర్తి స్థాయి సేవకుడు" అనగా ఆర్.ఎస్.ఎస్. ప్రచారక్ అయ్యాడు. ఆయన దేశ విభజన తర్వాత జరిగిన అల్లర్ల వల్ల న్యాయ శాస్త్ర విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపేశాడు. రాష్ట్రీయ స్వయంసేయక్ సంఘ్ విస్తారక్ గా ఉత్తరప్రదేశ్ వెళ్ళిన వాజపేయి, అక్కడ దీన్ దయాళ్ ఉపాధ్యాయ నడుపుతున్న "రాష్ట్రధర్మ" (హిందీ మాసపత్రిక), "పాంచజన్య" (హిందీ వారపత్రిక) పత్రికలలోను, స్వదేశ్", "వీర్ అర్జున్" వంటి దిన పత్రికలలోనూ పనిచేయటం ప్రారంభించాడు. వాజపేయి జీవితాంతం బ్రహ్మచారిగా జీవించాడు. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో, ఆయన తన అన్న ప్రేమ్‌తో కలిసి 23 రోజుల పాటు అరెస్టయిన సందర్భంలో వాజపేయికి తొలిసారిగా రాజకీయాలతో పరిచయ మేర్పడింది. 1951 లో క్రొత్తగా ఏర్పడిన భారతీయ జనసంఘ్ అనే హిందూ దక్షిణ పక్ష రాజకీయ పార్టీలో పనిచేయడానికి, దీన్ దయాళ్ ఉపాధ్యాయతో పాటు వాజపేయిని ఆర్.ఎస్.ఎస్ నియమించింది. ఇది ఆర్.ఎస్.ఎస్ తో కలిసి పనిచేస్తున్న రాజకీయ పార్టీ. ఆయన ఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న పార్టీ ఉత్తర విభాగానికి జాతీయ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించాడు. అనతి కాలంలోనే జనసంఘ్ నాయకుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ అనుయాయిగా, సహాయకునిగా మారాడు. 1957లో వాజపేయి బల్రామ్‌పూర్ నియోజకవర్గం నుండి లోక్‌సభకు ఎన్నికయ్యాడు. ఆయన వాగ్ధాటి మూలంగా, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఏదో ఒకరోజు వాజపేయి దేశ ప్రధాని అవుతాడని ఊహించాడు. ఆయనకు గల వాగ్ధాటి, సంస్థాగతమైన నైపుణ్యాల కారణంగా జనసంఘ్‌లో ముఖ్యనేతగా ఎదిగాడు. దీన్దయాళ్ ఉపాధ్యాయ మరణానంతరం జనసంఘ్ మొత్తం బాధ్యత, యువ వాజపేయిపై పడింది. 1968 లో జనసంఘ్ జాతీయ అధ్యక్షునిగా ఎదిగాడు. నానాజీ దేశ్‌ముఖ్, బాల్‌రాజ్ మధోక్, లాల్ కృష్ణ అద్వానీ లతో కలిసి జనసంఘ్‌ను జాతీయస్థాయి ప్రాముఖ్యతను సంతరించుకునే దిశగా నడిపించాడు. 1975, 1977ల మధ్య, భారత జాతీయ కాంగ్రెసు పార్టీకి చెందిన ప్రధాని, ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన ఎమర్జన్సీ కాలంలో అనేకమంది విపక్ష నాయకులతో పాటు అరెస్టు అయ్యాడు. 1977లో సంఘ సంస్కర్త జయప్రకాశ్ నారాయణ్, కాంగ్రెసు పార్టీకి వ్యతిరేకంగా సంఘటితమై పోరాడటానికి, అన్ని ప్రతిపక్ష రాజకీయ పార్టీలకు ఇచ్చిన పిలుపు మేరకు, వాజపేయి జనసంఘ్‌ను క్రొత్తగా ఏర్పడిన సంకీర్ణ కూటమి, జనతాపార్టీలో విలీనం చేశాడు. 1977 సార్వత్రిక ఎన్నికలలో జనతా పార్టీ విజయం తరువాత ఆయన మొరార్జీ దేశాయ్ మంత్రివర్గంలో విదేశీ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేశాడు. విదేశీ వ్యవహారాల మంత్రిగా ఆయన ఐక్యరాజ్య సమితి యొక్క సర్వప్రతినిధి సభలో హిందీలో ప్రసంగించిన మొట్టమొదటి వ్యక్తిగా నిలిచాడు. 1979లో జనతా ప్రభుత్వం కూలిపోయే నాటికి వాజపేయి, స్వతంత్రంగా గౌరవప్రథమైన రాజకీయవేత్తగా, అనుభవజ్ఞుడైన నాయకునిగా ఎదిగాడు. వాజపేయి, జనసంఘ్, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌ల నుండి వచ్చిన తన సహచరులను, ముఖ్యంగా దీర్ఘకాల స్నేహితులైన ఎల్.కె.అద్వానీ, భైరాన్ సింగ్ షెకావత్ లను కలుపుకొని 1980 లో భారతీయ జనతా పార్టీని ఏర్పరచి, మొట్టమొదటి అధ్యక్షునిగా పనిచేసాడు. జనతా ప్రభుత్వం తర్వాత వచ్చిన ఇందిరా కాంగ్రెసు ప్రభుత్వానికి బలమైన విమర్శకునిగా అవతరించాడు. 1995 నవంబరులో ముంబాయిలో జరిగిన బి.జె.పి సమావేశంలో బి.జె.పి అధ్యక్షుడైన లాల్ కృష్ణ అద్వానీ వాజపేయిని ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించాడు. 1996 మే నెలలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో బి.జె.పి విజయం సాధించింది. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించాడు. వాజపేయి ప్రభుత్వం యేర్పడిన నెలరోజులలోనే ప్రోక్రాన్ అణు పరీక్షలు జగిపారు. ఢిల్లీ–లాహోర్ బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభించారు. కార్గిల్ యుద్ధం, భారత్ పాకిస్తాన్ మధ్య మే – జూలై 1999 లో కాశ్మీర్ లోని కార్గిల్ జిల్లాలోను, మరికొన్ని సరిహద్దుల వద్దనూ జరిగింది. మూడవ దఫా పరిపాలనా కాలంలో అనేక దేశీయ ఆర్థిక, మౌలిక సంస్కరణలను చేపట్టాడు. వాటిలో ప్రైవేటు రంగాన్ని, విదేశీ పెట్టుబడులను ప్రోత్సహించాడు. నేషనల్ హైవే డెవలప్‌మెంటు ప్రాజెక్టు", "ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన" వాజపేయి అభిమాన ప్రాజెక్టులు చేపట్టాడు.2001 లో వాజపేయి ప్రభుత్వం, ప్రాథమిక, మాధ్యమిక విద్యాభివృద్ధి లక్ష్యంగా సర్వశిక్షా అభియాన్ అనే ప్రసిద్ధ కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2005 డిసెంబర్ నెలలో వాజపేయి క్రియాశీల రాజకీయాలనుండి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించి, "ఇకనుండి లాల్ కృష్ణ అద్వానీ, ప్రమోద్ మహాజన్‌లు భారతీయ జనతా పార్టీకి రామలక్ష్మణుల వంటివారు" అని ప్రకటించాడు. భారతదేశ రాజ్యసభలో అప్పటి ప్రధాని డా.మన్మోహన్ సింగ్ తన ప్రసంగంలో వాజపేయిని రాజకీయ భీష్మునిగా అభివర్ణించాడు. అటల్ బిహారీ వాజ్‌పేయిని ఆయన శత్రువులు కూడా విమర్శించరు. 'అజాత శత్రువు, సర్వప్రియుడు, సర్వమాన్య' లాంటి ఉపమానాలను ఆయన పేరుతో జోడిస్తారు. అనారోగ్య కారణాలతో అటల్ జీ 2018 ఆగష్టు 16న మృతి చెందారు. ఆటల్ జీ జన్మదినమైన డిసెంబర్ 25 ను భారత ప్రభుత్వం సుపరి పాలనా దినంగా ప్రకటించింది.

**రామకిష్టయ్య సంగనభట్ల, 9440595494**

# క్రీస్తు ఆరాధనే క్రిస్మస్ పండుగ

క్రిస్మస్ ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు ఎంతో వైభవంగా, ఆనందంతో జరుపుకునే గొప్ప పండుగ. ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న యేసుక్రీస్తు జన్మదినాన్ని జ్ఞాపకం చేసుకుంటూ ఈ పండుగ నిర్వహించ బడుతుంది. క్రిస్మస్ ప్రేమ, శాంతి, సమానత్వం అనే విలువలను నేర్పే అపూర్వమైన వేడుక.

**క్రిస్మస్ ఎలా ప్రారంభమైంది?**

క్రైస్తవ సంప్రదాయాల ప్రకారం, యేసు క్రీస్తు దేవుని కుమారుడు. మానవాళిని పాపాల నుండి రక్షించేందుకు ఆయన భూమిపై జన్మించారు. గర్భస్థులైన మేరీ (కన్య మరియ) బేత్లెహేం నగరంలోని గోశాలలో యేసును ప్రసవించారు. ఆ రాత్రి గగనంలో ప్రకాశించిన గొప్ప నక్షత్రం యేసు జన్మదినానికి గుర్తుగా చెప్పబడింది. యేసు జన్మించిన వెంటనే మేఘస్తులు, క్షత్రియులు, మేధావులు ఆయనను దర్శించి బహుమతులు సమర్పించారు. ఆ తరువాత యేసు సందేశాలను అనుసరించే వారు ఆయన జన్మదినాన్ని జ్ఞాపకం చేసుకునేందుకు క్రిస్మస్ పండుగను ప్రారంభించారు.

**క్రిస్మస్ సంప్రదాయాలు...**

క్రిస్మస్ పండుగ ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. అయితే ప్రతి దేశంలో ఈ పండుగను జరుపుకునే పద్ధతులు భిన్నంగా ఉంటాయి.

క్రిస్మస్ ట్రీ: క్రిస్మస్ ట్రీ ఈ పండుగకు ప్రతీక. ఎప్పటికీ పచ్చగా ఉండే ఈ చెట్టును జీవితానికి, ఆశకు సంకేతంగా భావిస్తారు. దీనిని రంగురంగుల లైట్లు, నక్షత్రాలు, పూలతో అలంకరించడం ఆనందదాయకమైన పద్ధతి.

సాంటా క్లాజ్: పిల్లలకు క్రిస్మస్ అంటే సాంటా క్లాజ్ గుర్తొస్తారు. సాన్ట్ నికోలస్ అనే దాతకు ప్రేరణగా ఏర్పడిన ఈ పాత్ర, పిల్లలకు బహుమతులు అందించడం ద్వారా వారిని ఆనందపరుస్తుంది. దాతృత్వం, ప్రేమ అనే భావాలను ఈ సంప్రదాయం నూరి పోస్తుంది.

క్రిస్మస్ కేరోల్స్: క్రిస్మస్ సందర్భంగా "కేరోల్స్" అనే పాటలు



పాడడం అనేది ఈ పండుగ ప్రత్యేకత. ఇవి దేవుని వైభవాన్ని, యేసు జీవితం అందించిన ఆశీర్వాదాలను గానంగా తెలియజేస్తాయి.

దాతృత్వం: క్రిస్మస్ పండగలో పేదలకు ఆహారం, దుస్తులు వంటి సహాయం చేయడం అనేది ప్రధానమైన సంప్రదాయం. సేవా కార్యక్రమాలు యేసు సందేశానికి నిదర్శనం.

కుటుంబ సమాగమం:
క్రిస్మస్ సందర్భంగా కుటుంబ సభ్యులు ఒకచోట చేరి భోజనం, బహుమతుల మార్పిడి ద్వారా తమ బంధాలను మరింత బలంగా చేస్తారు.

అలంకరణలు: ఇళ్లను, చర్చిలను నక్షత్రాలు, రంగురంగుల లైట్లు, బొమ్మలు వంటి వస్తువులతో అలంకరించడం పండగ వైభవాన్ని పెంచుతుంది. క్రిస్మస్ సందేశం... క్రిస్మస్ పండగ మనకు ప్రేమ, శాంతి, క్షమ వంటి విలువలను నేర్పుతుంది. యేసు క్రీస్తు జీవితం పరస్పర సహనం, సమానత్వం, సేవ అనే లక్షణాలను ప్రతిపాదిస్తుంది. మత భేదాలను దాటుకుని, ప్రతి ఒక్కరికీ స్నేహభావం కల్పించడమే ఈ పండుగ ఉద్దేశం.

# హెచ్-1 వీసా ఫీజుపై కోర్టులో సవాల్

## దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్




**వాషింగ్టన్:** హెచ్–1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్ల భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్టిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు. విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు.హెచ్`1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశం చేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్`1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు. చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు.హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## కలబందతో కాస్త భద్రంగానే ఉండాలి



### ఏమౌతుందో తెలిస్తే...

అలోవెరా.. దీనినే కలబంద అని పిలుస్తారు. సాధారణంగా కలబంద ను చర్మానికి సురక్షితమైనదిగా చెబుతారు. కానీ, కొంతమందికి అలోవెరా సైడ్ఎఫెక్ట్స్ కూడా ఉంటాయని మీకు తెలుసా.?ముఖానికి కలబందను పూయడం వల్ల మచ్చలు, పిగ్మెంటేషన్ వంటి అనేక చర్మ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. అంతేకాదు.. కలబందను ఆరోగ్యకరమైన తల చర్మం, జుట్టును నిర్వహించడానికి కూడా ఉపయోగిస్తారు. కానీ, కలబంద కూడా దుష్ప్రభావాలను కలిగిస్తుందని చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. కొంతమందిలో కలబందను ఉపయోగించడం వల్ల చర్మంపై పిగ్మెంటేషన్ ఎక్కువగా వస్తుంది. కొంతమందికి కలబంద వల్ల అలెర్జీ కలిగిస్తుంది. దీనివల్ల చర్మం ఎరుపు, దురద లేదా వాపు వస్తుంది. కలబందను పూయడం వల్ల కొంతమందిలో సూర్యరశ్మికి సున్నితత్వం పెరుగుతుంది. ఇది వడదెబ్బ లేదా టానింగ్‌కు దారితీస్తుంది. కలబంద చర్మాన్ని తేమగా చేస్తుంది. అందువల్ల, ఇది పొడి చర్మానికి మంచిది. కానీ కలబంద జెల్ జిడ్డుగల చర్మాన్ని మరింత జిడ్డుగా చేస్తుంది. ఇది మొటిమల సమస్యను పెంచుతుంది.

కలబంద జెల్ ని సరిగ్గా వాడటం వల్ల మీ ముఖానికి అద్భుతమైన మెరుపు వస్తుంది. దీని కోసం, కలబంద ముక్కను తీసుకుని అందులోని రబ్బరు పాలు విడిపోయే వరకు నీటిలో కాసేపు నానబెట్టండి. ఇప్పుడు, ఆ ఆకును నీటితో బాగా కడిగి, జెల్ తీసి, మీ ముఖం మీద 5 నుండి 7 నిమిషాలు మసాజ్ చేయండి. తరువాత, మీ ముఖాన్ని కడగాలి.

ఇకపోతే, కొందరు కలబందను ఆహారంలో భాగంగా కూడా తీసుకుంటారు. అలాంటివారు కూడా కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. కలబంద ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె కొట్టుకోవడం మందగిస్తుంది. దీని వల్ల శరీరంలో అలసట, బలహీనత వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. అలాగే, కొందరిలో కలబందను ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. విరేచనాలు, కడుపు నొప్పి వస్తుంది. కలబందలో బయోయాక్టీవ్ సమ్మేళనాలు ఉన్నాయి. ఇది కాలేయం నిర్విషీకరణ ప్రక్రియను అడ్డుకుంటుంది. కాబట్టి, కలబందను తీసుకునే వాళ్లు తప్పనిసరిగా వైద్యుల సలహా పాటించాల్సి ఉంటుంది.

## నల్లగా ఉంటాయ్.. కానీ, యమ పవర్‌ఫుల్..



మన వంటగదిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్న అనేక పదార్థాలు, దినుసులు ఉంటాయి.. అలాంటి వాటిలో.. కలోంజి (నల్ల జీలకర్ర లేదా నిగెల్లా గింజలు) ఒకటి.. కలోంజి శతాబ్దాలుగా ఆయుర్వేదంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఇది అసాధారణంగా అనిపించినప్పటికీ, దానిలో దాగి ఉన్న ఔషధ గుణాలు దీనిని సూపర్‌ఫుడ్‌గా చేస్తాయి. హెల్త్‌లైన్ ప్రకారం, ఈ నల్ల గింజలలోని బయోయాక్టివ్ సమ్మేళనాలు, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని అనేక తీవ్రమైన వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడతాయి.కలోంజి గింజల్లో లభించే సమ్మేళనాలు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. కొన్ని శాస్త్రీయ అధ్యయనాలు సాధారణ మందులకు స్పందించని బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా నల్ల గింజలు ప్రభావవంతంగా ఉన్నాయని చూపించాయి. హెల్త్‌లైన్ ప్రకారం, సరైన మొత్తంలో తీసుకుంటే.. రక్షణను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది.

## ఏడాది పొడవునా ఫిట్‌గా ఉండాలంటే తినకూడనివి...





2025కు వీడ్కోలు పలికేందుకు యావత్ ప్రపంచం సిద్ధమవుతోంది. మరికొన్ని రోజుల్లో ఈ సంవత్సరానికి వీడ్కోలుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రతి ఒక్కరూ ఉత్సహంగా ఉన్నారు.పతి ఒక్కరూ ఏడాది పొడవునా ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు. కానీ, నేటి బిజీ జీవితాల్లో మనల్ని మనం కాపాడుకోవడం చాలా కష్టంగా మారుతోంది. ముఖ్యంగా ఒత్తిడితో కూడిన జీవితాల్లో మనం మన ఆహారాన్ని నిర్లక్ష్యం చేస్తాము. అనారోగ్యకరమైన ఆహారాన్ని తినడం అలవాటుగా చేసుకుంటున్నాము. ఇది అనేక సమస్యలకు దారితీస్తుంది. అందువల్ల, ఈ రోజు మనం మీ ఆహారం నుండి ఎలాంటి ఫుడ్స్ తొలగించాలో, ఎలాంటి ఆహార పదార్థాలను చేర్చుకోవాలో తెలుసుకుందాం..ఇది మీరు ఏడాది పొడవునా ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

**ప్రాసెస్డ్ ఫుడ్ వ్యసనం:**



నేటి బిజీ లైఫ్ కారణంగా అందరి దగ్గర టైమ్ చాలా తక్కువగా ఉంది. దీంతో సమయాన్ని ఆదా చేయడానికి చాలా మంది ప్రాసెస్ చేసిన ఆహారాలకు ఎక్కువగా అలవాటు పడిపోతున్నారు. కానీ, ఇది ఒక పెద్ద తప్పు, ఎందుకంటే ఈ ఆహారాలలో ప్రిజర్వేటివ్‌లు, రసాయనాలు ఉంటాయి. ఇవి మీ ఆరోగ్యానికి నెమ్మదిగా హాని కలిగిస్తాయి. అందువల్ల, వచ్చే ఏడాది ఆరోగ్యంగా ఉండటానికి ప్రాసెస్ చేసిన ఆహారాలను నివారించాలని నిర?యించుకోండి. బదులుగా, మీరు సహజమైన ఆహారాన్ని తీసుకోండి. ఇది మీ శరీరాన్ని సంపూర్ణ ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యాధులను నివారిస్తుంది.

**ప్యాక్ చేసిన జ్యూస్:**




చాలా మంది ప్రతిరోజు ఉదయం మార్కెట్లో లభించే ప్యాక్ చేసిన జ్యూస్‌లను తాగుతారు. కానీ, ఈ ప్యాక్ చేసిన జ్యూస్‌లను ఎక్కువసేపు తాజాగా ఉంచడానికి, ఇతర కారణాల వల్ల కొన్ని ప్రిజర్వేటివ్‌లను కలుపుతారని మీకు తెలుసా..? ఇవి ఆరోగ్యానికి హానికరం. అందుకే ఈ నూతన సంవత్సరం నుండి వాటిని తీసుకోవడం మానేయాలి. బదులుగా మీ ఆహారంలో తాజా పండ్లు, డ్రైఫ్రూట్స్‌ని చేర్చుకోండి. ఇవి శరీరానికి సమృద్ధిగా పోషకాలను అందిస్తాయి. వ్యాధులను దూరంగా ఉంచుతాయి. నిమ్మకాయ నీరు, కొబ్బరి నీటిని ఎక్కువగా తీసుకోవచ్చు.

**బ్రెడ్, పాస్తా, బిస్కెట్లు:**



బ్రెడ్, పాస్తా, బిస్కెట్లు, ఇతర వాణిజ్యపరంగా లభించే వస్తువులలో ఎక్కువగా శుద్ధి చేసిన పిండి, ప్రాసెస్ చేసిన ధాన్యాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా హానికరం. అందువల్ల, వీటిని తీసుకోవడం వెంటనే మానేయండి. ఎందుకంటే అవి వివిధ జీర? సమస్యలకు దారితీస్తాయి. బదులుగా, మీరు మిల్లెట్, రాగులు, జొన్నలు,ఇతర తృణధాన్యాలతో తయారు చేసిన స్వచ్ఛమైన ఆహారాన్ని తీసుకోవచ్చు. ఇది అనేక అనారోగ్య సమస్యలను తగ్గించి, ఆరోగ్యకరమైన జీర?వ్యవస్థను కాపాడుతుంది.

**సాస్‌లు, డిప్స్:**



మార్కెట్లో లభించే బాటిల్ సాస్‌లు, డిప్‌ప్రై వంటి ఆహారాలు నోటికి రుచికరంగా ఉంటాయి. కానీ, అవి ఆరోగ్యానికి చాలా హానికరం. వాటిలో అధిక మొత్తంలో ఉప్పు, చక్కెర, ఆయిల్ వంటిది ఉంటుంది. ఇది ఆరోగ్యానికి హానికరం. బదులుగా, మీరు ఇంట్లో పుదీనా, టమోటా చట్నీ తయారు చేసి తినవచ్చు. ఇది రుచిని పెంచడమే కాకుండా మీ జీర?వ్యవస్థ, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

## ఆరోగ్య సిరి.. ఉసిరి

-తినే ముందు ఈ 6 విషయాలు గుర్తించుకోండి!



ప్రస్తుత రోజుల్లో ప్రజలు ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. తమ ఆహారంలో సీజనల్‌గా లభించే సహజ పదార్థాలు, పండ్లు, కూరగాయలను ఎక్కువగా తీసుకుంటున్నారు.అలాంటి సీజనల్ ఫ్రూట్ ఒకటి ఉసిరి. ఆమ్లాను ఆరోగ్యానికి సూపర్‌ఫుడ్‌గా పరిగణిస్తారు. అందుకే ఆరోగ్య నిపుణులు కూడా తరచూ ఉసిరిని ఆహారంలో చేర్చుకోవాలని చెబుతున్నారు. అయితే, ఉసిరి విషయంలో కొన్ని విషయాలను తప్పనిసరిగా గుర్తుంచుకోవడం ముఖ్యం. అప్పుడే మీరు అనుకున్న ఫలితాలను పొందగలరు. వాటి గురించి మరింత తెలుసుకుందాం.

**ఉసిరి ఎంత తినాలి?**
చాలా మంది ఎక్కువ ప్రయోజనాలను పొందడానికి రోజులో ఎక్కువ ఉసిరి తీసుకోవడం మంచిది అనుకుంటారు. కానీ, అది తప్పు. అలా చేస్తే ప్రయోజనం కంటే హాని ఎక్కువగా చేస్తుంది. రోజూ సగం లేదా ఒక చిన్న తాజా ఉసిరి కాయ తినడం సరిపోతుంది. మీరు ఉసిరి పొడి రూపంలో తీసుకుంటే, అర టీస్పూన్ సరిపోతుంది. ఎక్కువ మొత్తంలో తీసుకోవడం వల్ల కొంతమందిలో గుండెల్లో మంట లేదా గ్యాస్ వస్తుంది.

**ఉసిరి తినడానికి సరైన సమయం ఏది?**
భోజనంతో పాటు లేదా భోజనం తర్వాత ఉసిరి తినడానికి ఉత్తమ సమయం. ఇది శరీరం పోషకాలను బాగా గ్రహించడానికి సహాయపడుతుంది. చాలా మంది ఖాళీ కడుపుతో ఆమ్లా తినడం మంచిదని భావిస్తారు. కానీ, కొంతమందిలో ఇది ఆమ్లత్వం లేదా విరేచనాలకు కారణమవుతుంది. అందువల్ల, ఖాళీ కడుపుతో ఉసిరి తీసుకోవడం మానుకోండి.

**ప్రతిరోజూ ఉసిరి తీసుకోవడం అవసరమా?**
వారానికి 3 నుండి 4 సార్లు ఆమ్లా తినడం ఆరోగ్యానికి మంచిదని డైటీషియన్ అంటున్నారు.

**ఉసిరి కాయ తినడానికి సరైన మార్గం ఏమిటి?**
మీరు మీ ఆహారంలో ఉసిరిని అనేక విధాలుగా చేర్చుకోవచ్చు. తాజా ఆమ్లాను నమిలి తినొచ్చు. లేదంటే, తేలికగా ఉడికించుకోవచ్చు. కూరగాయలు లేదా చట్నీ తయారు చేసుకోవచ్చు. పొడి రూపంలో కూడా తీసుకోవచ్చు. లేదంటే, పలుచని ఉసిరి రసం కూడా చేసుకోవచ్చు.


**ఇనుము శోషణ కోసం ఉసిరి ఎలా తినాలి?**
ఉసిరి లోని విటమిన్ సి శరీరం ఇనుమును బాగా గ్రహించడంలో సహాయపడుతుంది. మీరు పప్పులు, పచ్చి కూరగాయలు, చిరు ధాన్యాలు తిన్న తర్వాత ఉసిరి తినవచ్చు.

**ఎవరు జాగ్రత్తగా ఉండాలి?**
అధిక ఆమ్లత్వం తీవ్రమైన కడుపు సమస్యలు ఉన్నవారు లేదా ఎక్కువ కాలంగా మందులు వాడుతున్న వారు ఉసిరి తీసుకునే ముందు ఖచ్చితంగా వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి.

## నినాదం మార్కెట్

## ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా..?

### ఈ జాగ్రత్తలు తీసుకోకపోతే మీకే నష్టం



బ్యాంకుల్లో డబ్బులు పొదుపు చేసుకునేందుకు చాలామంది ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తూ ఉంటారు. ఎఫ్‌డీ వల్ల మనం డబ్బులు పొదుపు చేసుకునే డబ్బులపై బ్యాంకులు వడ్డీ అందిస్తుంటాయి. అంతే కాకుండా మన డబ్బులను అవసరమైన సమయంలో ఎప్పుడైనా విత్ డ్రా చేసుకుని ఎఫ్‌డీ అకౌంట్ క్లోజ్ చేయవచ్చు. బ్యాంకులతో పాటు పోస్టాఫీసులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియర్ కంపెనీస్ (ఎన్ఎఫ్‌బీసీ)లలో కూడా ఎఫ్‌డీ చేసుకోవచ్చు. కొంతమంది ముందుచూపు లేకుండా ఎలా పడితే అలా చేస్తూ ఉంటారు. ఎఫ్‌డీ చేసేముందు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం వల్ల మీరు అధిక ఆదాయం కూడా పొందొచ్చు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఒకే ఎఫ్‌డీ చేయవద్దు**
మీ దగ్గర ఉన్న సొమ్మునంతా ఒకేసారి ఎఫ్‌డీ చేయవద్దు. పలు దఫాలుగా వేర్వేరు ఎఫ్‌డీలు చేయండి. ఒక ఎఫ్‌డీకి మరో ఎఫ్‌డీకి గ్యాప్ ఉండేలా చూసుకోండి. వేర్వేరు టెన్యూర్స్‌లో ఎఫ్‌డీలు చేయండి. ఒకే సారి కాకుండా టెన్యూర్స్ వేర్వేరుగా ఉండటం వల్ల మీ పెట్టుబడి ఎక్కువ కాలం ఉంటుంది. అలాగే వేర్వేరు సమయాల్లో మెచ్యూరిటీ అవ్వడం వల్ల మీకు కూడా అవసరమైన సమయాల్లో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ మీపై పెద్దగా ప్రభావం పడదు.

**వడ్డీని ఇలా చేయండి**
ఇక ఎఫ్‌డీ కాలవ్యవధి పూర్తయిన తర్వాత వచ్చే వడ్డీని ఖర్చు చేయకండి. ఆ డబ్బును ప్రిన్సిపల్ అమౌంట్‌తో కలిపి కొత్త ఎఫ్‌డీ వేయండి. దీని ద్వారా మీ నగదు కొన్నేళ్లల్లో మరింతగా పెరుగుతోంది. దీనినే కాంపౌడింగ్ అని పిలుస్తారు. ఇక ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సెక్షన్ 8సీ ప్రకారం ఇన్‌కమ్ ట్యాక్స్ మినహాయింపు ఉంటుంది. దీని వల్ల మీకు ట్యాక్స్ ఆదా అవుతుంది. అందుకే ఐదేళ్లు ఉండేలా చూసుకోండి.

**వేర్వేరు బ్యాంకుల్లో..**
ఒకే బ్యాంకులో కాకుండా వేర్వేరు బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయండి. ప్రతీ బ్యాంక్ డిపాజిట్‌పై మీకు రూ.5 లక్షల బీమా కవరేజ్ లభిస్తుంది. దీని వల్ల మీ డిపాజిట్లు సురక్షితంగా ఉంటాయి. ఎఫ్‌డీ వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్న బ్యాంకులను ఎంచుకోండి. స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువ వడ్డీ ఇస్తుంటేరీ దానినే ఎంచుకోండి

## దేశవ్యాప్తంగా బ్యాంకులకు కొత్త రూల్స్

### ఇక నుంచి మారనున్న పనివేళలు..! ఎప్పటినుంచంటే..?




బ్యాంకింగ్ రంగంలో 2025లో ఆర్బీఐ, కేంద్ర ప్రభుత్వం కలిసి అనేక మార్పులు తీసుకొచ్చింది. 2026లో కూడా బ్యాంకుల్లో కొత్త రూల్స్ రానున్నాయని చెప్పవచ్చు. బ్యాంకుల టైమింగ్స్, పనివేళలు మారే అవకాశం లేకపోలేదు. ప్రస్తుతం పబ్లిక్ హాలీడేస్, ఆదివారం, రెండో, నాలుగు శనివారాల్లో బ్యాంకులన్నీ మూతపడుతున్నాయి. అయితే సాఫ్ట్‌వేర్ రంగం తరహాలో బ్యాంకులు వారానికి ఐదు రోజులే పని చేసేలా మార్పులు తీసుకోవాలని, దీని వల్ల ఉద్యోగులపై ఒత్తిడి తగ్గుతుందని బ్యాంక్ యూనియన్ సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇందుకోసం ఆందోళనలు కూడా చేయగా.. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా వెళ్లింది. త్వరలోనే వారంలో ఐదు రోజులు మాత్రమే బ్యాంకులు పనిచేస్తాయనే కూడా గతంలో వినిపించాయి. ప్రస్తుతం కేంద్ర ఆర్థికశాఖ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దగ్గర ఈ ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. 5 రోజుల పనిదినాన్ని అమలు చేయడానికి ఆర్థికశాఖ, ఆర్బీఐ సుముఖంగా ఉన్నప్పటికి.. దానిని అమలు చేయడానికి ఇంకా నిర్దిష్ట కాలపరిమితి విధించుకోలేదు.ఏప్రిల్ 2026 నుంచి ప్రారంభం కానున్న కొత్త ఆర్థిక సంవత్సరంలో 5 రోజుల బ్యాంకింగ్ పనిదినాలను అమల్లోకి తెచ్చే అవకాశముంది. ఏప్రిల్ తర్వాత దీనిపై నిర?యం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## వెండి జోరు.. దెబ్బకు తారుమారైన లెక్కలు

### ఏడాదిలోనే ఎంత పెరిగిందంటే..?

ప్రస్తుతం అంతర్జాతీయంగా బంగారం, వెండి ధరలు భారీగా అందనంత ఎత్తుకి చేరుకుంటున్నాయి. తులం బంగారం ఏకంగా రూ.1.40 లక్షల మార్క్‌కు చేరుకుంది. గత మూడు రోజుల క్రితం రూ.1.34 లక్షల వద్ద కొనసాగిన గోల్డ్..ఇప్పుడు భారీగా పెరిగి లక్షా 40 వేల మార్క్‌కు చేరుకున్నాయి. గతంలో తులం బంగారం రూ.1.47 లక్షలకు చేరుకుని ఆల్ టైం రికార్డ్ నమోదు చేయగా.. త్వరలోనే ఆ రికార్డును అధిగమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదే స్థాయిలో పెంపు కొనసాగితే ఈ ఏడాదిలోనే లక్షన్నర మార్క్‌కు చేరుకునే అవకాశం లేకపోలేదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

ఇక బంగారానికి మించి వెండి ధరలు మరింతగా పెరుగుతున్నాయి. 20 రోజుల క్రితం రూ.2 లక్షలు పలికిన కిలో వెండి ఇప్పుడు రూ.2.45 లక్షలకు చేరుకుంది. త్వరలోనే రెండున్నర లక్షలకు చేరుకోనుంది. బుధవారం ఒక్కరోజే కేజీ వెండి ధర రూ.10 వేలు పెరిగింది. ఈ పెరుగుదలతో వెండి అరుదైన రికార్డు సృష్టించింది. ప్రపంచంలోనే అత్యంత విలువైన పెట్టుబడి అస్సెట్‌గా సిల్వర్ మారింది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం ప్రస్తుతం సిల్వర్ 4.04 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. మార్కెట్ క్యాపిటలైజేషన్ ప్రకారం చేస్తే గోల్డ్ తొలి స్థానంలో ఉండగా.. కంప్యూటర్ల తయారీ సంస్థ ఎన్‌విడియా రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు యాపిల్‌ను అధిగమించి సిల్వర్ మూడో స్థానానికి చేరుకుంది.



వారం రోజుల్లోనే వెండి ధరలు ఏకంగా 9 శాతం మేర పెరగ్గా.. ఈ ఏడాదిలో వెండిపై పెట్టుడులు పెట్టినవారికి 140 శాతం మేర రాబడి పొందగలిగారు. దీంతో వెండి ప్రపంచంలోనే అతి విలువైన ఇన్వెస్ట్‌మెంట్‌గా మారింది. యూఎస్ ఫెడ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉన్నట్లు వస్తున్న క్రమంలో పెట్టుబడిదారులు పసిడిని సురక్షితంగా భావిస్తూ వీటిపై ఇన్వెస్ట్ చేస్తున్నారు. దీంతో పసిడి ధరలు అమాంతం పెరుగుతున్నాయి. అలాగే ఈటీఎఫ్‌ల రూపంలో కూడా సిల్వర్‌పై పెట్టుబడుల ప్రవాహం కొనసాగడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతుంది. వెండిపై ఇన్వెస్టర్లు ఎక్కువ మక్కువ చూపిస్తుండటంతో రానున్న రోజుల్లో రికార్డ్ స్థాయిలో పెరిగే అవకాశముంది.

## బంగారం, వెండి కాదు.. ఇప్పుడు మార్కెట్‌లో దీనిదే హవా



సాధారణంగా మనం పెట్టుబడి అంటే బం గారం, వెండి గురించే ఆలోచిస్తాం. కానీ ఇప్పు డు ప్రపంచ మార్కెట్లో రాగి ధరలు అందరినీ ఆశ్చర్యపరు స్తున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా రాగి ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి.

అంతర్జాతీయ మార్కెట్లో ఒక టన్ను రాగి ధర 12,000 డాలర్లు దాటిపోయింది.ఈ ఏడాదిలో నే రాగి ధర 35 శాతం పెరిగింది. 2009 తర్వాత ఇంత భారీగా ధరలు పెరగడం ఇదే మొదటిసారి. అందుకే విశ్లేషకులు దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని పిలుస్తున్నారు. ఈ ధరల పెరుగుదల వెనుక ప్రధానంగా మూడు కారణాలు ఉన్నాయి..

**ధరలు పెరగడానికి ప్రధాన కారణాలు ఏమిటి?**
రాగికి ఒక్కసారిగా ఇంత డిమాండ్ పెరగడానికి పారిశ్రామిక భౌగోళిక రాజకీయ కారణాలు ఉన్నాయి..
టెక్నాలజీ, ఎనర్జీ డిమాండ్: ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, డేటా సెంటర్ల విస్తరణ, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులలో రాగి వినియోగం విపరీతంగా పెరిగింది.
అమెరికా సుంకాల భయం: అమెరికా భవిష్యత్తులో విధించబోయే సుంకాల భయంతో, కొనుగోలు దారులు ఇప్పుడే భారీగా రాగిని కొనుగోలు చేసి గిడ్డంగులలో నిల్వ చేస్తున్నారు.

**సరఫరాలో ఆటంకాలు:**
ఇండోనేషియాలోని ప్రధా న గనిలో ప్రమాదం, కాంగోలో గనుల్లో వరదలు, చిలీలో గని పేలుడు వంటి ఘటనల వల్ల ఉత్పత్తి తగ్గింది.
చైనా కోత: ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగ దారు అయిన చైనా 2026లో తన రాగి ఉత్పత్తిని 10 శాతం తగ్గించనున్నట్లు ప్రకటించడం మార్కెట్‌ను వేడెక్కించింది.
రాగిని కొత్త బంగారం అని ఎందుకు అంటున్నారు?
ఒకప్పుడు కేవలం వస్తువుల తయారీకే పరిమితమైన రాగి, ఇప్పుడు ఇన్వెస్టర్లకు భారీ లాభాలను తెచ్చిపెడుతోంది. డిమాండ్ ఎక్కువగా ఉండటం, సరఫరా తక్కువగా ఉండటంతో దీనిని కొత్త బంగారం లేదా కొత్త వెండి అని పిలుస్తున్నారు.

**2026లో ధరలు తగ్గుతాయా?**
ప్రముఖ ఆర్థిక సంస్థ గోల్డ్‌మన్ సాచ్స్ అంచనా ప్రకారం.. 2026 నాటికి ఈ ధరలు కొంచెం తగ్గే అవకాశం ఉంది. అప్పట్లో టన్ను ధర 10,000 డాలర్ల నుండి 11,000 డాలర్ల మధ్య ఉండవచ్చుని సమాచారం. అంటే ధరలు భారీగా పడిపోకపోయినా ప్రస్తుతం ఉన్నంత వేగంగా పెరగకపోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా సరఫరా పెరిగి, మార్కెట్ సమతుల్యత సాధించడం వల్ల ధరలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉంది. ప్రస్తుతం పారిశ్రామిక రంగంలో రాగి పాత్ర కీలకంగా మారడంతో, దీని ధరలు సాధారణ ప్రజల నుండి పారిశ్రామికవేత్తల వరకు అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాయి. భవిష్యత్తులో ఇది ఎంతవరకు స్థిరంగా ఉంటుందో చూడాలి.

## న్యూ ఇయర్ వేళ ఎస్బీఐ నుంచి దిమ్మతిరిగే న్యూస్

### అద్భుత ప్రయోజనాలతో కొత్త స్కీమ్




బ్యాంకింగ్ కస్టమర్లకు గుడ్‌న్యూస్. దేశంలోనే నెంబర్ వన్ ప్రభుత్వ రంగ బ్యాంకుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రజలకు న్యూ ఇయర్ సందర్భంగా అద్భుతమైన కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టింది.తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడి పొందగలిగే నూతన ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని లాంచ్ చేసింది.

**ఎస్బీఐ గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్**
గ్రీన్ రూపీ టర్మ్ డిపాజిట్ పేరుతో దీనిని ఎస్బీఐ ప్రారంభించింది. ఈ పథకంలో భారత్‌లో నివసించేవారితో పాటు ప్రవాస భారతీయులు, ఎన్ఆర్ఐలు పెట్టుబడి పెట్టవచ్చు. మూడు కాల పరిమితులతో మనం ఇన్వెస్ట్ చేయవచ్చు. 1,111, 1,777, 2,222 రోజుల కాలపరిమితులు ఎంచుకుని పెట్టుబడి పెట్టవచ్చు. ప్రస్తుతం ఎస్బీఐ బ్రాంచుకి వెళ్లి ఈ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టే అవకాశం ఉండగా.. త్వరలో యోనో యాప్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా కూడా ఇన్వెస్ట్ చేసే వెసులుబాటు రానుంది.

**వడ్డీ రేట్లు ఎంతంటే..?**
1,111 రోజుల టెన్యూర్ ఎంచుకున్నవారికి 6.65 శాతం, 1,777 కాలపరిమితితో 6.65 శాతం, 2,222 రోజుల కాలవ్యవధి ఎంచుకుంటే 6.40 శాతం వడ్డీ లభిస్తుంది. ఇక సీనియర్ సిటిజన్లు, ఎస్బీఐ ఉద్యోగులు, ఎన్ఆర్ఐ కస్టమర్లకు అధిక వడ్డీ ఆఫర్ చేస్తోంది.ఇక ఈ పథకం ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినవారికి లోన్, ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుంది.

## నేరాల నియంత్రనే లక్ష్యం : ఎస్పీ స్నేహ మెహ్రా




వికారాబాద్, డిసెంబర్ 24(నినాదం): జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా 2024, 2025 వార్షిక నేర నివేదిక బుధ వారం విడుదల చేశారు. వికా రాబాద్ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు పోలీస్ యం త్రాంగం కట్టుబడి ఉందని ఈ సందరరేగా ఆమె తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2024,2025 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నేర నివేదికను ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024తో పోల్చుకుంటే 2025 సంవత్సరంలో నేరాల సంఖ్య 3.31% పెరిగి 122 కేసులు ఎక్కువగా నమోదయ్యాయని తెలిపారు. జిల్లా లో స్థానిక సంస్థల ఎన్నికలు విజయవంతంగా జరిగాయన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో కీలక చర్యలు తీసుకుంటా మన్నారు. మహిళలపై జరుగుతగున్న అఘాయిత్యలపై ప్రత్యేక చర్యలు తీసుకొని నేరలను అదుపు చేస్తామని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రజలకు క్రిస్మస్, న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాములు నాయక్, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే. కార్పొరేటర్



అల్వాల్, డిసెంబర్ 24 (నినాదం): అల్వాల్ సర్కిల్ ఎంఈఎస్ కాలనీ రోడ్ నెంబర్1 ఫిలదేల్ఫియా ప్రార్థన మంది రం లో ముం దస్తు క్రిస్మస్ వేడుకలు అర విందకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ,అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ప్రేమ కరుణకు ప్రతిరూపము ఏసుక్రీస్తు అని కొనియాడారు. అందరి జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందరరేగా క్రైస్తవ సోదరులకు త్రాగునీటి బాటిల్లను అందజేశారు.ఈ సందరరేగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ దేవదానం బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, జేపీసీ వెంకన్న ,ఆనంద్ ,సాజిద్ క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డివిజన్ల విభజన అశాస్త్రీయం
## సరి చేయాలంటూ ఎమ్మెల్యే వినతి



అల్వాల్, డిసెంబర్ 24 ( నినాదం) జిహెచ్ఎంసి పున్నర్ విభజన ప్రక్రియ లో భాగంగా మల్కాజిగిరిలో డివిజన్ల విభజన సరిహద్దు ల మార్పు అశాస్త్రీయంగా ఉందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, డీలిమిటేషన్ వార్డుల పునర్విభజనపై ఇదివరకు అందజేసిన అభ్యంతరాల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా మల్కాజ్‌గిరి నియోజకవర్గ అభివ ృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కమిషనర్ ద ృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఏఓసి అదనపు రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణం,బాక్స్ డ్రైన్ల ఏర్పాటు, పార్కుల అభివ ృద్ధి,ఓపెన్ జిమ్‌ల ఏర్పాటు, నియోజకవర్గ పరిశుభ్రతను మరింత మెరుగుపర్చేందుకు పారిశుద్ధ్య కార్మికుల సంఖ్య పెంపు వంటి అంశాలపై వినతి పత్రాలు సమర్పించారు. ఈ విజ్ఞప్తులకు జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర?న్ సానుకూలంగా స్పందిస్తూ, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారుఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లు శ్రీ రవికిరణ్, శ్రీమతి అపూర్వ చౌహాన్, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, లక్ష్మణ్ యాదవ్, హేమంత్ పటేల్, మోసిన్, సంపత్ యాదవ్, గౌస్ ఇమ్రాన్, విజయ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పన
## ద్వారా ప్రజల జీవనప్రమాణాల పెంపు

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ పేట్ బషీరా బాద్ లోని వుడ్స్ ఎంక్లేవ్ నందు దాదాపు 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు ను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ డివి జన్ కార్పొరేటర్ తారాచం ద్రా రెడ్డి తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపు ద్వారానే అభివ ృద్ధి సాధ్యమని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతనంగా ఏర్పాటవుతున్న కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు క ృషి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో జీడిమెట్ల డివిజన్ తో పాటు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి క ృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వుడ్స్ ఎంక్లేవ్ ప్రెసిడెంట్ శివరామ క ృష?, జన రల్ సెక్రెటరీ తోట భిక్షపతి, ట్రెజరర్ నర్సింహా రెడ్డి, కమిటీ సభ్యులు ఉదయ్, శ్రీహరి రెడ్డి, సురేష్, రాజేందర్ రెడ్డి, పాండురంగ, మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, బిఆర్ఎస్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, కాలే గణేశ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం..
## ఆరోగ్య జవహర్ నగరే లక్ష్యం

**డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు**



జవహర్ నగర్, డిసెంబర్ 24 (నినాదం): సర్వేంద్రియానం నయనం ప్రధానమని జవహర్ నగర్ లోని పేద ప్రజల ఆరోగ్య రక్షణే తమ ప్రథమ కర్తవ్యం అని డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ పరిధిలోని నాచారం ఫైర్విక్టింగ్ కాలనీలో డాక్టర్ దేవదాసన్ ఆధ్వర్యంలో బుధవారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు కొనియాడ దగినవని జవహర్ నగర్ లో ముఖ్యంగా నాచారం ఫైర్ విక్టింగ్ కాలనీ చుట్టుపక్కల ప్రాంతాలు ప్రజలు నిరుపేదలని వారి ఆరోగ్య రక్షణకు పెద్దపీట వేస్తూ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఈ మెగా కంటి వైద్య శిబిరాన్ని ప్రజలందరూ ఉపయోగించుకొని ఆరోగ్య రక్షణకు పాటుపడాలని తెలిపారు. లయన్స్ క్లబ్ సేవా ద ృక్పథానికి మారుపేరని "సేవే ధర్మం... ప్రేమే గుణమని" ఆ సేవ చేయడంలోనే ఆనందం దాగి ఉందనే ప్రాథమిక సూత్రం ఆధారంగా లయన్స్ క్లబ్ సేవలు శ్లాఘనీయమన్నారు.అనంతరం ఈ వైద్య శిబిరంలో వైద్యులు, సిబ్బంది ప్రజలకు అవసరమైన చికిత్సలు సూచనలు అందించి తగు మెడిసిన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎస్ జవహర్ నగర్ యూత్ ప్రెసిడెంట్ మామిడిపల్లి పరమేష్ చారి, కాలనీ అధ్యక్షులు నాగేష్ రజక ,పోతగాని శ్రీనివాస్ గౌడ్, అవినాష్ రాథోడ్, యాదగిరి, రాంబాబు, సావిత్రి ,స్రవంతి, మీనా, నాచారం ఫైర్విక్టింగ్ కాలనీ ప్రజలు చుట్టుపక్కల కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్లతో.. ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి..!

**డంపింగ్ యార్డ్ ను ఎత్తివేసి.. పర్యావరణాన్ని కాపాడాలి.**

**కాలుష్యంతో పేదల జీవితాలు నాశనం అవుతూ.. సంపదంతా దావఖానాలకేనా?**

**తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోకుంటే... ప్రభుత్వ భరతం పట్టడం ఖాయమని హెచ్చరిక.**

**మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్**





జవహర్ నగర్, డిసెంబర్ 24 (నినాదం): పవర్ ప్లాంట్లతో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని... డంపింగ్ యార్డ్ ప్రాంతమంతా పూర్తిగా కలుషితం అయ్యిందని గొలుసు కట్టు చెరువులు రసాయన జలాలతో నిండిపోయి జంతువులు తాగలేని దుస్థితి నెలకొందని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించని కొని పేదల జీవితాలు కాపాడాలని లేకుంటే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం తప్పదని ఎంపీ ఈటల రాజేందర్ హెచ్చరించారు. జవహర్ నగర్ పురపాలక సంఘం పరిధిలోని డంపింగ్ యార్డ్ దుర్వాసనతో పరిసర ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని కోరుతూ డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసీ నాయకులు ఎంపీ ఈటల రాజేందర్ కు విన్నవించారు. వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ప్రాంతంలోని కార్మిక నగర్లో బుధవారం స్థానిక బిజెపి నాయకులు జేఏసీ కాలనీవాసులతో కలిసి పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందరరేగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ కాలుష్య కాసారంలో ప్రజలు బతుకు వెళ్లదీస్తుంటే దుఃఖం వేస్తుందని సామర్థ్యానికి మించి గ్రేటర్ హైదరాబాద్ నగరంలోని మొత్తం చెత్తను తీసుకువచ్చి ఇక్కడ వేసి ఎలాంటి ప్రమాణాలు పాటించకుండా పేదల ఆరోగ్యంతో ఆటలాడడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ ను ఎత్తివేసి పర్యావరణాన్ని కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వం రాంకీ యాజమాన్యంపై చర్యలు తీసుకొని గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అమలు చేయాలని లేని పక్షంలో డంపింగ్ యార్డ్ ను స్తంభింప చేస్తామని అన్నారు. భూగర్భ జలాలతో కలుషితమైన నీరును ప్రజలు నీరు తాగలేరని.... స్నానం చేయలేని దుస్థితి నెలకొందని అనేక రకాల రోగాలతో ప్రజలు ఇబ్బంది పడుతూ వారు సంపాదించే సంపదంత దావఖానాలకే సరిపోతుందని దుయ్యబట్టా రు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని జేఏసీ ప్రజలు చేస్తున్న ఉద్యమానికి బిజెపి పార్టీ ఎల్లప్పుడు మద్దతు తెలుపుతుందని అన్నారు. జవహర్ నగర్ లో ఎక్కువగా పేదలే నివసిస్తున్నారని వారి బాధలు వర్ణనాతీతమన్నారు. డంపింగ్ యార్డ్ వల్ల జవహర్ నగర్ తో పాటు చుట్టుపక్కల 12 కిలోమీటర్ల మేర డంపింగ్ కాలుష్యం వెదజల్లుతూ పరిసర ప్రాంతాలను కాలుష్య కాసారాలుగా మారుస్తుండడం శో షనీయ మన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డంపింగ్ సమస్యపై శాశ్వత పరిష్కారం చూపుతూ అందరికీ అనువైన అభిలాషీయమైన మార్గాలను వెతకాలన్నారు. ఈ డంపింగ్ సమస్య వల్ల జవహర్ నగరే జవహర్ నగర్ చుట్టుపక్కల ప్రాంతాలే కాకుండా పట్టణీకరణలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటుందన్నారు.డంపింగ్ యార్డ్ పై సుప్రీంకోర్టు న్యాయమూర్తి, ప్రధాని మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి జిహెచ్ఎంసికి లేఖలు రాస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డంపింగ్ యార్డ్ వ్యతిరేక చేసిన నాయకులు శంకర్ నారాయణ, సమ్మిరెడ్డి, పద్మాచారి, సంజీవరెడ్డి, బీజేపీ నాయకులు శ్రీనివాస్, విక్రం రెడ్డి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మహేందర్ యాదవ్, రంగుల శంకర్ ,జోగారావు ,కమల్, మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు, పుణ్యరాజు, వెంకన్న, శ్రీధర్, మహేశ్వరి గౌడ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నందనగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు




కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ నంద నగర్ లోని క ృష?వేణి టాలెంట్ స్కూల్లో కళాశాల యాజమాన్యం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యేసు ప్రభు జననం గురించి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క ృష?వేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్ తీగల శ్రీశాంత్ గౌడ్, ప్రిన్సిపల్ రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే గ్రామ అభివృద్ధి



మహేశ్వరం, డిసెంబర్ 24 (నినాదం):అందరి సహకారం తోనే గ్రామ అభివ ృద్ధి సాధ్యమని సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ నాయక్ అన్నారు. బుధవారం కల్వకుర్తి నియోజక వర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామం డిప్యూటీ సర్పంచ్ హిరాసింగ్ ఆధ్వర్యంలో వివిధ సమస్యలపై మురికి కాలువపై పరిశుభ్రత ఉంచుకోవడం మన బాధ్యత అని అక్కడున్న ప్రజలను కోరడం జరిగింది 1వ వార్డు నుండి 4వ వార్డు వరకు పలు సమస్యలపైను ప్రజల నుంచి తీసుకోవడం జరిగింది ఇట్టి సమస్యలను కొన్ని రోజుల్లో తీరుస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బుజ్జి చత్రువు యమునా చందన్ సుమన్ నాయక్ శారద రాజు బాబూలాల్ ధోలి బన్సిలాల్ రవి నాయక్ .తులసిరామ్ సుధీర్ గ్రామ పెద్దలు అభిమానులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, డిసెంబర్ 24 ( నినాదం ) :మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో కోటి డెబైలక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివ ృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివ ృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని చేస్తానని తెలిపారు. రాజీవ్ నగర్ కాలనీ చర్చి గల్లీ గడ్డమీద, కైలాసగిరి 30 ఫీట్ రోడ్ ట్రాన్స్ఫార్మర్ దగ్గర, హెచ్ బీ కాలనీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం, వార్డు కార్యాలయం వెనకాల, కృష్ణానగర్ రోడ్ నెంబర్ 5, కృష్ణానగర్ రోడ్ నెంబర్ 3, న్యూ నరసింహ నగర్ వాగ్దేవి స్కూల్ దగ్గర, ఓల్డ్ మీర్పేట్ రామకృష్ణ స్కూల్ ఎదురు గల్లీ, నరసింహనగర్ ఎనుముల మహేష్ గల్లీ,ఓల్డ్ మీర్పేట్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ మీర్పేట్ – హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉల్లెం బాలరాజు, మోర మల్లారెడ్డి, దేవిరాజ్, అంజయ్య గౌడ్, శివరాం ప్రసాద్, పంగ యాకుబ్, బాలనరసింహ, యాదగిరి, ఎల్లయ్య, వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, భానురి రాకేష్, బలవేణి రాజు, శ్యామ్ పాత్రో, సాయి, నిఖిల్, చారి, బాలయ్య గౌడ్, సరహరి, కుమార్, ప్రసాద్, సాయి కుమార్, నవీన్ గౌడ్, పూస రమేష్, కుమార్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, గజ్జెల శ్రీనివాస్, రమేష్ రాథోడ్, సంతోష్, నవీన్, రాందాస్ నాయక్, అరుణ్, అజయ్, అశోక్, జాన్, పోశెట్టి, ప్రవీణ్, బషీర్, మోహన్, విజయ్, రామక ృష?, ప్రభాకర్, స్వామి, మహేష్, మురళీధర్, ఎల్లప్ప, గోవింద రెడ్డి, సూర్య ప్రకాష్, లింగం, జైపాల్, సామ్ సన్, అజయ్, కిరణ్, భాగ్యమ్మ, జ్యోతి, శేఖర్ గౌడ్, దండెం నరేందర్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండగ ప్రేమ త్యాగం సమత్వానికి ప్రతీక

**ప్రిన్సిపల్ అరుణ్ మోనితతతత**

**శ్రీ సత్య సాయి గ్రామర్ హై స్కూల్లో క్రిస్మస్ వేడుకలు**






చేవెళ్ల డిసెంబర్ 24 (నినాదం): క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, మానవత్వానికి ప్రతీక అని సత్య సాయి గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ్ మోని తెలిపారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని శ్రీ సత్య సాయి గ్రామర్ పాఠశాలలో ఒక ప్రత్యేక అసెంబ్లీ నిర్వహించబడింది, దీనిలో విద్యార్థులు క్రిస్మస్ యొక్క నిజమైన స్ఫూర్తిని కరోల్స్, ప్రదర్శనలు పండుగ సందరాన్ని గుర్తుచేసుకోవడానికి ఆనందకరమైన కార్యకలాపాల శ్రేణి రూపంలో ప్రదర్శించారు. ఈ సందరరేగా ప్రిన్సిపల్ అరుణ్ముని మాట్లాడుతూ విద్యార్థులు మంచి విలువలు, క్రమశిక్షణతో జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం యేసు జననం ప్రేమ, వినయం భాగస్వామ్యం యొక్క సందేశాన్ని వరి?చే సాంప్రదాయ క్రిస్మస్ నాటకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం సామరస్యాన్ని ప్రోత్సహించడానికి మరియు ఆనంద వాతావరణాన్ని వ్యాప్తి చేయడానికి ఒక అవకాశంగా కూడా పనిచేసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్నేహలత అందరు సిబ్బంది విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## సగర సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని జగద్గిరిగుట్ట సగర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు రూ.10,00,000 అంచనా వ్యయంతో ఎమ్మెల్యే నిధులతో నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను బుధవారం జగద్గిరిగుట్ట సగర సంఘం అసోసియేషన్ సభ్యులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట సగర సంఘం అభివ ృద్ధిలో భాగంగా సగర సంఘం సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు ఎస్డిఎఫ్ ఫండ్స్ ద్వారా మొత్తము రూ.10,00,000 మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగినదని, నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చిన్న చిన్న సమావేశాలు, సభలు, ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. జగద్గిరిగుట్ట సగర సంఘం అభివ ృద్ధికి విశేషంగా క ృషి చేస్తానని, మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని తెలిపారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు క ృషి చేస్తానని, నియోజకవర్గ అభివ ృద్ధికి శాయశక్తుల క ృషి చేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేనీ చంద్రకాంత్ రావు, జగద్గిరిగుట్ట సగర (ఉప్పర ) సంఘం నూతన అధ్యక్షులు వేముల సుదర్శన్ సాగర్, ప్రధాన కార్యదర్శి భీమయ్యా సాగర్ మరియు కోశాధికారి వెంకట రమణ, స్టీరింగ్ సభ్యులు రాములు, శ్రీనివాస్, సత్యనారాయణ, గంగాధర్, దయాసాగర్, రామకృష్ణ, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, బాల్ రాజు, కృష్ణ మురళి, చంద్రశేఖర్, వెంకటేష్, ఆంజనేయులు, చంద్రమోహన్, శివ సాగర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు కదిలిన అధికారులు



రాజేంద్రనగర్ డిసెంబర్ 24 (నినాదం) : జి.హెచ్.ఎం.సి పరిధిలోని మణికొండ సర్కిల్లోని సెక్రటేరియట్ , సాయిరాం కాలనీ కూడలిలో ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతున్న సమస్యను పరిశీలించడానికి ఎట్టకేలకు కదిలిన అధికారులు డిఈ శివ సాయి, ఎలక్ట్రిక్ డిపార్ట్మెంటు ఏఈ సంతోషిలతో పాటు కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ ఈ సమస్యను పరిష్కరించే విధంగా పరిశీలిస్తామని తెలియజేశారు స్థానిక మాజీ కౌన్సిలర్ బుద్దులు ముత్యాలు ,టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్ల మాట్లాడుతూ వైన్స్ , పాన్ డబ్బాలు, హాస్పిటల్స్ ,రేణుక ఎల్లమ్మ దేవాలయం తో పాటు చిరు వ్యాపారాలు ఒకే దగ్గరలో ఉండటం వలన కొన్ని రోజులపాటు ప్రజలు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారని తెలియజేశా రన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భర్త బుద్ధోలు ముత్యాలు, స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, బాబు రావు, చెరుకూరి బాలాజీ, బిందు, శ్రీధర్, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ



వికారాబాద్, డిసెంబర్ 24(నినాదం): జిల్లా పరిధిలోని కోట్ పల్లి సర్పంచ్ భర్త సంగయ్య స్వామీపై కొందరు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన నేపథ్యంలో ఆయన నగరంలోని యశోదా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో చేవెళ్ళ ఎంపి కొండ విశవేశ్వర్ రెడ్డి బుధవారం ఆసుపత్రికి వెళ్ళి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. రిమాండ్ చేసిన వ్యక్తులకు అత్యంత కఠినమైన శిక్ష పడేలా పోలీసులు నిష్పక్షపాతంగా ఛార్జ్ షీట్ దాఖలు చెయ్యాలని అన్నారు. రాజకీయ ఒత్తిడి వల్ల ఎవ్వరినీ కాపాడడానికి ప్రయత్నం చెయ్యద్దని సంగయ్య స్వామి కుటుంబానికి, వారి మద్దతుదారులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు కూడా అండగా ఉంటారని అన్నారు. గుండాలకు, రౌడీలకు కోట్ పల్లి ప్రజలు ఎవ్వరూ భయందోళన చెందకూడదని ధైర్యం చెప్పారు.

## డ్రైనేజీలో మంజీరా నీరు కలవడం వల్ల రోడ్లపై పొంగుతున్న డ్రైనేజ్

**ఇబ్బంది పడుతున్న వాహనదారులు, పాదచారులు**

**పట్టించుకోని అధికారులు**



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెట్టు కాని గూడకు పోయే దారిలో పోచమ్మ గుడి ఎదురుగా డ్రైనేజీలో మంజీరా నీరు కలవడం ద్వారా డ్రైనేజీ పైప్ లైన్లలో వాటర్ ఒత్తిడి పెరిగి రోడ్లపై ప్రవహిస్తున్నాయి. రోజుల తరబడిగా రోడ్లపై మురుగునీరు ప్రవహిస్తున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తూ ఉండడంతో వాహనదారులు పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై మురుగునీరు పారకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారుల ద ృష్టికి తీసుకువచ్చిన రోజుల తరబడి కాలయాపన చేస్తున్నారే తప్ప పనులు చేయడం లేదని ఫాక్స్ డైరెక్టర్ శ్రీనివాస్ యాదవ్ తెలిపా రు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మురుగనీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు చేపట్టాలని కోరారు.

## అపర అయోధ్యలో రామానుజ జీయర్ స్వామి పూజలు



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం):** అపర అయోధ్యగా ప్రసిద్ధి చెందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి దర్శించుకున్నారు. కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం గా అపర అయోధ్యపురి-అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలోధనుర్మాసమును పురస్కరించుకొని బుధవారం(శ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళాశాసనములతో)శ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారు శ్రీ సీతారామచంద్రస్వామి నీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు వంశీధర ఆచార్యులు, నవీన శర్మలు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో వెలసిన సీతారాములను దర్శించుకుని భక్తులకు ఉపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు, కమిటీ ధర్మకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**హాజరైన ప్రభుత్వ అధికారులు**



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం):** జమ్మికుంట మండల కేంద్రాలలో క్రిస్టియన్ సోదరులకు ముందస్తుగా క్రిస్మస్ పండుగ వేడుకలను స్థానిక వినాయక గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణంలో క్రిస్టియన్ సోదరులకు తహసిల్దార్ వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్లో క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, ఎంపీడీవో పద్మావతి, తాసిల్దార్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ సోదరులకు డిసెంబర్ మాసం రాగానే అత్యంత భక్తిశ్రద్ధలతో యేసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా క్రిస్మస్ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని కులమతాల కతీతంగా పండగ జరుపుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సైతం ముందస్తుగానే మండల కేంద్రాలలో ఉన్న క్రిస్మస్ సోదరులకు క్రిస్మస్ విందును ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఏసుక్రీస్తు చూపిన మార్గంలో శాంతి సమానత్వంతో ప్రతి ఒక్కరూ మంచి నడవడికతో నడుచుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శవంతంగా నిలవాలని సూచించారు. అనంతరం పాస్టర్ జాషువా మాట్లాడుతూ క్రిస్టియన్ సోదరులకు జమ్మికుంట మండల కేంద్రంలో ఎప్పటినుంచో ఉన్న చిరకాల వాంఛగా మిగిలిపోయిన కమ్యూనిటీ హాల్ కు స్థలాన్ని కేటాయించడంతోపాటు దానికి తగిన నిధులు మంజూరు చేసేలా ప్రభుత్వంతో చర్చించి నిధులు మంజూరు చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం పలువురు పాస్టర్లు బైబిల్ లోని సూక్తులను చదివి ప్రార్థనలు నిర్వహించి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ఎంపీడీవో పద్మావతి డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గద్దం శంకర్ తోపాటు పలువురు పాస్టర్స్ పాల్గొన్నారు.

# రైతులు సంఘటితంగా మారాలి

**రైతులు తమ భూములను భూసార పరీక్షలు చేసుకోవాలి**

**సంఘటితంగా మార్పు ద్వారానే ఉత్పత్తులను వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకోవచ్చు**

**రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుకై కిసాన్ గ్రామీణ మేళాలు నిర్వహిస్తున్నాం**

**మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ**

**కిసాన్ జాగరణ అధ్యక్షులు కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు**






**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం):** కరీంనగర్లోని అంబేద్కర్ స్టేడియంలో బుధ వారం రోజున మధ్యాహ్నం 12 గంటలకు మాజీ గవర్నర్ మాజీ కేంద్ర మంత్రివర్యులు బండారు దత్తాత్రేయ ప్రారంభం చేశారు వారిని ఈ సందర్భంగా డప్పు చప్పట్లతో వేల తాళాలతో ఆహ్వానం పలికారు కిసాన్ గ్రామీణ ప్రారంభం ప్రారంభం చేయడంతో పాటు అనేక యంత్రాలు సీడ్స్, డైరీ, ఆర్గానిక్ స్టోర్స్ ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు సంఘటితంగా మారాలని సంఘటితంగా మార్పు ద్వారానే వారి ఉత్పత్తులను వస్తు మార్పిడి చేసి అధిక ధరలకు అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు అలాగే రైతులు తమ భూములను భూసార పరీక్షలు చేసుకొని తగిన మోతాదులో ఎరువులు వాడటం వలన అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు కొత్త, కొత్త ఆవిష్కరణ రైతులు అందుబాటులో తీసుకురావాలని అలాగే అధిక ఉత్పత్తి సాధించే వంగడాలను కూడా రైతులు సాగుబాటు చేసుకోవడం వల్ల అధిక లాభాలు లాభాలు గడిచే అవకాశం ఉంటుందని తెలిపారు గ్రామీణ ప్రజలు ఇప్పటికీ కూడా చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని దాని కారణంగానే పట్టణీకరణ నగరీకరణ జరుగుతుందని, గ్రామాలు స్వావలమ్మన కేంద్రాలుగా మారాలని అప్పుడే దేశ ఆర్థిక స్థితి కూడా మెరుగవుతుందని తెలిపారు, కిసాన్ జాగరణ అధ్యక్షులు ఈ కిసాన్ గ్రామీణ మేళా నిర్వాహకులు పొలసాని సుగుణాకర్ రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితి రోజు,రోజుకు దిగజారిపోతుందని అభివృద్ధి పొలాలు గ్రామ ప్రజలకు అందటం లేదని దాని మూలంగా యువత వ్యవసాయ రంగం వైపు ఇతర చేతివృత్తుల పైపు మరలకుండా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల వైపు నగరాలు పట్టణాలకు వలసలు వెళ్తున్నారని ఈ పరిణామం రాబోయే రోజుల్లో దుష్పరిమానాలకు దారితీస్తుంది అని తెలిపారు గ్రామీణ ప్రజల ఆర్థిక సామాజిక, ముఖ్యంగా రైతుల యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుకై వారిని చైతన్యపరచుటకై కిసాన్ జాగారం 2022, 23 ఈ సంవత్సరం 25 లో కూడా ఈ కిసాన్ గ్రామీణ మేళాలను వైభవంగా నిర్వహిస్తున్నారూ నూతన శాస్త్ర సాంకేతిక అభివృద్ధిని అలాగే అధిక ఉత్పత్తి చేసే విత్తనాలు నూతన పద్ధతులు ద్వారా అధిక పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని ఆ అధిక పంటలు పండించుకునేందుకు రైతులు చైతన్యపరిచే లక్ష్యమే కిసాన్ గ్రామీణ మేళా అని తెలిపారు గ్రామీణ ప్రజల ముఖ్యంగా యువకులు వ్యవసాయం పట్ల ఆసక్తి చూపటం లేదని దానివల్ల వ్యవసాయ రంగము తీవ్రంగా నష్టపోతుందని యువత కూడా వ్యవసాయ రంగం వైపు ఆకస్తితుల వివిధంగా జాగ్రత్తపరచడమే ఈ కిసాన్ గ్రామీణ మేళా లక్షణం తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యే మేజర్ డాక్టర్ రాజేశ్వర రావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం కొరకు కిసాన్ గ్రామీణ మేళా నిర్వహించడం ఎంతో ఆర్ష నియమని తెలిపారు మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చాలని ప్రయత్నం ఈ కిసాన్ గ్రామీణ మేలని ఇలాంటి గ్రామీణ మేళాలు రైతులను చైతన్య పరిచే కార్యక్రమాలు మరిన్ని జరపవలసిన అవసరం ఉందని తెలిపారు కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు మాట్లాడుతూ, కరీంనగర్ డైరీ 12000 సభ్యత్వంతో ప్రారంభమై ఈరోజు లక్షకు పైగా సభ్యులతో తెలంగాణలోనే అత్యధిక పాలు పాల ఉత్పత్తులు వ్యాపారం చేస్తే సంస్థగా ఎదిగింది అని తెలిపారు రైతులకు పశు పోషణను ప్రోత్సహించాలని ఉద్దేశంతో కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహిస్తున్నారని ఇలాంటి మేళాలు ఇంకా ఎన్నో నిర్వహించి మరి రైతులతో పాటుగా చేపల పెంపకం గొర్రెల పెంపకం డైరీ రైతులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో అనేకమంది రైతు నాయకులు ఎంపీ ఓ అధ్యక్షులు, పిఎసిఎస్ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, రైతులు పాల్గొన్నారు.

## హ్యాట్రిక్ నేత రమేష్ యాదవ్‌కు కేంద్ర మంత్రి ప్రశంసలు



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం) :** జమ్మికుంట మండలం మాచ నపల్లి గ్రామ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన దొంత రవేన రమేష్ యాదవ్ ను బుధవారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీం నగర్ పార్లమెం టు సభ్యు లు బండి సంజయ్ ఘనం గా సన్మానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ, మూడుసార్లు గ్రామ ఉపసర్పంచిగా గెలుపొందిన రమేష్ యాదవ్ భవిష్యత్తులో మరింత ఉన్నతమైన పదవులు పొందా లని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే ఉత్సాహంతో పనిచేసి బీజేపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచిం చారు. అనంతరం రమేష్ యాదవ్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆశీస్సులతో వార్డు సభ్యుడిగా గెలుపొంది ఉపసర్పంచిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందని మాచనపల్లి గ్రామానికి అత్యధిక నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న బండి సంజయ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. యాదవ సంఘ భవన నిర్మాణం కోసం బోరు మంజూరు చేశారని అంతేకాకుండా బీరన్న ఆలయ నిర్మాణానికి మూడు లక్షల రూపాయల ప్రొసీడింగ్ అందించి సహకరించారని తెలిపారు. బండి సంజయ్ ఆశీస్సులతో బిజెపి నాయకుల సూచనతో గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించే ప్రయత్నం చేస్తానని నా గెలుపుకు సహకరించిన మాచనపల్లి గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ కమిషనర్‌కు శుభాకాంక్షల వెల్లువ




**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ కరీంనగర్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. జమ్మికుంట పట్టణ అభివృద్ధికి ఏడాది కాలంగా విశేష సేవలు అందిస్తున్న కమిషనర్ ఆయాజ్ కి భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, భవిష్యత్తులో జమ్మికుంట ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా పట్టణ అధ్యక్షుడు శనిగరపు రవి, నాగపురి విజయ్, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డు కాంగ్రెస్ నాయకులు, ఫోటోగ్రాఫర్ బిట్ల తిరుపతి కమిషనర్ కు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## పాలక వర్గానికి సత్కారం



**బుగ్గారం,డిసెంబర్(నినాదం):** నూతనంగా ఎన్నికై పదవీ బాధ్యతలు చేపట్టిన బుగ్గారం గ్రామ పంచాయతీ పాలక వర్గాన్ని మాజీ సర్పంచ్ దంపతులు మూల సుమలత – శ్రీనివాస్ గౌడ్ లు బుధవారం శాలువాలతో సత్కరిం చారు. పాలక వర్గాన్ని బుగ్గారంలోని వారి స్వగృహానికి ఆహ్వాని ంచి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అనంతరం తేనీటి విందు ఏర్పాటు చేశారు. నూతన సర్పంచ్ నక్క రాజవ్వ – రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య – శ్రీనివాస్ లతో పాటు వార్డ్ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## పారమిత విద్యాసంస్థలలో క్రిస్మస్ వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం):** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా యేసు క్రీస్తు జననం పై చేసిన నాటిక అందరినీ ఆకట్టుకుంది. కొందరు విద్యార్థులు క్రిస్మస్ తాత(శాంతాక్లాజ్) వేషధారణ లో పిల్లలకు, ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్స్ , చాక్లెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా ఈ ప్రసాదరావు తల్లితండ్రులకు,విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


# జమ్మికుంటలో అత్యాధునిక సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్

**కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో కేంద్రం గ్రీన్ సిగ్నల్.**

**రూ.6.5 కోట్ల నిధుల మంజూరుకు అనుమతి**

**గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు వేదిక కానున్న జమ్మికుంట**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ హర్షం**



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం):** జమ్మికుంటలో అత్యాధునిక సింథటిక్ ట్రాక్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్ర యువజన, క్రీడల శాఖల మంత్రిత్వశాఖ జమ్మికుంటలో సింథెటిక్ ట్రాక్ ఏర్పాటుకు సంబంధించి పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చింది. జాతీయ, అంత ర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 4-లేన్ 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతి ఇచ్చింది. ఈ ప్రాజెక్టును ”ఖేలో ఇండియా పథకం” కింద చేపట్టనున్నారు. ఇందుకోసం కేంద్రం తన వంతుగా 6.50 కోట్లు మంజూరుకు పాలనాపరమైన అనుమతినిచ్చింది. ఈ మేరకు యువజన అభివృద్ధి, పర్యాటకం సంస్కృతి (క్రీడలు) శాఖ అండర్ సెక్రటరీ చంచల్ రాష్ట్ర ప్రభుత్వానికి అధికారికంగా పాలనాపరమైన అనుమతినిస్తూ లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ లేఖ అందిన 15 రోజుల్లోగా కేంద్రానికి ఆమోదం తెలపాల్సి ఉంది. ఈ ట్రాక్ ఏర్పా టుకు అవసరమైన భూమి సంబంధిత అనుమ తులతో పాటు అమలు సంస్థ ఎంపికను పూర్తి చేసి 3 నెలల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని కేంద్రం మార్గదర్శకాల్లో పేర్కొంది. ట్రాక్ ఏర్పా టులో అదనపు వ్యయం అవసమైతే ఆ మొ త్తాన్ని రాష్ట్రం భరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అన్ని విధివిధానాలు పూర్తయ్యాకే నిధుల విడుదల చేస్తామని పేర్కొంది. ఇదిలా ఉండగా జమ్మికుంటలో స్టేడియాన్ని నిర్మిస్తామని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల ప్రకటించారు. అందుకు అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపారు. అన్ని పరిశీలించిన కేంద్ర యువజన, క్రీడల శాఖ ఖేలో ఇండియా పథకం కింద అత్యాధునిక అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం. ఈ సింథటిక్ ట్రాక్ నిర్మాణంతో ఉత్తర తెలంగాణ యువ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. జాతీయ, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల నిర్వహణకు మార్గం సుగమం కానుంది. గ్రామీణ ప్రాంతాల ప్రతిభకు జమ్మికుంట వేదిక లభించనుంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా మౌలిక వసతులను అభివృద్ధి చేసి భవిష్యత్ ఒలింపియన్లు, జాతీయ స్థాయి అథ్లెట్లను తయారు చేయాలని బండి సంజయ్ ఆకాంక్ష. అందుకు అనుగుణంగా కేంద్రం సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం సైతం క్రీడలను ప్రోత్సహించాలని నిర?యించడంతో అతి త్వరలో జమ్మికుంటలో సింథెటిక్ ట్రాక్ నిర్మాణం కాబోతోంది. ఇది పూర్తయితే జాతీయ, అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణలకు జమ్మికుంట వేదిక కానుంది. మరోవైపు జమ్మికుంటలో సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి కేంద్రం పరిపాలనాపరమైన అనుమతి ఇవ్వడం పట్ల కేంద్ర మంత్రి హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం):** తెలంగాణ స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ తెలంగాణ వింటర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ 2025 ఎంపిక పోటీలను ఈ నెల 8, 9 వ తేదీలలో ఆదిలాబాద్లోని ఓక్లీ ఇంటర్నేషనల్ స్కూల్లో నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో స్థానిక భగత్నగర్లోని సిద్దార్థ విద్యాసంస్థల విద్యార్థి 9వ తరగతి చదువుతున్న కె. భువన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎన్నికయ్యాడు. ఈ స్విమ్మర్స్ ఈ నెల 27 నుండి 29 వరకు హైదరాబాద్ గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియం అక్వాటిక్ కాంప్లెక్స్ లో జరుగుతున్న, తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ, 36వ సౌత్ జోన్ అక్వాటిక్ ఛాంపియన్ షిప్ 2025 పాల్గొననున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ రెడ్డి అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకొనిరావాలని విద్యార్థినుద్దేశించిఅన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, డైరెక్టర్ దాసరి స్వప్న శ్రీపాల్ , ఉపాధ్యాయ బృందం ఇతర విద్యార్థులు పాల్గొని, జాతీయ స్థాయిలో ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

## అల్ఫోర్స్ స్కూల్‌లో ఘనంగా ముందస్తు క్రిస్మస్ సంబరాలు




**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం):** ఏసుక్రీస్తు బోధనలు చాలా విలువైనవని, స్ఫూర్తి దాయకమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్‌లో విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో వేడుకగా నిర్వహించి నటువంటి ముందస్తు క్రిస్మస్ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ ప్రేమ, ఆప్యాయతకు నిర్వచనమని సంతోషానికి ప్రతీకనీ గుర్తు చేశారు. ప్రారంభానికి ముందు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి ఏసుక్రీస్తు చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రైస్తవులకు క్రిస్మస్ చాలా గొప్ప పండుగని మరియు ఈ పండుగ రోజున ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని, ఇళ్లను, చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించుకుంటారని, బంధుమిత్రులతో ఈ పండుగను సైతం రెట్టింపు ఉత్సాహంతో జరపకోవడమే కాకుండా పండగలో ఉన్నటువంటి మాధుర్యాన్ని ఇతరులకు తెలియజేస్తారని చెప్పారు. ఏసుక్రీస్తు బోధించి నటువంటి ప్రేమ, ఆప్యాయత, ఐక్యత, విధేయత అనురాగం తదితర గుణాలన్నింటిని పెంపొందించు కోవాలని, మానవత్వంతో మెదిలి మానవజాతికి అండగా ఉండాలని అదేవిధంగా సమాజంలో చోటు చేసుకునేటువంటి అభివృద్ధి ప్రక్రియకు చేయూతనివ్వాలని చెప్పారు. ఏసుక్రీస్తు యొక్క బోధనలు ప్రపంచ వ్యాప్తంగా అమలు చేయడం జరుగుతుందని వారు చూపెట్టినటువంటి మార్గదర్శకాలను నేటికీ చక్కగా అమలుపరచడం వలన ఫలితాలు పొందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతం ఆలోచింపచేసింది.

## మినీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం) :** హుజురాబాద్ మండలం ఇందిరా నగర్ గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం మినీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ హాజరయ్యారు. ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలికి సాధారణంగా ఆహ్వానించిన ఇందిరానగర్ చర్చి ఫాదర్ తోపాటు సర్పంచ్ కోడిగూటి ప్రవీణ్. అనంతరం కేకు కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, క్రైస్తవ సోదరి సోదర మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, శాంతికి ప్రతిరూపం ఏసుప్రభు అని అలాంటి పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. గత సంవత్సరం క్రిస్మస్ వేడుకలకు రావాల్సి ఉందని కొన్ని అనివార్య కారణాల వల్ల రాలేకపోయానని ఆ ప్రభువు ఆశీర్వాదంతో నేడు ఈ వేడుకలకు ఆహ్వానించిన తమ్ముడు రాజేష్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లన్నపల్లి సర్పంచ్ శ్రీను ఇందిరానగర్ సర్పంచ్ కోడిగూటి ప్రవీణ్ మాచనపల్లి సర్పంచ్ పర్లపల్లి విజయ్ మల్యాల సర్పంచ్ శ్రీనివాస్ లక్ష్మాజిపల్లి సర్పంచ్ కుమార్ రామకృష్ణా?పూర్ సర్పంచ్ రాజుఅంబేద్కర్ నగర్ సర్పంచ్ దయాకర్ గడ్డివానిపల్లి సర్పంచ్ గడ్డి శ్రీను తోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలు ఉమ్మడిసందీప్ చిన్నాల శ్రీకాంత్ రంజిత్ రెడ్డి ఎర్రబెల్లిరాజేశ్వరావు మాజీ జెడ్పిటిసి అరుకాల విరేశలింగం చరణ్ పటేల్ కమలాపూర్ మండల ప్రెసిడెంట్ నాగరాజు తోపాటు పలువురు మహిళలు క్రైస్తవ సోదర సోదరిమణులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**హుస్నాబాద్ డిసెంబర్ 24 (నినాదం) :** పొట్లపల్లి గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన రాచపల్లి శ్రీనివాస్ ను స్వయంభు రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో పి కిషన్ రావు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం స్వయంభు రాజేశ్వర స్వామి దేవస్థానం ,పొట్లపల్లి గ్రామం, మండలం హుస్నాబాద్, సిదిపేట జిల్లా బుధవారం రోజున హుండీలు లెక్కింపగా 8,12, 132/-రూపాయలు అక్షరాల ఎనిమిది లక్షల పన్నెండు వేల ఒక వంద ముప ది రెండు రూపాయలు ఆదాయము వచ్చినది. ఇట్టి హుండీ లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు రమణా రెడ్డి పర్యవేక్షణలో లెక్కించడం జరిగినది. ఆలయ ఈవో పి. కిషన్ రావు, గోమాత సేవా పరిషత్ హుస్నాబాద్ సభ్యులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంట్ స్థాయి నూతన సర్పంచ్‌లకు సన్మానం



**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం)** కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన కాంగ్రెస్ పార్టీ సర్పంచులను ఘ నంగా సన్మానించే కార్యక్రమంలో భాగంగా ఈనెల 27న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఇట్టి సమావేశానికి జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ , రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, కరీంనగర్ పార్లమెం టరీ స్థాయి, శాసనమండలి, శాసనసభ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులు వ శ జ ర వ తా ని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసినారు. ఇట్టి సమావేశానికి లోక్ సభ పరిధిలోని కార్పొరేషన్ చైర్మన్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, ఆయా నామినేటెడ్ హోదాలలో ఉన్న నాయకులు, ముఖ్య నేతలు, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల, అనుబంధ విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపు ఇచ్చారు.

# నెల రోజుల్లో పంచాయతీలకు నిధులివ్వాల్సిందే

**హైదరాబాద్ నడిబొడ్డున స్థానిక ప్రజాప్రతినిధులతో పరేడ్ నిర్వహిస్తాం**

**కాంగ్రెస్ ప్రభుత్వనికి కేంద్ర మంత్రి డెడ్ లైన్**

**ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సైతం సన్మానించిన కేంద్ర మంత్రి బండి సంజయ్**



**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం):** రాబోటయే నెల రోజుల్లో రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల న్నింటికీ రాష్ట్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి హైదరాబాద్ లో పరేడ్ నిర్వహిస్తామనీ హెచ్చరించారు. నిధులను మంజూరు చేసిన తరువాతే ఎంపిటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ సాకుతో నిధుల విడుదలలో జాప్యం చేస్తే కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచేందుకు పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని అల్టిమేటం ఇచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ సర్పంచులను గెలిపించిన గ్రామాలను అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. కరీంనగర్ లోని రేకుర్తి శుభం గార్డెన్స్ లో బీజేపీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, కరీంనగర్ ఇంఛార్జీ డాక్టర్ మనోహర్ రెడ్డి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు గంగిడి క్రిషా?రెడ్డి, రెడ్డబోయిన గోపి, మోహన్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా నేతలతో కలిసి బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచులను, ఉప సర్పంచులను, వార్డు సభ్యులను కేంద్ర మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులందరికీ హృదయ పూర్వక అభినందనలు. సర్పంచ్ గిరి చేయాలంటే ఉప సర్పంచ్, వార్డు సభ్యుల సహకారం తప్పనిసరి. ఈ ముగ్గురు కలిసి ఉంటేనే గ్రామాభివృద్ధి సాధ్యం. మీ గెలుపు కోసం కుటుంబ సభ్యుల తోపాటు కార్యకర్తలు, సీనియర్ నాయకులు అంతా కలిసి కృషి చేశారు. వీళ్లందరి కృషివల్లే 108 మంది సర్పంచులను బీజేపీ మద్దతుతో గెలిచారు. దాదాపు 100 స్థానాల్లో అతి తక్కువ ఓట్లతో ఓడిపోయి రెండో స్థానంలో నిలిచారు. సర్పంచ్, ఉప సర్పంచ్ అంటే పదవి కానే కాదు. ప్రజలు మీకిచ్చిన బాధ్యత మాత్రమేనని గుర్తుంచుకోవాలి. ప్రజలకు ఆపదొస్తే, కష్టమొస్తే ఆదుకునే తండ్రి బాధ్యత సర్పంచ్ లదే. డాక్టర్లు, అధికారులతో సత్సంబంధాలు పెంచుకోవాలి. మీ గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుండాలి. చిరునవ్వుతో పలకరించడమే కాకుండా నడక, నడతలో మంచి తనం ఉండాలి. బీజేపీ గ్రామ సర్పంచ్ అంటే ఇతర గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు ఆదర్శంగా తీసుకునేలా వ్యవహరించాలి. బాసిజం చేయాలని చూస్తే ప్రజల్లో వ్యతిరేకత మొదలైనట్లేనని గుర్తుంచుకోండి. అడ్డగోలు హామీలిస్తే ఇబ్బందుల్లో పడతారు. గ్రామాల్లో మొదట చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి. గత రెండేళ్ల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు నయాపైసా ఇయ్యలే. రాబోయే కాలంలో నిధులిస్తుందనే నమ్మకం కూడా లేదు. అంతో ఇంతో నిధులిచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసేది కేంద్రమే. పార్టీ గుర్తుతో ఎన్నికల్లోకి వెళితే కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు కూడా వచ్చే పరిస్థితి లేదు. ఈ విషయం తెలిసే పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా పంచాయతీ ఎన్నికలు నిర్వహించి గెలిచిన వాళ్లంతా కాంగ్రెసోళ్లేనని గంప కింద కమ్మేస్తోంది.. గెలిచాక సర్పంచుల ప్రవర్తనలో మార్పు రావొద్దు. ప్రజలను చిరునవ్వుతో పలకరిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

నినాదం
గురువారం, తెలంగాణ
25 డిసెంబర్ 2025
ninadam.in

## మహాదేవపూర్ సర్పంచ్‌ని సన్మానించిన మంత్రి శ్రీధర్ బాబు



**మహాదేవపూర్ డిసెంబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ తోపాటు గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లను ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తమ వంతు సహకారాన్ని అందించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ కోట రాజబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్, వార్డు మెంబర్లు హరీష్, అస్రార్, నయుం, గద్దం స్వామి, సమ్మయ్య, శైలజ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం



**నూతనకల్, డిసెంబర్ 24 (నినాదం):** కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీ నాయకత్వం అండగా ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు చేరేలా కార్యకర్తలు సైనికుల పని చేయాలన్నారు. త్యాగాల పునాదులపై నిర్మితమైన కాంగ్రెస్ కుటుంబంలో సభ్యుడుగా ఉండడాన్ని ప్రతి కార్యకర్త గర్వంగా భావించాలన్నారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ నాగం జయసుధ,పసుల అశోక్ యాదవ్,వివిధ గ్రామ సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**కోదాడ/నినాదం:** కోదాడ పట్టణంలోని శ్రీ చాణిక్య స్కూల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ప్రేమ, శాంతి, మానవత్వ సందేశాన్ని అందించే క్రిస్మస్ పండుగను విద్యార్థులు ఆచరణలో పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్, బాలకృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# వినియోగదారులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్





**మహబూబాబాద్, డిసెంబర్ 24(నినాదం):** వినియోగ దారులు తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్ అన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన సమర్ధవంతంగా కేసుల పరిష్కారం అనే అంశంపై చర్చించారు. వినియోగదారుల చట్టాలపై ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని పౌరసరఫరాల శాఖ, తూనికలు,కొలతల శాఖ అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే న్యాయం జరిగేందుకు జాతీయ వినియోగదారుల సంస్థ పనిచేస్తుందని, డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన, సమర్ధవంతంగా కేసుల పరిష్కారం అవుతుందని, డిజిటల్ న్యాయ వ్యవస్థలు సాంకేతికత మరియు వినూత్న పద్ధతులను ఏకీకృతం చేయడం ద్వారా సామర్థ్యాన్ని పెంచి, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేస్తూ న్యాయ రంగాన్ని రూపాంతరం చెందిస్తున్నాయన్నారు.

**డిజిటల్ న్యాయంలో సాంకేతికత పాత్ర..**
డిజిటల్ న్యాయం న్యాయ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ మరియు ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ వంటి వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుంటుంది. ఈ సాంకేతికతలు కేసు నిర్వహణ, చట్టపరమైన పరిశోధన మరియు డాక్యుమెంటేషన్ను ఆటోమేట్ చేయడంలో సహాయపడతాయి, కేసు పరిష్కారానికి అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ఉదాహరణకు, ఏ ఐ సంభావ్య జాప్యాలను అంచనా వేయగలదు మరియు సంబంధిత తీర్పులను సంగ్రహించడం ద్వారా సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో న్యాయమూర్తులకు సహాయపడుతుందని అన్నారు.

**డిజిటల్ న్యాయ వ్యవస్థల ప్రయోజనాలు,**
పెరిగిన సామర్థ్యం డిజిటల్ సాధనాలు సాధారణ పనులను ఆటోమేట్ చేయడం ద్వారా కేసుల వేగవంతమైన ప్రాసెసింగ్ను సులభతరం చేస్తాయి, ఇది న్యాయ నిపుణులు మరింత సంక్లిష్టమైన సమస్యలపై దృష్టి పెట్టడానికి వీలు కల్పిస్తుంది. ఇది కేసులు పెండింగ్లను తగ్గించడానికి మరియు వేగవంతమైన పరిష్కారాలకు దారితీస్తుందని అన్నారు. యాక్సెసిబిలిటీ, వర్చువల్ కోర్టులు మరియు ఆన్లైన్ ప్లాట్ఫారమ్ లు న్యాయ వ్యవస్థను ప్రజలకు మరింత అందుబాటులోకి తెస్తాయి. వ్యక్తులు ఎక్కడి నుండైనా కేసులు దాఖలు చేయవచ్చు, విచారణలకు హాజరు కావచ్చు మరియు చట్టపరమైన సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు, తద్వారా భౌగోళిక అడ్డంకులను తొలగించవచ్చని అన్నారు.

**పారదర్శకత**
డిజిటల్ న్యాయం కోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం మరియు కేసు రికార్డులను డిజిటలైజేషన్ చేయడం ద్వారా పారదర్శకతను ప్రోత్సహిస్తుంది. ఈ బహిరంగత న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు.

**ఖర్చు-సమర్థత,**
భౌతిక మౌలిక సదుపాయాలు మరియు వ్యక్తిగత విచారణల అవసరాన్ని తగ్గించడం ద్వారా, డిజిటల్ న్యాయ వ్యవస్థలు కోర్టులు మరియు న్యాయవాదులకు ఒకే విధంగా కార్యాచరణ ఖర్చులను తగ్గించగలవని అన్నారు. కేసులను సమర్థవంతంగా, త్వరగా పరిష్కరించడానికి న్యాయ వ్యవస్థలో డిజిటల్ టెక్నాలజీల ఏకీకరణ చాలా అవసరం. అధికార పరిధులు ఈ ఆవిష్కరణలను కొనసాగిస్తున్నందున, మరింత ప్రాప్యత, పారదర్శకత మరియు ప్రభావవంతమైన న్యాయ వ్యవస్థకు అవకాశం మరింతగా అందుబాటులోకి వస్తుందని డిజిటల్ న్యాయం యొక్క కొనసాగుతున్న పరిణామం చట్టం మరియు పాలన యొక్క భవిష్యత్తును రూపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు ఇంజమూరి సుధాకర్, కల్లూరి ప్రభాకర్ రావు, తదితరులు వినియోగదారులను ఉద్దేశించి ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రమేష్, ఎల్డిఎం యాదగిరి, ఫుడ్ ఇన్స్పెక్టర్ ధర్మేంద్ర, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, సభ్యులు ఎస్కే జానీ, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి అడ్డుగా ఉన్న ఫ్లెక్సీ బోర్డు తొలగించాలి

### రజక సంఘం డిమాండ్



**నల్లబెల్లి, డిసెంబర్ 24 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చిట్యాల (చాకలి) ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు మండల కేంద్రంలో అడ్డంకులు ఏర్పడుతున్నాయి. మండల కేంద్రంలోని ఎస్సార్ ఎస్పి , కాల్వ బ్రిడ్జి పక్కన ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నల్లబెల్లి రజక సంఘం నిర్ణయించింది. ఈ మేరకు తేదీ 26-09-2022 నాడు నల్లబెల్లి రజక సంఘం ఆధ్వర్యంలో విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మాజీ జడ్పిటిసి, జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న , మాజీ ఎంపీపీ, వైస్ ఎంపీపీ, స్థానిక మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం ఎస్సై రాజారామ్ పాల్గొన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన అప్పట్లో పనులుప్రారంభించలేకపోయారు. ప్రస్తుతం 01-08-2025 నుండి దాతల సహకారంతో విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే, విగ్రహం ఏర్పాటు చేసే స్థలానికి ముందు అల్లం శౌరెడ్డి భారత్ గ్యాస్‌కు సంబంధించిన ఫ్లెక్సీ బోర్డు అడ్డుగా ఉండటం వలన పనులకు ఆటంకం కలుగుతోందని రజక సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఫ్లెక్సీ బోర్డు తొలగించాలని కోరగా, సంబంధిత వ్యక్తి అనుచితంగా మాట్లాడినట్లు , ఆరోపించారు. తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు అడ్డుగా ఉన్న ఫ్లెక్సీ బోర్డును వెంటనే తొలగించాలని రజక సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. ఈ అంశంపై నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్ ,రజక సంఘం, తెలంగాణ ఉద్యమకారులు, గ్రామ పెద్దలు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుమ్మడి వేణు , కుల పెద్దలు వైనాల జక్కయ్య, వైనాల సార మల్లయ్య, రాయరాకుల సాంబయ్య, రజక యువజన సంఘం నాయకులు వైనాల మధు, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు తంగేళ్ల భాస్కర్, తంగేళ్ల వేణు, భారాస నాయకులు ఎండి నన్నెసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**నల్లబెల్లి, డిసెంబర్ 24 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ సంయుక్తంగా నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు బుధవారం మండల కేంద్రంలో భక్తిశ్రద్ధలతో, అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నల్లబెల్లి తాహసిల్దార్ ముప్పు కృష్ణ మండల పరిషత్ ఎంపీడీవో శుభ నివాస్ హాజరై వేడుకలకు శోభను చేకూర్చారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, పాస్టర్లు, సంఘ పెద్దలు, క్రైస్తవ విశ్వాసులు రెవెన్యూ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా, అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రభువు యేసుక్రీస్తు జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథులు, మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, క్షమ, శాంతి అనే విలువలను ప్రతి ఒక్కరిలో నాటుతుందని తెలిపారు. మతాలకతీతంగా అందరూ ఐక్యంగా జీవించాలన్న సందేశాన్ని యేసుక్రీస్తు జీవితమంతా ప్రతిబింబించిందని అన్నారు. సమాజంలో సౌహార్దం, సహోదర భావం పెంపొందేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్లు ప్రత్యేక సందేశాలు అందిస్తూ దేవుని వాక్యాన్ని బోధించారు. ప్రజలందరికీ ఆరోగ్యం, సమృద్ధి, శాంతి కలగాలని ప్రార్థనలు చేశారు. భక్తులు ఉత్సాహంగా పాల్గొని, కీర్తనలు ఆలపిస్తూ కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు. ప్రభుత్వం సహకారంతో ఈ వేడుకలను విజయ వంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ఈ క్రిస్మస్ సందర్భంగా మండల ప్రజల ందరికీ శుభాలు కలగాలని ఆకాంక్షించారు.

## అయ్యప్ప సన్నిధిలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేకపూజలు

### ఘన స్వాగతం పలికిన ఆలయ పూజారులు



**మహాదేవపూర్ డిసెంబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ పురం మండల కేంద్రంలోని నాగేంద్ర గిరి అయ్యప్ప దేవాలయంలో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి శ్రీధర్ బాబుకు ఆలయ కమిటీ చైర్మన్ పనకంటి రమేష్ తో పాటు పూజారులు ఘన స్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి అభిషేకం, ప్రత్యేక హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృప వల్ల రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతాంగానికి మంచి దిగుబడులు, రాష్ట్రం వ్యవసాయపరంగా, ఆర్థికంగా మరింత బలోపేతం కోవాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం శాంతి భద్రతలు యువత భవిష్యత్తు కోసం స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు వివరించారు. తెలంగాణ అభివృద్ధి పథంలో మరింత వేగం పెరగాలని పరిశ్రమలు ఐటీ రంగాల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ శ్రీజ,పిఎసిఎస్ మాజీ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్కం అశోక్, తడకల జగదీష్, హరీష్, నయుం, అస్రార్, గుడాల శ్రీనివాస్, తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు.



# ఆయిల్ పామ్ సాగులో లక్ష్యాలను సాధించాలి

### కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం



**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం):** జిల్లాలో ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల అంశంపై ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరేగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది ఆయిల్ ఫామ్ సాగుకు సంబంధించి ప్రభుత్వం నుంచి 3500 ఎకరాల విస్తీర?ం లక్ష్యం నిర్దేశించబడిందని చెప్పారు. కానీ సంబంధిత శాఖల అధికారులు సరైన విధంగా దృష్టి సారించకపోవడం కారణంగా లక్ష్యాలను చేరుకోలేక పోతున్నట్లు చెప్పారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి 5 ఎకరాల పైబడి భూమి కలిగి ఉండి బోరు సదుపాయం ఉండి, ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తి కలిగి ఉన్న రైతులను గుర్తించే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. సదరు రైతులను గుర్తించి వారి జాబితాను ఉద్యాన శాఖకు అప్పగించాలని ఆదేశించారు. రాబోయే వారం రోజుల్లో ఈ ప్రక్రియను వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిచేయాలని ఆదేశించారు. వరి కన్నా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలను వారికి తెలియజేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా రైతులు ఆ పంటకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా ప్రియునిక్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు శంకుస్థాపన చేసి నెలలు గడుస్తున్న ఫ్యాక్టరీ పనులు ఎందుకు ముందుకు సాగడం లేదని సదరు కంపెనీ అధికారులను కలెక్టర్ నిలదీశారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయకపోతే రైతుల్లో సాగు చేసేందుకు భరోసా ఏ విధంగా కనిపించగలమని ప్రశ్నించారు. త్వరితగతిన ఫ్యాక్టరీ నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగా కంపెనీ యాజమాన్యానికి తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా రైతులు రబీ సీజన్లో దొడ్డు రకం ధాన్యం వేయకుండా సన్న రకం ధాన్యానికి బోనస్ సదుపాయం ఉందని తెలియజేసి సన్న రకం వరి ధాన్యాన్ని సాగు చేసే విధంగా సూచనలు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ ఏడి దామోదర్, ఉద్యానశాఖ అధికారి విజయభాస్కర్ రెడ్డి, ఎంఏవోలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న దివ్యాంగులందరికీ ట్రై సైకిల్స్ అందిస్తాం

### కలెక్టర్ జిల్లా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 24(నినాదం):** జిల్లాలో అర్హత ఉన్న దివ్యాంగులందరికీ బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం ఈసీఐఎల్ సహకారంతో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం సమీపంలోని టీటీడీసీ లో దివ్యాంగులకై ఏర్పాటు చేసిన బ్యాటరీ మోటార్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజావాణి, ఇతర సమయాలలో జిల్లాలో అనేకమంది దివ్యాంగులు తమకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిల్స్ కావాలని కోరిన కోరిక మేరకు ఈసీఐఎల్ యాజమాన్యంతో మాట్లాడి మొదటి విడతన జిల్లాలోని 105 మంది దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే మోటార్ సైకిల్ ఇప్పిస్తున్నామని, ముందుగా బుధవారం 50 మందికి వీటిని పంపిణీ చేయడం జరుగుతున్నదని తెలిపారు. దివ్యాంగులకు ఇచ్చిన బ్యాటరీ ఆపరేటెడ్ సైకిల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. బ్యాటరీతో నడిచే సైకిల్లను దివ్యాంగులకు ఇవ్వడం ద్వారా వారు ఇంకా ఆర్థికంగా పైకి ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో వీటిని ఇప్పించడం జరిగిందని తెలిపారు. తాను జిల్లా కలెక్టర్గా వచ్చిన అనంతరం జిల్లాలో దివ్యాంగుల సర్వే నిర్వహించడం జరిగిందని, ఆ సర్వేలో జిల్లాలో సుమారు 55,000 మంది దివ్యాంగులు ఉన్నట్లు తెలిసిందని, అందులో ఎంతో మందికి వివిధ రకాల దివ్యంగ పరికరాలు అవసరం ఉన్నట్లు గుర్తించామని, ముందుగా సుమారు 70 నుండి 80 లక్షల రూపాయల విలువచేసే బ్యాటరితో నడిచే మోటార్ సైకిళ్లు ఇప్పిస్తున్నామని, ఇందుకు ఆమె ఈసీఐఎల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఈసీఐఎల్ నల్గొండ జిల్లాకు మరింత సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాలలో బాలికలకు సంబంధించి టాయిలెట్లు, రక్తహీనత నివారణ , పౌష్టికాహారం, తదిత అంశాలలో సహకారం అందించాలని, ఇందుకుగాను ముందే ప్రతిపాదనలను సమర్పించడం జరుగుతుందని, నల్గొండ జిల్లా రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లా అని, గిరిజన ప్రజలు ఎక్కువగా ఉన్న జిల్లా అని తెలిపారు. దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ లాగానే కృత్రిమ అవయవాలు అవసరం ఉందని, ఇందుకు సంబంధించి సర్వే నిర్వహిస్తున్నామని, సర్వే రిపోర్టు వచ్చిన తర్వాత ఆలింకోకు, ఈసీఐఎల్‌కు సమర్పిస్తామని, ఈ విషయంలో సహకారం అందించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు. ఈసీఐఎల్ సిఎండి అనురాగ్ కుమార్ మాట్లాడుతూ నల్గొండ లాంటి జిల్లాకు తమ సంస్థ ద్వారా దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్లు అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. తమ సంస్థ చంద్రయాన్ తో పాటు, న్యూక్లియర్ పవర్ తయారీ వంటి అంశాలలో చేస్తున్నదని, సిఎస్ఆర్ నిధుల కింద సామాజిక కార్యక్రమాల్లో భాగంగా నల్గొండ జిల్లాలోని దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్లు సహకారం అందించినట్లు ఆయన వెల్లడించారు. ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి చర్య మేరకు మూడు చక్రాల సైకిళ్లు అందించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఈసీఐఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంతోష్ రామస్వామి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కృష? కుమార్, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుబాబు, అలింకో డీజీఎం సందేశ్ సింగ్, జిల్లా సంక్షేమ అధికారి కృష?వేణి ఈసీఐఎల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ సునీల్ కుమార్, టెక్నికల్ ఆఫీసర్ సాంబమూర్తి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ కళ్యాణ్, అలింకో నుండి డాక్టర్ రవిశంకర్, సునీల్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

# వీకెండ్ డెస్టినేషన్‌గా ఉమ్మడి వరంగల్, మహబూబాబాద్ జిల్లా..

### పర్యాటక బ్రోచర్ ఆవిష్కరించిన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ డిసెంబర్ 24(నినాదం):** రాజధాని హైదరాబాద్ నుంచి రెండు, మూడు గంటల ప్రయాణంలోనే చారిత్రక కట్టడాలు, సాంస్కృతిక వైభవం, అభయారణ్యాలను ఆస్వాదించాలంటే ఉమ్మడి వరంగల్, మహబూబాబాద్ ను సందర్శించాల్సిందే. కాకతీయుల చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, వేయి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, భద్రకాళి ఆలయం, ఘనపురం కోటగుళ్లు, లక్నవరం సరస్సు , పాకాల సరస్సు,భోగత జలపాతం, మేడారం జాతర, ఏటూరునాగరం, తాడ్వాయి అభయారణ్యాలు, మహబూబాబాద్ జిల్లా పరిధి లోని బయ్యారం పెద్ద చెరువు, భీముని పాదం, కురవి, తలపూసపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి, ఇనుగుర్తి, దేవాలయం, ఏడు బావులు, అదుతేమైన చెరువులు, అడ్వెంచర్ ,స్పిరిచువల్, పురాతనమైన దేవాలయాలు, హెరిటేజ్ వాటర్ బాడీస్, తదితర పర్యాటక ప్రదేశాలు గుహలు దేశ, విదేశీ పర్యాటకులు ఇష్ట పడే ప్రాంతాలు చాలా ఉన్నాయి. సాహస క్రీడల ప్రాంతాలు, చరిత్రక లోకల్ ఫుడ్ వరంగల్ కు ప్రత్యేకంగా గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వివిధ జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాల పరిచయంలో భాగంగా 100 ప్రదేశాలను 'వీకెండ్ డెస్టినేషన్లు'గా మార్చేందుకు పర్యాటక అభివ ృద్ధి సంస్థ సరికొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. ఇప్పటికి అంతగా వెలుగులోకి రానివి ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు హైదరాబాద్ తో పాటు జిల్లాల నుం పర్యాటకుల్ని పెంచాలన్నది ప్రధాన లక్ష్యం.

**వీకెండ్ ట్రిప్ ప్లాన్స్....**
వీకెండ్ ట్రిప్ లపై ఆసక్తి ఉన్నవారు హైదరాబాద్లోనే సుమారు 10 లక్షల మంది ఉంటారని పర్యాటక సంస్థ అంచనా వేసింది. ప్రధానంగా ఐటీ ఉద్యోగులతోపాటు వర్సిటీల్లో విద్యార్థులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు తమ స్నేహితులు, కుటుంబాలతో ప్రయాణాలకు ఆసక్తి చూపిస్తున్నారని గుర్తించింది. ఈ 'హైపర్ లోకల్ టూరిస్టు'లను ద ృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి 50-200 కి.మీ. దూరంలో 100 వారాంతపు పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సేకరిస్తోంది. ప్రధానంగా శని, ఆదివారాలు.. లేదా ఇతర సెలవు రోజుల్లో ఒకట్రెండు రోజులు సరదాగా వెళ్లివచ్చే ప్రదేశాలను ఈ జాబితాలో చేరుస్తోంది. ఆయా ప్రాంతాలకు రోడ్డు కనెక్టివిటీ, సమీపంలోని వసతి సదుపాయాలు.. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, స్థానిక వంటకాలు వంటి పూర్తి సమాచారాన్ని పర్యాటక సంస్థ అధికారులు సేకరిస్తున్నారు.

**100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పోటీలకు ఆహ్వానం**
రాష్ట్రంలోని అదుతేమైన పర్యాటక ప్రాంతాలకు ప్రాచుర్యం కల్పించే విధంగా '100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ' పేరుతో పోటీలను నిర్వహిస్తున్నట్లు టూరిజం డెవల ప్మెంట్ కార్పొరేషన్ ఎండీ వల్లూరు క్రాంతి వెల్లడించారు. తెలంగాణలోని పర్యాటక ప్రదేశం స్పష్టంగా కనిపించేలా 3 ఫొటోలు, 60 సెకెన్ల వీడియో, వంద పదాల్లో ప్రత్యేకతను వివరిస్తూ జన వరి 5లోగా ఎంట్రీలను పంపాలని సూచించారు. అందులో హైదరాబాద్ నుంచి కనెక్టివిటీ, వసతి తది తర వివరాలను తెలియజేయాలని సూచించారు. ప్రథమ, ద్వితీయ, త ృతీయ విజేతలకు వరుసగా రూ.50 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు ఇస్తామన్నారు. పది మందికి కన్సొలేషన్ బహుమతులు అంద జేస్తామన్నారు. సంక్రాంతి రోజున కైట్ ఫెస్టివల్లో బహుమతులను ప్రదానం చేస్తారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటకశాఖ అధికారి ఎం.శివాజీ, జిల్లా పౌర సంబంధాల అధికారి పి.రాజేంద్ర ప్రసాద్, టూరిజం ఇనార్మేషన్ అసిస్టెంట్ కే లోకేశ్వర్, లతో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు.


## గజిబిజి జీవోపై సమరశీల పోరాటం

### 27న ఛలో కలెక్టరేట్‌ను విజయవంతం చేద్దాం

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 24( నినాదం):** రాష్ట్రంలో రెండు సంవత్సరాల తర్వాత జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీ చేసేందుకు విడుదల చేసిన 252 జీవో గందరగోళంలో గజిబిజిగా ఉందని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుండ గోని జయశంకర్ గౌడ్, జనార్ధన్ రెడ్డి, వీరస్వామి, శివ ప్రసాద్, ఎల క్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యద ర్శులు వెంకట్ రెడ్డి, జానయ్యలు పేర్కొన్నారు. బుధవారం వారు మాట్లాడుతూ ఉత్తర్వుల ను తక్షణమే సవరించాలని డిమాం డ్ చేస్తూ ఈనెల 27న ఛలో నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యక్రమం పేరిట భారీ నిరసన కార్యక్రమం తలపెట్టినట్టు వారు తెలిపారు. అక్రిడిటేషన్ కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రిడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యమన్నా రు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు స ృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యో చించడం శోచనీయమన్నారు.

**27న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన..**
ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 27న శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఉదయం 10.30 గంటలకు తలపెట్టిన తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యం లో ధర్నా కార్యక్ర మంలో జిల్లా వ్యా ప్తంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున త రలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అప్పటి లోపు ప్రభుత్వం జీఓను సవరించాలని తాము కో రుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా దీర్ఘకాలిక ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

## ఎన్ఎస్ఎస్‌తో విద్యార్థులలో సేవా దృక్పథం



**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 24 (నినాదం):** జాతీయ సేవ పథకం ద్వారా విద్యార్థులలో సేవా దృక్పథం అలవరుతుందని ప్రోగ్రాం ఆఫీసర్లు చీకూరి కృష్ణ, గోరంట్ల నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా బుధవారం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో చెత్తను తొలగించి మురికి కాలువలను శుభ్రం చేశామని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## పట్టణ పెరిక కో-ఆపరేటివ్ సొసైటీ

# అధ్యక్షులుగా చుంచు ఆంజనేయులు



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 24 (నినాదం):**
పెద్దపల్లి పట్టణంలోని పెరిక (పురగిరి క్షత్రియ) కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా చుంచు ఆంజనేయులు ఎన్నికయ్యారు.పట్టణ కమిటీ ఎన్నికలు బుధవారం నిర్వహించి పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. చుంచు ఆంజనేయులు ను అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా కర్రె రాజేశం, ముత్తినేని మల్లయ్య ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా చుంచు కనకయ్య,కోశాధికారిగా కర్రె ప్రవీణ్,సంయుక్త కార్యదర్శిగా నరెడ్ల రమేష్, మీడియా కార్యదర్శిగా దొమ్మటి రాజేష్ ను నియమించారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా కర్రె రాజు,చుంచు సురేష్, కొట్టె సత్యం,వక్కల రాజు,ఎంబడి గట్టయ్య, దొమ్మటి రాజేందర్,దొమ్మటి మల్లయ్య,కొట్టె లక్ష్మీ రాజం లను ఎన్నుకున్నారు.సంఘానికి గౌరవ అధ్యక్షులుగా కొట్టె సదానందం, చుంచు మల్లయ్య,కర్రె చంద్రయ్య లను నియమించగా,గౌరవ సలహాదారుగా కారుకూరి సుధాకర్ వ్యవహరిస్తారని తెలిపారు.ఈ ఎన్నికల ప్రక్రియను పరిశీలకులుగా లగిశెట్టి చంద్రమౌళి మరియు మంద సాయి ప్రణీత్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ కుల మిత్రుల సంక్షేమం,ఐక్యత కోసం సమిష్టిగా పనిచేస్తామని తెలిపారు.

# ముమ్మాటికి మంత్రి అనుచరులే కూల్చారు

**చెక్‌డ్యాంలు నీళ్ల కోసమో మాఫియా కోసమో తెలియని మంత్రి**

**విచారణ లేకుండానే మంత్రి అనుచరులపై కేసులు పెట్టాలే**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఘాటు విమర్శలు**



**మంథని టౌన్ డిసెంబర్ 24 (నినాదం):**
అడవిసోమన్‌పల్లి మానేరు పై నిర్మించిన చెక్‌డ్యాంను ముమ్మాటికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనుచరులేకూల్చివేశారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్పష్టం చేశారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందు నుంచి ఈ ప్రాంతంలో చెక్‌డ్యాంలు నిర్మించడం ఇష్టం లేదని పదేపదే చెప్పిన శ్రీధర్ బాబు అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాంను తన అనుచరులతో కూల్చినట్లు అర్థమవు తుందన్నారు. చెక్‌డ్యాంను సందర్శించిన మంత్రి మాట్లాడిన తీరు హస్యాస్పదంగా ఉందన్నారు. చెక్‌డ్యాంలు ఇసుక మాఫియా కోసమే నిర్మించారని, ఎవరి లబ్ది కోసమో నిర్మించారని ఆరోపణలు చేసిన మంత్రి తన అవివేకాన్ని చాటు కున్నారని ఎద్దేవా చేశారు. ఎక్కడైనా చెక్‌డ్యాంలు ఇసుక కోసం కడుతారా లేక నీళ్లను నిల్వ చేసుకోడానికి కడుతారా అని ఆయన ప్రశ్నించారు. చెక్‌డ్యాంలు కడితే నీళ్లు నిలుస్తాయని, ఆ నీళ్లను మాఫియా ఎత్తుకుపోతుందా అని ప్రశ్నించారు. పరోక్షంగా అధికారులను భయపెడుతూ తమకు అనుకూలంగా రిపోర్ట్ వచ్చేలా మట్లాడుతున్నా రని ఆయన అన్నారు. చెక్‌డ్యాం కూల్చివేతపై విచారణ చేయకుండానే మంత్రి శ్రీధర్ బాబు తో పాటు ఆయన అనుచరు లపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# రెండేళ్లయినా రేవంత్‌రెడ్డి దుద్దిళ్ల శ్రీధర్‌లు ఏమీ చేయలేదు

**చెక్ డ్యాంలు నీళ్లకోసమో**

**మాఫియా కోసమో**

**తెలియని దుద్దిల్ల**

**నాణ్యత లేదంటూ అధికారులను పురామయిస్తున్న మంథని ఎమ్మెల్యే**

**మీడియా ప్రతినిధులు ప్రశ్నిస్తేనే**

**సమాజం బాగుపడుద్ది**

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని డిసెంబర్ 24 (నినాదం) రెండేళ్లయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి దుద్దిల శ్రీధర్ బాబులు కాలయాపన తప్ప పైసా పనిచేయడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ విమర్శించారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగ ృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందు నుంచి ఈ ప్రాంతంలో చెక్‌డ్యాంలు నిర్మించడం ఇష్టం లేదని పదేపదే చెప్పిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ అడవిసోమన్‌పల్లి చెక్‌డ్యాంను తన అనుచరులతో కూల్చేపిచ్చినట్లుగా ఆయనే ఒప్పుకున్నట్లుగా ఆయన ఉపన్యాయం వింటే అర్థం అవుతుందన్నారు. చెక్‌డ్యాంను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడిన తీరు హస్యాస్పదంగా ఉందన్నారు. చెక్‌డ్యాంలు ఇసుక మాఫియా కోసమే నిర్మించారని, ఎవరి లబ్ది కోసమో నిర్మించారని ఆరోపణలు చేసిన మంత్రి తన అవివేకాన్ని చాటుకున్నారని ఎద్దేవా చేశారు. మంథని బొక్కలవాగుపై కూడా చెక్‌డ్యాం అవసరం లేదని మాట్లాడాడని ఆయన గుర్తు చేశారు. రెండు రోజుల క్రితమే వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా రాజేంద్రసింగ్ వచ్చి పరిశీలించి ఇది ఖచ్చితంగా పేల్చివేతనేనని స్పష్టం చేశారని అన్నారు. చెక్‌డ్యాం నాణ్యతతో నిర్మించలేదని మంథని ఎమ్మెల్యే ద ృవీకరిస్తూ విచారణకు ఆదేశించామని అంటున్నారని, మంత్రి స్థాయిలో నాణ్యత లేదని చెప్పుంటే అధికారులు మరో తీరు నివేదిక ఇస్తారా అని ఆయన ప్రశ్నించారు. పరోక్షంగా అధికారులను భయపెడుతూ తమకు అనుకూలంగా రిపోర్ట్ వచ్చేలా మట్టాడుతున్నారని ఆయన అన్నారు. ప్రభుత్వానికి, మంథని ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే మీ తమ్ముడు మెడికల్ కాలేజీ ఉద్యోగాలకు ఐదు, పది లక్షలకు అమ్ముకుంటున్నాడో దానిపై విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం ఆరోపణలు చేయడం, విచారణకు ఆదేశించామని చెప్పడం తప్ప ఏదైనా పూర్తి చేశారా అని ఆయన ప్రశ్నించారు. ఆనాడు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక బంద్ చేయిస్తామని చెప్పి రెండేళ్లు అయినా ఎందుకు బంద్ చేయించలేదని ప్రశ్నించారు. దేశంలోనే చెక్‌డ్యాం వద్దనేటోళ్లను చూడలేదని, కానీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఒక్కడేనని ఆయన అన్నారు. సమాజం మేల్కొనే వరకు చైతన్యవంతం అయ్యే వరకు పుట్ట మధు విస్మరించడని, మీపై రౌడీ షీట్ ఓపెన్ చేయిస్తానని ఆయన స్పష్టం చేశారు. చెక్‌డ్యాం కూల్చివేతపై విచారణ చేయకుండానే దుద్దిళ్ల శ్రీధర్‌తో పాటు ఆయన అనుచరులపై కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోపా స్వర్ణోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

**జిల్లా అధ్యక్షుడు మండ రమేష్ గౌడ్**



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 24 (నినాదం):**
పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసన విలేకరుల సమావేశంలో గౌడ అధికారులు మరియు వ ృత్తి నిపుణుల సంఘం (గోపా) స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 26 వ తేదీన హైదరాబాద్‌లో జరగనున్న స్వరో?త్సవ వేడుకలను విజయవంతం చేయాలని, గోపా పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మండ రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా గౌడ పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దడమే గోపా ప్రధాన లక్ష్యమని అన్నారు.గత ఐదు దశాబ్దాలుగా విద్యార్థుల అభివ ృద్ధికి క ృషి చేస్తూ,పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తూ,హైదరాబాద్ వంటి నగరాల్లో ఉచిత హాస్టల్ వసతి కల్పిస్తూ వారి ఉన్నత విద్యకు అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు.ఈ నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా నుండి అధిక సంఖ్యలో కులబంధువులు, విద్యావంతులు, వ ృత్తి నిపుణులు హైదరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభకు హాజరై స్వరో?త్సవ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో గోపా ప్రధాన కార్యదర్శి బందారపు యాదగిరి గౌడ్,కోశాధికారి దేవేందర్ గౌడ్,గౌరవ సలహాదారులు బుర్ర జగదీశ్వర్ గౌడ్,ఉపాధ్యక్షులు బాల సాని స్వామి గౌడ్,వీరగోని శ్రీనివాస్ గౌడ్,అడ్డగుంట రాజేందర్ గౌడ్,మాచిడి మహేందర్ గౌడ్,పర్శల దేవేందర్ గౌడ్, మెంట పోతుల రాజయ్య గౌడ్,బొంగోని సదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం పార్టీ కార్యకర్తల్లా పోలీసులు..!

**హెచ్.ఆర్.సి,డీజీపీ కి ఫిర్యాదు చేస్తాం**

**కూల్చిన చోటనే పునర్మించాలి**

**బిజెపి నాయకులు కొండపర్తి సంజీవ్**



**గోదావరిఖని, డిసెంబర్ 24 (నినాదం):**
గోదావరిఖనిలో రామగుండం ఎమ్మెల్యే అభివ ృద్ధి పేరుతో కార్పొరేషన్ అనుమతులతో చేపట్టిన నిర్మాణాలను కూల్చివేయడం ఎంతవరకు సమంజసమని బిజెపి రామగుండం అసెంబ్లీ కో ఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ ఆరోపించారు.బుధవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఇది పూర్తి చట్టవిరుద్ధమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా కూల్చిన నిర్మాణాలకు తాము అండగా ఉంటామని, బాధితు లకు నష్టపరిహారం చెల్లించేవరకు పోరాటం చేస్తామ ని హామీ ఇచ్చారు. స్థానిక ప్రధాన చౌరస్తాలో సిరిశెట్టి మల్లేష్ కు సంబంధించిన షాపును కార్పొరేషన్ అధికారులు అనుమతి లేని కొంతభాగం కూల్చివేశారని,మిగిలిన షాపుకు అనుమతులు ఉన్నాయని కూల్చి వేయమని చెప్పారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక నాయకుడు మిగిలిన షాప్ ను కూల్చి వేస్తామని బెదిరింపులకు గురి చేశారని,పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు.నంబర్ ప్లేట్ లేని జె సి బి పోలీసులు ఎందుకు సీజ్ చేయలేదని, బెదిరింపులకు గురి చేసిన నాయకుడిని అరెస్టు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు.ఈ విషయాన్ని తాము విడిచిపెట్టబోమని నేషనల్ హెచ్.ఆర్.సికి డీజీపీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ప్రధానమంత్రి,విపక్ష నేత రాహుల్ గాంధీకి పోస్టల్ ఉద్యమం చేపడుతామని ఇందుకోసం ఈ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజలు తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మహిళలు తమ ఇంటి వద్దనే ఉండి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపాలని,బాధితులకు అండగా నిలవాలని కోరారు.విలేకరుల ఈ సమావేశంలో పార్టీ నాయకులు హనుమంతు గౌడ్,సల్వా లక్ష్మీ నర్సయ్య , జక్కుల నరహరి,పిడుగు క ృష,? అయిత పవన్ కుమార్, మచ్చ విశ్వాస్,బుంగ మహేష్,నరసింహారెడ్డి పాల్గొన్నారు.

# అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన

**చెన్నూర్ డిసెంబర్ 24(నినాదం):**
చెన్నూర్ పట్టణంలోని చిన్నమున్ని పాఠశాలలో సోమవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అలరించింది. గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన ప్రయోగాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, నిత్యజీవితంలో సైన్స్ వినియోగం, ఆధునిక పరికరాల ఉపయోగం గురించి విద్యార్థులు వివరించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందే మార్గాలను ప్రదర్శనలతో వివరించారు. పరిశీలకులుగా సైన్స్ స్కూల్ అసిస్టెంట్లు కె.శ్రీమూర్తి, పొలాస సత్య నారాయణలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జలాల్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ నూరొద్దీన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## సుతారి శ్రీనివాస్,

## మరిపెల్లి గంగాధర్‌లకు సత్కారాలు



**కోరుట్ల, డిసెంబర్ 24 (నినాదం):** కోరుట్ల బార్ అసోసియేషన్ న్యాయవాదులు సుతారి శ్రీనివాస్ కేంద్ర ప్రభుత్వ న్యాయ సలహాదారుగా (అడిషనల్ స్టాండింగ్ కౌన్సిల్) గా, ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మరిపెల్లి గంగాధర్ లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కస్తూరి రమేష్, కోశాధికారి చింతకింది ప్రేమ్ కుమార్, ఏజీపీ గోనె రాజేష్ కన్నా, సీనియర్ న్యాయవాదులు గంగుల రాంగోపాల్, తోట ఆంజనేయులు, బొడ్డు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఐఎల్ పిఏ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా మేడిచెలిమెల సుమలత, జాయింట్ సెక్రటరీగా మర్రిపెల్లి గంగాధర్**



**కోరుట్ల, డిసెంబర్ 24(నినాదం):** ఐఎల్ పిఏ జగిత్యాల జిల్లా బాడీ తరపున కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ భవనంలో, ఇటీవల కొత్తగూడెం లో జరిగిన ఐఎల్ పిఏ 5వ తెలంగాణ రాష్ట్ర ఐఎల్ పిఏ వైస్ ప్రెసిడెంట్ గా మేడిచెలిమెల సుమలత,జాయింట్ సెక్రటరీగా ఎన్నికైన మర్రిపెల్లి గంగాధర్ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షులు మగ్గిడి నర్సయ్య, జనరల్ సెక్రెటరీ కుంచాల రామక ృష?, బొడ్డు నరేష్. సీనియర్ న్యాయవాదులు దయ్య రాజారాం, తుల రాజేందర్ గంగుల రాంగోపాల్, జూనియర్ న్యాయవాదులు అల్లె రాము, బద్రి స ృజన్, వంగల శ్రీనివాస్, లావుడియా రాకేష్, వ్యాగ్యారపు అనిల్, చిట్యాల శివ, రొండి రవికుమార్, బద్ధి నర్మద, చింత సూర్యనారాయణ, అల్లె పద్మకళ తదితరులు పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్‌లో ఐపిఎస్ విద్యార్థుల ప్రతిభ**

**- అభినందించిన అధినేతలు కృష్ణప్రియ సంజీవ్‌కుమార్**




**సుల్తానాబాద్, డిసెంబర్ 24 (నినాదం):**
రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీల్లో ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపిఎస్) విద్యార్థులు ప్రతిభ క నబరిచి పాఠశాల ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ఆధ్వర్యంలో ఈనెల 22 నుండి 24 తేదీలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన 14 సంవత్సరాల బాలబాలికల రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీ ల్లో ఐపిఎస్ విద్యార్థులు ఎనిమిదవతరగతి చదు వుతున్న ఎం. సంప్రీత్, ఏడవ తరగతి చదువుతున్న ఈ. వర్షిత ఉత్తమ ఆటతీరుతో బ్రాంజ్ మెడ ల్స్‌ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠ శాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణ ప్రియవిద్యార్థులను అభినందించి,భవిష్యత్తు లో జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు. క్రీడల్లోనూ విద్యా ర్థులు రాణించడం పాఠశాలకు గర్వకారణమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులుసత్యనారాయణ, శివ, సతీష్, మ మత,విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదవాడి ఇల్లు కూల్చితే అది అభివృద్ధి కాదు !

**బి.ఆర్.ఎస్. రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి**

**సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం**



**గోదావరిఖని, డిసెంబర్ 24 (నినాదం) :**
గోదావరిఖనిలో అక్రమ కూల్చివేతలపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కూల్చివేతకు గురైన సిరిశెట్టి జయసుధ,మల్లేష్ కుటుంబాన్ని బుధవారం పరామర్శించి, వారు చేపట్టిన శాంతియుత నిరసన దీక్షకు సంఘీభావం తెలిపారు.ఆడబిడ్డ గోసపడితే ఉసూరు తాకక మానదని వ్యాఖ్యానించిన ఆయన పేద ప్రజల ఇళ్లను కూల్చివేస్తూ దాన్నే అభివ ృద్ధిగా చూపించడం దౌర్జన్యమని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అనుమతులతో నిర్మించిన ఇంటినే కొంతమంది నాయకుల ప్రేరణతో అక్రమంగా కూల్చివేయడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని హెచ్చరించారు.మూడు రోజులు గడిచినా బాధితులకు న్యాయం జరగకపోవడం వెనుక ఎమ్మెల్యే హస్తం ఉందన్న అనుమానం ప్రజల్లో వ్యక్తమవుతోందని తెలిపారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరిగేంత వరకు సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి తామంతా అండగా నిలబడతామని స్పష్టం చేశారు.రామగుండం పేరు ప్రతిష్టలకు భంగం కలిగేలా అనధికార నిర?యాలు తీసుకుంటున్నారని, ప్రజా సమస్యలు పక్కనపెట్టి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని హరీష్ రెడ్డి మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రత్నాకర్, బొబ్బిలి సతీష్, బక్కి కిషన్, రమణ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి జహీద్ పాషా, మాజీ ఉపసర్పంచ్ నర్సింగ్, మహిళా ఉద్యమకారిణి పరుశ స్వాతి, యువజన విభాగ ప్రతినిధి బూరుగు వంశీక ృష?, సీనియర్ నాయకులు మెరుగు చంద్రమౌళి, మడిశెట్టి రవీందర్, అల్లి గణేష్, శ్రీహరి, బోట్ల పోషం, నీలం భిక్షపతి, నడిపల్లి సాయి, ఎండి అతరుద్దీన్, రహమాన్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, యువరాజ్ నేత, ఉదయ్, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు పాల్గొన్నారు.

## 2009లో ఇచ్చిన పట్టాలు చట్టబద్ధమే

## : బీజేపీ నేత కోమల్ల మహేష్



**గోదావరిఖని, డిసెంబర్ 24 (నినాదం) :** 2009లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం రామగుండం, గోదావరిఖని ప్రాంతంలో ప్రజలకు మంజూరు చేసిన గ ృహ పట్టాలు పూర్తిగా చట్టబద్ధమైనవేనని గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమల మహేష్ స్పష్టం చేశారు. అప్పట్లో సింగరేణి భూములు 475 ఎకరాలు, ప్రభుత్వ భూములు 85 ఎకరాలను సేకరించి సుమారు 17 వేల మందికి పట్టాలు ఇచ్చి గెజిట్ కూడా విడుదల చేశారని తెలిపారు.ఆ పట్టాల ఆధారంగా ప్రజలు ఇళ్లలో స్థిరపడుతూ, ఇంటి పన్నులు సహా మున్సిపల్ పన్నులు కట్టుకుంటూ న్యాయంగా జీవనం సాగిస్తున్నారని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో రామగుండంలో జరుగుతున్న కూల్చివేతలు ప్రజల్లో భయాందోళనలు స ృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాలు ఉన్న ఇళ్లను కూల్చి నష్టం కలిగితే నష్టపరిహారం చెల్లించే బాధ్యత ఎమ్మెల్యే రాజన్న పైనే ఉంటుందని హెచ్చరించారు.ఒకవైపు కూల్చివేతలు చేస్తూ, మరోవైపు అనుమతుల్లేని నిర్మాణాలు జరగడం మున్సిపల్ ఆదాయానికి నష్టం కలిగించే చర్యలని ఆరోపించారు. అక్రమ కూల్చివేతలు, అనుమతుల్లేని నిర్మాణాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే మల్లేష్ కుటుంబానికి న్యాయం చేయాలి

**న్యాయం కోసం అఖిలపక్ష జే.ఎ.సి ఏర్పాటు**

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, డిసెంబర్ 24 (నినాదం) :**
సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ బాధ్యత తీసుకుని న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష జే.ఎ.సి ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన స్థానిక అడ్డగుంటపల్లి సిరి ఫంక్షన్ హాల్లో అఖిల పక్ష జే.ఎ.సి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోదావరిఖని లో జరుగుతున్న అక్రమ కుల్చవేతలు చిరు వ్యాపారుల దుకణాల కుల్చివేతలపై చర్చించారు. చిరు వ్యాపారులకు నూతనంగా నిర్మాణం చేస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ లో దుకణాలు ఉచితంగా ఇవ్వాలని, ఇటివల గోదావరిఖని పట్టణంలో దారి మైసమ్మ గుడులను కుల్చిన అధికారులను కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు. గురువారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సిరిశెట్టి మల్లేష్ దీక్షకు మద్దతుగా జే.ఎ.సి కమిటి దీక్షలో పాల్గోని పూర్తి కార్యచరణ దీక్ష శిబిరం వద్ద ప్రకటిస్తామని జే.ఎ.సి కమిటి తెలిపారు. రామగుండం నియోజకవర్గం లోని ప్రాంతంలోని కార్మిక సంఘాలు వ్యాపారులు కుల సంఘాలు రాజకీయ పార్టీ లను అఖిల పక్ష జే.ఎ.సిలోకి అహ్వానిస్తున్నమని వారు కలసి రావాలని కోరారు. ఈ సమావేశంలో బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ , పర్లపల్లి రవి నారాయణదాసు మారుతి హెచ్.ఎం.ఎస్ యూనియన్ నాయకులు తోట వేణు, బీ.జే.పి పార్టీ మేరుగు హన్మంత్ గౌడ్ కొండపర్తి సంజీవ్ కోమల్ల మహేష్ న్యూ ఇండియా పార్టీ నాయకులు జే.వి.రాజు వేముల అశోక్ , ఐ.ఎఫ్.టి.యు నాయకులు క ృష? సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ నాయకులు తోకల రమేష్ తో పాటు బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కల్వచర్ల క ృష? వేణి, గాథం విజయ, జనగామ కవిత ,సరోజినీ, బుర్రి వెంకటేష్, రమ్య యాదవ్,ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామక్రిష?, చింటూ తదితరులు పాల్గొన్నారు


## గ్రంధాలయ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రులు

**దుద్దిల్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి**



**సుల్తానాబాద్, డిసెంబర్ 24 (నినాదం):**
పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్న య్య గౌడ్ తండ్రి అంతటి రాజలింగు గౌడ్ ఇ ట ీ వ ల గుండెపోటుతో మ ృతి చెందగా ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, కార్మిక గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి తో పాటు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు.ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యే రా జలింగు గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా రాజలింగు గౌడ్ సమాజంలో మంచి పేరు, గౌరవం సంపాదించుకున్న వ్యక్తి అని మం త్రులు పేర్కొన్నారు. వారి మరణం కుటుంబానికి మాత్రమే కాకుండా సమాజానికి కూడా తీరని లో టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, దన్ నాయక్ దా మోదర్ రావు, వేగోళం అబ్బాయి గౌడ్, శ్రీగిరి శ్రీని వాస్, గర్రెపల్లి సర్పంచ్ వీరగోని రమేష్ గౌడ్ తో పాటు స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రాంహన్మాన్ నగర్ సర్పంచ్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి



**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం):**
స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తిమ్మాపూర్ మండలం లోని రాంహన్మాన్ నగర్ సర్పంచ్ గా గెలిచిన బీజేపీ కార్యకర్త పిస్క సౌజన్య-క ృష?కిషోర్ లను కేంద్ర మంత్రి బండి సంజయ్ శాలువాతో సన్మానించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మద్దతుతో గెలిచిన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులకు బుధవారం సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సౌజన్య, ఉప సర్పంచ్ అందె శేఖర్,వార్డు సభ్యులు మెండె రాధ, గుంటుక లత, ఉప్పులేటి ప్రవీణ్, కర?కంటి శ్రీనివాస చారి,పోరండ్లకు చెందిన నాంపల్లి సత్తయ్య, పతాకుల చుక్కయ్య, బాలయ్య పల్లి వార్డు సభ్యులు జాడి రాజు,వచ్చునూర్ వార్డు సభ్యులు వీణవంక అంజి, లకు సన్మానం చేసి గెలిపించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు.కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల్లో అభివ ృద్ధి జరుగుతుందని ధైర్యంగా ప్రజలకు సేవ లు చేయాలని పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి కృషారెడ్డిని కలిసి క ృతజ్ఞతలు తెలిపారు.మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్ల శ్రీనివాస్,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,వేల్పుల రవీందర్ యాదవ్,తక్కిటి దేవేందర్ రెడ్డి, ఉప్పులేటి జీవన్, గుంటుక రాజ్ కుమార్,మారం శివ,వెంకటేష్, తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గురుకులంలో డిప్యూటీ సీఎం ఆకస్మిక తనిఖీ

## వసతి, భోజనం, బోధన నాణ్యతపై ప్రత్యక్షంగా ఆరా తీసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం)**

విద్య, వైద్యం, సంక్షేమ రంగాలపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సా రించి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెడుతున్నట్లు రాష్ట్ర డిప్యూటీ సీ ఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపా రు. ప్రభుత్వ వసతి గృహాల్లో నా ణ్యమైన భోజనం అందించేందుకు డైట్ చార్జీలను 40 శాతం పెంచడం తో పాటు ప్రత్యేక మెనూ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.బుధవా రం ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం ముగించు కొని మధిర నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న క్రమంలో, కొనిజర్ల మండలం తని కెళ్లలోని తెలంగాణ గిరిజన సంక్షే మ బాలికల గురుకుల డిగ్రీ కళా శాలను డిప్యూటీ సీఎం ఆకస్మి కంగా సందర్శించారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే డిప్యూటీ సీఎం కాన్వాయ్ ఒక్క సారిగా గురుకుల వసతి గృహం వైపు మళ్లింది.గురుకులం లోకి నేరు గా వెళ్లిన డిప్యూటీ సీఎం ముందు గా భవనాన్ని పరిశీలించారు. అనం తరం ప్రిన్సిపల్, విద్యార్థినీలతో మాట్లాడి కళాశాలలో విద్యార్థుల సంఖ్య, మెనూ చార్ట్ అమలు, భో జన సమయాలు, నేటి మెనూ, గ తంలో ఇక్కడ చదివి బయటికి వెళ్లి న విద్యార్థినీలు ఏ రంగాల్లో స్థిరప డ్డారు వంటి అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదు పరి డైనింగ్ హాల్‌లోకి వెళ్లి వంట పా త్రలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినీలతో కలిసి భోజనం చేస్తూ వారు ఏఏ ప్రాంతాల నుంచి వచ్చారు, విద్యా బోధన ఎలా ఉంది, రోజువారీ మెనూ సక్రమంగా పాటి స్తున్నారా లేదా అనే విషయాలపై నేరుగా ప్రశ్నించారు. భోజనానం తరం లైబ్రరీని సందర్శిం చిన డి ప్యూటీ సీఎం, గ్రూప్–1, గ్రూప్–2 వంటి పోటీ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తు న్నారా? సంబం ధిత పుస్తకాలు, మెటీరియల్ లైబ్ర రీలో అందుబాటులో ఉన్నాయా? అని ఆరా తీశారు.దోమలు రాకుం డా సువాసనలు వెదజల్లే అగ రవత్తులను విద్యార్థినీలు తయారు చేస్తున్న విధానాన్ని పరిశీలించిన డిప్యూటీ సీఎం, వాటిని బ్రాండింగ్ చేసి మార్కెట్‌లో విక్రయించేందుకు అవ సరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్‌ను ఆదే శించారు.విద్యార్థుల హెల్త్ కార్డులపై ప్రశ్నించగా, విద్యార్థుల హెల్త్ యాప్ వివ రాలను స్థానిక ప్రిన్సిపల్ డి ప్యూటీ సీఎంకు వివరిం చారు. చివరగా విద్యార్థినీలు తాము వేసి న పెయింటింగ్‌ను డిప్యూటీ సీఎం కు బహూకరించగా, ఆయన గురు కుల ప్రాంగణంలో మొక్కలు నాటా రు.ఎటువంటి సమాచారం లేకుం డా డిప్యూటీ సీఎం ఆకస్మికంగా గురుకులాన్ని సందర్శించడంతో అక్కడ సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# శ్రీధర్ సారధ్యం.. రాష్ట్రంలో ఎన్‌సీపీ బలోపేతం

## కేంద్రకార్యదర్శి బిజ్జుమోహన్ శ్రీవాత్సవ్.. 'ఖని' లో ఘనంగా కార్యకర్తల సమావేశం

**గోదావరిఖని, డిసెంబరు 24 (నినాదం):**

రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ సారధ్యంలో ఎన్ సిపి పార్టీ బలోపేతమవుతోందని ఆ పార్టీ కేంద్ర కార్యదర్శి బిజ్జు మోహన్ శ్రీవాత్సవ్ తెలిపారు. నేషనల్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యకార్తల సమావేశం బుధవారం స్థానిక ఎఫ్ సిఐ లోని ఆర్ఆర్ గార్డెన్స్ లో నిర్వహించారు. అంతకు ముందు సమావేశానికి ముఖ్యా తిధిగా హాజరైన పార్టీ కేంద్ర నాయకులకు రాష్ట్ర ప్రధానకార్య దర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఆయన ఆధ్వర్యంలో బి పవర్ హౌజ్ నుండి 'ఖని' ప్రధాన చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వ



హించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీవాత్సవ్ మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలపై కార్యకర్తలు పోరాటాలు చేస్తూ పార్టీని బలో పేతం చేయాలని సూచిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ డంలో విఫలమైందని ఆరోపిం చారు. ఆపై మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడారు. ప్రజా సమస్యలపై ఎన్ సిపి ఇకపై నిత్యం పోరాటాలు చేస్తూ త ద్వారా పార్టీనీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు మోలుగూరి మహేష్, శివ, నాగార్జున, మనిదీప్, చెన్నూరు నాగరాజు, నితిన్, ఇంకా అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# విద్యతోనే అభివృద్ధి.. మానవ వనరులే అసలైన సంపద

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

- గురుకులాలను జిల్లా అధికారులు రెగ్యులర్ గా తనిఖీలు చేయాలి
- జిల్లాలో విద్య, సంక్షేమం అమలుపై సమీక్ష సమావేశం




**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం)**

నాణ్యమైన మానవ వనరులు సృష్టించినప్పుడే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర డిప్యూ టీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు.బుధవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య, సంక్షేమ శాఖల ద్వారా అమ లవుతున్న కార్యక్ర మాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌లతో కలిసి డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వ హించారు.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరం నాటికి మధిర నియోజకవర్గ పరిధిలో చేపట్టిన మూడు మోడల్ పాఠశాలల అభి వృద్ధి పనులు పూర్తిచేసి విద్యార్థు లకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఎంపి క చేసిన పాఠశాలల అభివృద్ధిలో ఇబ్బందులు ఉంటే ప్రత్యామ్నాయ పాఠశాలలను వెంటనే ఎంపిక చేయాలని సూచించారు.ఆంగ్లం, గణితం, సైన్స్ విషయాల్లో నైపు ణ్యం కలిగిన ఉపాధ్యాయులను గుర్తించి, 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఆన్‌లైన్ పద్ధతిలో ప్రత్యేక తరగతులు నిర్వహించేం దుకు చర్యలు తీసుకోవాలని తెలి పారు. జిల్లాలో చేపట్టిన యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణ పనులు వచ్చే విద్యా సం వత్సరం నాటికి పూర్తయ్యేలా చూ డాలని ఆదేశించారు.జనవరి 15 లోపు ఇంటర్ విద్యాసంస్థల మర మ్మత్తు పనులు పూర్తి చేయాలని, నూతనంగా మంజూరైన ఐదు జూ నియర్ కళాశాలల నిర్మాణానికి త క్షణ చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. గురుకులా లకు సంబంధిం చిన డైట్, కాస్మోటిక్ చార్జీలను ప్ర భుత్వం క్రమం తప్పకుండా విడు దల చేస్తుందని, పిల్లలకు నాణ్య మైన ఆహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.గురుకులా ల్లోని విద్యా ర్థులను సమీప ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు నెలకు ఒకసారి సందర్శించి హెల్త్ కార్డులు రూపొందించాలని, స్వల్ప అనారోగ్యానికే వెంటనే చికిత్స అం దించాలని స్పష్టం చేశారు. గురుకు లాల తనిఖీల్లో బోధన విధానం, ఆహార నాణ్యత, నీటి సరఫరా, పరిశుభ్రత, పిల్లల ఆరోగ్యం వంటి అంశాలను సమగ్రంగా పరిశీ లించి నివేదికలు అందించాలని ఆదేశిం చారు. తప్పుడు నివేదికలు అందిస్తే సంబంధిత అధికారు లపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఆన్‌లైన్ స్పె షల్ క్లాసులు నిర్వహించాలన్నారు. గురుకులాలను వీలైనంత వరకు సొంత భవనాల్లో నిర్వహించాలని, అవసర మైన చోట నూతన హాస్టళ్ల నిర్మాణానికి ప్రతిపాద నలు పంపిం చాలని సూచించారు.పిల్లలకు చి న్ననాటి నుంచే నాణ్యమైన ఆహా రం, మంచి విద్య, ఆరోగ్యం, నైపు ణ్యాలు అందిస్తే రాష్ట్రానికి భవిష్య త్‌లో విలువైన మానవ వనరులు తయారవుతారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల రీన్యూవల్ సమయంలో ప్రభుత్వ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని, నిబంధనలకు విరు ద్ధంగా రీన్యూవల్ చేస్తే చర్యలు తప్పవని తెలిపారు.ఇందిరా గిరి జల వికాసం కింద పోడు పట్టాలు పొందిన లబ్ధిదారులకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్ వ్యవ స్థల ఏర్పాటుకు ప్రతిపా దనలు సిద్ధం చేయాలని, ప్రభుత్వ కార్యా లయాలపై తప్పనిసరిగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారుల వరకు చేరేలా అధికా రులు జవాబుదారీతనంతో పనిచేయాలని, జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల హాజరునుఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలని డిప్యూ టీ సీఎం సూచించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దు రిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో ప్రభు త్వ విద్యాసంస్థల్లో లక్షా 73 వేల మంది విద్యార్థులు చదువుతున్నా రని, ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా హాజరు నమోదులో ఖమ్మం జిల్లా రాష్ట్రం లో ప్రథమ స్థానంలో ఉందని తెలి పారు. ఫోనెటిక్స్ ఆధారిత ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ద్వారా వి ద్యార్థుల చదవు నైపుణ్యాలు మె రుగుప డుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో అదనపు కలె క్టర్లు, మునిసిపల్ కమిషనర్, ఐటి డిఏ పీఓ, సబ్ కలెక్టర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

# రైతులుగా మారిన విద్యార్థులు

**కోదాడ, డిసెంబర్ 24, (నినాదం):**

కోదాడ పట్టణ పరిధిలోని రామ్మూర్తి నగర్, శ్రీమన్నారాయణ కాలనీల్లో గల స్మార్ట్ పాఠశా లల్లో బుధవారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు రైతుల వేషధార ణతో అలరించారు. విద్యార్థులకు రైతుల సమస్య లను ఉపాధ్యాయులు వివరించారు. పంట సాగు ఏ విధం గా చేయాలనే అంశాలపై ప్రధా నోపాధ్యాయుడు ప్రసన్నకుమార్ విద్యార్థులకు వివరించాడు. దేశా న్ని, రైతులను గౌరవించా




లని సూచించారు మస్రా, సైనా, శిరీష, లహరి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు గ్రీన్ వుడ్ పాఠశాల విద్యార్థులు

**మహాదేవపూర్ డిసెంబర్ 24, (నినాదం):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో గ్రీన్ వుడ్ పాఠశాలలో విద్యన భ్యసిస్తున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. హనుమకొండలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో నిర్వహించిన అండర్ 14 కోకో పోటీల్లో బాలుర బాలికల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ఆయన వివరించారు. బాలుర విభాగంలో ప్రశాంత్, బాలికల విభాగంలో అక్షర ఎంపిక కావటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల



29 నుండి జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో వారు పాల్గొంటారని ఆయన వివరించారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యంతో పాటు ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# నేడు థియేటర్లలోకి ఛాంపియన్ మూవీ

నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిం చిన చిత్రం 'ఛాంపియన్' గురువారం విడుదలవుతోంది. ఇప్పటికే ఇందులోని పాటలు సూపర్‌హిట్ అయ్యాయి. ఇందులోని గిరగిర పాట ఎక్కడ చూసినా మార్మోగుతోంది. దీనిపై రీల్స్ సోషల్ మీడియాను ముంచెత్తాయి.. కేరళకుట్టి అనస్వర రాజన్ హీరోయిన్. ఈ పీరియాడి కల్ స్పోర్ట్స్ యాక్షన్ మూవీ క్రిస్మస్ సందర్భంగా 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా రిలీజ్ టీజర్‌ను 'సెలబ్రే షన్ ఆఫ్ ఛాంపియన్' అంటూ ఎన్టీఆర్ విడుదల చేశారు. 'ఇన్ని ఊర్లు ఉండగా.. ఈ ఊర్లోనే పడలా' అనే రోషన్ డైలాగులు ఆసక్తికరంగా ఉన్నాయి. తెలంగాణ న ఏపథ్యంలో కథను మలిచినట్లు తెలుస్తోంది. కాసర్ల శ్యామ్, చంద్రబోస్ పాటలు హైలెట్ కానున్నాయి. మిక్కి జె మేయర్ సంగీతం హత్తుకునేలా ఉంది.





# మైసా ఫస్ట్ గ్లింప్స్ విడుదల

నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపో యింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమా యకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్ట్స్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.తాజాగా విడు దలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివ రకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమా నులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవిం పుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు.



# మెరుగైన నటిగా ప్రతిభను చాటడమే లక్ష్యం

**అనన్య పాండే**

నెపోటిజం వల్ల అవకాశాలు సులభంగా వచ్చినప్పటికీ.. చివరికి ప్రేక్షకుల అంగీకారమే ముఖ్యమని అంటోంది బాలీవుడ్ కథానాయిక అనన్యపాండే. భిన్నమైన చిత్రాలతో యువతను విశేషంగా ఆకట్టుకునే తార ఈమె. ఇటీవలే 'కేసరి ఛాప్టర్ 2'తో తెరపై సందడి చేసిన ఈ భామ.. త్వరలో కార్తిక్ ఆర్యన్‌తో కలిసి 'తూ మేరీ మై తేరా మై తేరా తూ మేరీ' సినిమాతో ఈ ఏడాదికి గుడ్ బై చెప్పడానికి సన్నద్ధవుతోంది. ఈ సందర్భంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనన్య తన బాల్యం, కెరీర్ తొలినాళ్ల గురించి కొన్ని ఆసక్తికర విష యాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది.''రాబోయే రెండు మూడేళ్లలో నేను ఇంకా నా వృత్తిలో అత్యుత్తమ నటిగా ఉంటూ అగ్రస్థానంలో ఉండాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభించినప్పుడు విజయం, వైఫల్యాల గురించి అంతగా తెలియదు. పోస్టర్లపై ప్రత్యేకంగా.. ఆకర్షణగా కనిపిస్తే చాలు అనుకున్నా. వాస్తవానికి అవన్నీ ఇప్పటికీ ఉన్నాయి. కానీ నా లక్ష్యం మెరుగైన నటిగా నా ప్రతిభను ప్రపంచానికి చూపించాలి. ప్రస్తుతం నా దృష్టింతా దానిపైనే ఉంది. కళ పట్ల చాలా ఆకలి ఉంది''. ''ఒక నటిగా ప్రయోగాత్మక పాత్రలు చేస్తూ.. ప్రతి కొత్త ప్రాజెక్టుతో నన్ను నేను సవాలు చేసుకోవాలనేది నా కోరిక. నాకు ఇప్పుడే కెరీర్ మొదలుపె ట్టినట్లు అనిపిస్తుంది. తొలినాళ్ల నుంచి భిన్నమైన పాత్రల్లో నన్ను ప్రేక్షకులు చూస్తూనే ఉన్నారు. నటిగా నాకిది ఉత్తేజకర మైన సమయమని భావిస్తున్నా. ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల పెరుగు దల కారణంగా విభిన్న కథల్ని పరిచయం చేస్తున్నారు దర్శకని ర్మాతలు. ఇప్పటికీ కొన్ని జానర్లలో నటించలేదు. బయోపిక్‌లు, యాక్షన్ సినిమాలు, స్పోర్ట్స్ డ్రామాలు, హారర్ లాంటి జానర్లలోకి నేను ఇంకా అడుగుపెట్టలేదు. అందుకే ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయనేది నా అభిప్రాయం''.

# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

## నేడు విడుదల కానున్న చిత్రం



శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీ కాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగిం చాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశా లను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుం టాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకు న్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తు న్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చ నీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.

# దయ్యమంటే భయం లేని వాళ్లకు ఈషా చూపించండి



త్రిగుణ్, హెబ్బాపటేల్ కీలక పాత్రల్లో రానున్న హారర్ థ్రిల్లర్ 'ఈషా' . శ్రీనివాస్ మన్నె దర్శకుడు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అందులో నిర్మాత బన్నీవాసు మాట్లాడుతూ ఫన్నీ కామెంట్స్ చేశారు. 'మీ ఫ్రెండ్స్ బ్యాచ్‌లో తనకు దెయ్యాలంటే భయం లేదని దప్పు కొట్టేవాడు ఒకడు ఉంటాడు. అలాంటి వాళ్లను కచ్చితంగా 'ఈషా'కు తీసుకెళ్లండి. భయపడకపోతే అప్పుడు గ్రేట్' అని నవ్వులు పూయించారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787